
ఆంధ్రసచిత్రవారపత్రిక



10-77
పైసలు



ఈ రోజుల్లో తలనొప్పి అంటే మాటలా!

సాలోఫేన్ ను వాడండి. అమోఘంగా నొప్పులను నివారించే విశిష్టమైన మాత్ర. వెల అతిచౌక

మంచి నొప్పుల నివారిణి సాలోఫేన్‌ను గమనించండి. దీనిలో రెండు మందులు అమోఘంగా
నొప్పులను పోగొట్టేవి చేరివున్నాయి—ఆస్ప్రిన్, ఫెనాసిటిన్—అయినప్పటికి
వెల మాత్రము 7 పైసలే ఒక మాత్ర. సాలోఫేన్ అతిశీఘ్రంగా,
తలనొప్పులకు జలుబులకు పండ్లనొప్పి. ఫ్లూ జ్వరాలకు
కండలనొప్పులకు ఉపశమనం కల్గిస్తుంది.
సాలోఫేన్ నొప్పుల నివారిణి మాత్రలు—విశ్లతరబడి
ఇంటింటా ప్రసిద్ధిపొందిన అమృతాంజన్
లిమిటెడ్ వారి తయారీ.

అమృతాంజన్ లిమిటెడ్ వారి నమ్మకమైన తయారీ

సాలోఫెన్
అమోఘమగు
నిరపాయకరమైన
నొప్పుల నివారిణి

SAA/AMS/2197 TEL

23826



దొంగలకు దొంగ

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం కె యస్ ఆర్ దాస్ నిర్మాతలు: పి బాబ్జి, జి సాంబశివరావు

DIM1'7

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938-1972]

శుక్రవారం : 7-10-'77
పింగళనామ సం. భాద్రపద బ. దశమి
సంపుటము 71   సంచిక 3

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

పోస్టుతో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాలచందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయసూచిక

అట్టమీద బొమ్మ
నటి శ్రీప్రియ
(ఫోటో : రాధిక)

కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు శీర్షికలు :

ఉత్తరాలు

అట్టమీద బొమ్మ

23—9—77 విఘ్నేశ్వరుని ముఖచిత్రంతో వెలువడిన సచిత్ర వారపత్రిక సంచికలో వెలుబడిన రేయింబవళ్ళు మరియు ఏమిటి అంటే ఏమి చెప్పను కథలు మా మనసులను ఆకట్టుకున్నవి. యార్లగడ్డ సరోజినీదేవిగారి రాగబంధం సీరియల్ ప్రచురించినందుకు ధన్యవాదాలు.

మాసినవేణి రాంచంద్రం,సట్టి,గట్టి,సత్తి (కరీంనగర్)

* * *

సిద్ధివినాయకుని ముఖచిత్రంతో ఈవారం పత్రిక మనోహరంగా వున్నది. వినాయకచవితి ప్రత్యేక సంచికగా ఈవారం శీర్షికలు వెరైటీగా వున్నాయి. వినాయకుని గూర్చిన వ్యాసం, ఫోటోలు ఎంతో బాగున్నాయి. హాస్యనటులహాస్యాలు కడుపుబ్బ నవ్వించాయి. ఈవారం సంచికలో మరో ప్రత్యేకం పత్రికజన్మదినసంచికకావటం. ఈ వారమే ప్రారంభమయిన రాగబంధం సీరియల్ మొదట్లోనే నన్ను ఆకట్టుకుంది. ఎనిమిదవ శతాబ్దంలోకి అడుగుపెట్టిన ఆంధ్రపత్రికకు నా అభినందనలు. సాహితీసేవలో అగ్రగణ్యంఅనదగు పత్రిక మరింత అభివృద్ధిలోకి రావాలని ఆశిస్తున్నాను.

మందలపురోశయ్య, (బండ్లవారిపాలెం)

కోవాబిళ్ళ

వినాయకచవితి సంచిక వినాయకుని ముఖచిత్రంతో ఎంతో ఆకర్షణీయంగా చూడముచ్చటగా యుంది. కోవాబిళ్ళ నోట్లోవేస్తే ఎలాకరిగిపోతోందో అలాగే వినాయక సంచికకూడ మా చేతుల్లోనుంచి కరిగిపోతూంది. కథలో రేయింబవళ్ళు కథలో పాత్రలు ఎంతోబాగా మలిచాడు రచయిత.

శాంతితీరం సీరియల్ ఎంతో ఉత్సాహంగా ముందుకు సాగిపోతూంది. మాధవిజీవితం ముందు ముందు ఎలా పరిణమిస్తుందో ఇకముందు జరుగబోవు కథల పరిణామాలు ఎలా ఉంటాయో కథ చదవటానికి సీరియల్ ఎంతో ఉత్సాహంగా చదవటానికి మాకెంతో కుతూహలంగా ఉంది. ఇటువంటి సీరియల్స్ అందిస్తున్న మీ పత్రికకు మా హృదయపూర్వక అభినందనములు.

ఈ పత్రికలో వినాయకునితో సినిమా హాస్యనటుల సంభాషణ ఎంతో చూడముచ్చటగా ఉంది వినాయకునిపై హాస్య కార్టూన్లు మమ్మల్ని కడుపుబ్బ నవ్వించినాయి.

గత మూడువారాల నుంచి తాజాకాలమ్ వీరాజీగారు పాఠకులకు ఎంతో మంచి వార్తలు అందిస్తున్నారు. ఇలాగే ఇకముందు కూడ మంచి శీర్షికలు అందించాలని కోరుకుంటున్నాము.

ఇంద్రభారతి (అనంతపురం)

సామాన్యుని సణుగుడు

23—9—77 సంచికలోని శ్రీ వీరాజీగారి సామాన్యుని సణుగుడు చదివాక ఈలేఖ వ్రాయాలనిపించినది.

తమిళులు కనుక అడ్డురాకపోతే ఈపాటికి హిందీని జనతాప్రభుత్వం వారు బలవంతంగా మన దక్షిణాదిపై రుద్దివుండేవారు. జనసంఖ్యలో తమిళులు మన తెలుగువారికన్న తక్కువైనా కాని వారు తమ సంస్కృతిని మరియు రాజకీయంగా తమ ప్రత్యేకత నిలుపుకోవటంలో మనకన్న అధికులు. మద్రాసు నగరంపై ఆంగ్లేయుల ప్రభావంఎక్కువ. అందువల్ల ఈ నగరంలో కొన్నిరోడ్లకు మరియు స్థలాలకున్న ఇంగ్లీషు పేర్లకు తమిళపేర్లు పెట్టారు. గత డి.ఎం.కె. ప్రభుత్వంవల్లనేమి లేక వారికున్న స్వభాష అభిమానం వల్లనేమి మద్రాస్ పేరు చెన్నైగా మరియు మవుంటురోడ్డు అణ్ణాశాలైగా మారిపోయింది.

మనం ఎంతో ఖర్చుతో ప్రపంచ తెలుగుమహాసభలు జరుపుకున్నాం కాని హైదరాబాద్‌ను భాగ్యనగరంగా మార్చలేకపోయాం. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర రోడ్డురవాణా సంస్థలో భాగమైన రాజధాని సిటీ బస్సుల్లో ఆగేబడ్ కాజానా లు మార్చలేకపోయాం. పైగా రాజధానిలో తెలుగుమాట్లాడేవాడు రెండవపౌరుడుగా గుర్తింప బడుతున్నాడు. కొత్తతెలుగు సినిమాలు థియేటర్లు ఖాళీలు లేక ఉదయం ఆటలుగా విడుదల చేస్తున్నారు, ఇంతంతా హిందీ చిత్రాల తాకిడివల్ల.

లతామంగేష్కర్ తండ్రి దీనానాథ్‌మంగేష్కర్ పేరిట రాజధానినగరంలోని ఒకరోడ్డుకు నామకరణం చేయాలని మనమంత్రివర్యులు ఆలోచిస్తున్నారే కాని మన అమరగాయకుడు ఘంటసాలపేరిట చేద్దామని ఆలోచన రాలేదేమో మన పరోపకారులకు. ఈమధ్య రాష్ట్ర సమాచారశాఖ పదవిని స్వీకరించిన మంత్రివర్యుడు త్వరలో రాజధానినగరంలో ప్రారంభించబోయే దూరదర్శనంలో ఉర్దూ కార్యక్రమాలు కూడా ప్రారంభించాలని కేంద్రప్రభుత్వాన్ని, ప్రార్థించటానికి ఢిల్లీ వెడుతున్నారట. బహుశ ఈ పొరుగింటిపుల్లకూర ప్రియులవల్లనేమో, కట్టబ్రహ్మన్న, త్యాగరాజులు — కట్టబొమ్మన్, త్యాగరాజన్‌లుగా మారిపోయారు.

భారతదేశానికి రాజభాషగా వాడవలసింది హిందీ కాదు తెలుగు. ఎందుకంటే తెలుగుభాషలో గల మాధుర్యం మరియు గొప్పతనం మరే ఇతర భారతీయభాషకు లేదని 1970 సం. మే నెలలో ది హిందూ దినపత్రికలో ఒక విదేశీయుడు సూచించాడు. ఒక విదేశీయునికివున్న తెలుగుభాషాభిమానం మన రాజకీయనాయకులకు లేకపోవటం అత్యంత శోచనీయం.

ఏమున్నది? తెలుగు రాజకీయనాయకులను
చూచిన గర్వకారణం?
కలదు, కలదు చుట్టు
తిరిగితమ పదవులను నిలబెట్టుకొనటంలో.

పుల్లెల విజయకుమార్, (పెనమలూరు)


నవరక్తాన్ని, నవశక్తిని కలిగించే
నెస్‌కాఫే కమ్మని రుచితో
నూతనోత్సాహాన్ని
పొందండి.
నెస్‌కాఫే®
NESTLE
NESCAFE
నూటికి నూరుపాళ్లు స్వచ్ఛ
మైన కాఫీతో తయారయ్యే
ఒకే ఒక ఇన్‌స్టెంట్ కాఫీ

"వినోబాభావేని వెర్రివెంగళప్పను చేసిన మాజీ ప్రధాని శ్రీమతి గాంధీ!"

జి. సి. కొండయ్య

అది వినోబాభావే 84వ జన్మదినోత్సవం చాలామంది పత్రికా విలేఖర్లు పౌనారు ఆశ్రమంవెళ్ళి దేశానికి ఆయన ఇవ్వగలిగే సందేశం సంపాదించాలనుకున్నారు. కాని అదేదీ కుదరలేదు. ఆయన మౌనవ్రతం వదలలేదు. కాని యమర్జన్సీ కాలం నుండి గత మాసం మాజీ ప్రధాని శ్రీమతి గాంధీ ఆయన ఆశ్రమంలో గడిపిన మూడు రోజుల సమావేశంవరకూ నడిచిన చాలా సంగతులు బయటికొచ్చాయి వినోబాభావేకు ఆప్తుడైన డాక్టరు శ్రీమన్నారాయణ అనేక విషయాలు అధికారయుతంగా బయట పెట్టాడు.


"ఎమర్జన్సీని వినోబా సమర్థించలేదు"

వినోబాకు చెముడు కొన్ని సంవత్సరాల క్రిందట వచ్చింది. కావున ఆయనతో మాట్లాడాలంటే కాగితంపైన వ్రాస్తే ఆయన సమాధానం చెప్పడం పద్ధతయింది. ఆచార్య వినోభా యమర్జన్సీని సమర్థించినట్లు శ్రీమతి గాంధీ ప్రచారం సాగించింది. కాని నిజం అదికాదని శ్రీమన్నారాయణ చెప్పాడు. యీ విషయమై వినోభాను శ్రీమన్నారాయణ అడిగాడు. యమర్జన్సీని "అనుశాసన పర్వం"గా వినోభా చిత్రించాడు. యమర్జన్సీని సమర్థించినప్పుడు దానికి వ్యతిరేకంగా ప్రకటన ఇవ్వమని శ్రీమన్నారాయణ అడిగితే "అది ఎవరు ప్రకటిస్తారు?" అని నిస్పృహను వ్యక్తం చేశారు వినోభా. ప్రెస్‌పైన నిషేధం ఆయనను మరింత బాధ పెట్టింది.

"ఇంటర్వ్యూ ఇవ్వలేదు"

1976 జనవరిలో పౌనార్‌లో ఆచార్యుల సమావేశం రెండు రోజులు జరిగింది. యీ సమావేశ అభిప్రాయమే వినోభా అభిప్రాయం. యమర్జన్సీని ఎత్తివేసి తిరిగి పౌర స్వేచ్ఛను నెలకొల్పమని ఆ సమావేశం తీర్మానించింది. అంతకుముందు వినోభాకు ఎమర్జన్సీ ఆరుమాసాలకు పైన పొడిగించ వద్దని తెలియచేశారు. శ్రీమతి గాంధీ డిసెంబరు 1975 లో వినోభాను పౌనారులో కలిసినప్పుడు యమర్జన్సీని ఎత్తివేసి పౌర హక్కుల నెలకొల్పి — రాజకీయ ఖైదీల విడుదలచేసి వెంటనే ఎన్నికలు జరపమని ఆయన కోరాడు. లేనియెడల శాంతియుత సత్యాగ్రహంతో ప్రజలు తమ హక్కులని కాపాడుకొనక తప్పదని ఆయన స్పష్టం చేశాడు. అన్నీ సరేనని తల వూపిన ప్రధాని— ఆశ్రమం వదలి ఢిల్లీకి పోతూ నాగపూర్‌లో "ప్రజాస్వామ్యంలో సత్యాగ్రహానికి స్థానం లేదు" అని చెప్పడం ఆచార్యునికి ఆశ్చర్యం— బాధ కలిగించింది. ప్రజాస్వామ్యంలో ప్రజా హక్కుల సాధించను సత్యాగ్రహం ఎంత అనివార్యమో శ్రీమన్నారాయణ ద్వారా "ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా" పత్రికలో ఒక వ్యాసం వ్రాయించాడు.

1976 జనవరి సభలో ఆచార్యుల తీర్మానాన్ని ప్రధానికి వివరించను "యమర్జన్సీ ఎత్తివేయమని" శ్రీమన్నారాయణను ఢిల్లీకి పంపినారు. కాని వారం రోజులు ఢిల్లీలో వుండి ప్రయత్నించినా అయనకు ప్రధాని ఇంటర్వ్యూ ఇవ్వలేదు. దీనితో విసుగెత్తిన వినోభా 1976 మే నుండి ఆమరణ నిరాహారదీక్ష చేయక తప్పదని — దీనికి కారణం గోవధ అని ప్రకటించారు. కాని నిజానికి పోరాటానికి రాజకీయేతర





లోగడ 'అపర సంతోషిమా' రాసిచ్చిన దానిని చదువుకుంటున్న వినోబాభావే ఆయనకి వినపడదు

కారణం కావాలని యీ సమస్యను బయట పెట్టినట్లు ఆయన సన్నిహితులు అప్పట్లోనే చెప్పారు. సంఘర్షణ నుండి భావేను మరలించను శ్రీమతి గాంధి ప్రముఖ విద్యావేత్తలయిన శ్రీమాలి, మల్‌హోత్రా, శ్రీ దత్తు మొదలైన 25 మంది ప్రముఖులను ఒక విమానంలో పౌనారుకు తోలింది 1976 జూన్ మొదటి వారంలో. యమర్జన్సీ దేశానికి ముఖ్యముగా విద్యాభివృద్ధికి గొప్పగా తోడ్పడినదని, కావున దానిని బలపరుస్తూ పౌనారులోనే ఒక పోటీ ఆచార్యుల సభను పెట్టాలని వారు భావేను ప్రాధేయపడ్డారు. కాని భావే ససేమిరా అని అంగీకరించలేదు. సరికదా యమర్జన్సీ ఎత్తివేయాలని తిరిగి నొక్కి చెప్పారు.


ఆనాటి చీకటి కాలంలో యీరాద్ధాంతం బయటికి రాలేదు. కారణం భావే ఆశ్రమ వార్తలపైన తీవ్రమైన సెన్సార్ విధించారు. తుదకు ఆశ్రమానికి వచ్చే మామూలు మనుషులను పోలీసులు ప్రశ్నించ సాగారు ఇక లాభంలేదని సెప్టెంబరు 11 నుండి నిరాహార దీక్షను ప్రకటించాడు భావే: యీ వార్తను ఆయన పత్రిక మైత్రి ప్రముఖంగా వేసింది. వెంటనే ఒకరాత్రి పోలీసు దళాలు

ఆశ్రమంపైన దాడిచేసి పత్రికలను స్వాధీనం చేసుకున్నారు ఈ దుర్మార్గం జరుగుతున్నప్పుడు వినోభా నిశ్శబ్దంగా ఆ దృశాన్ని చూచి అఖరున "ధన్యహో! ధన్యహో!" అన్నాడని ఆశ్రమవాసులు చెప్పారు.

"నాకు రాజకీయాలు అర్థంకావు"

గతమాసం ఆకస్మికంగా శ్రీమతి గాంధి పౌనారు ఆశ్రమం చేరుకుంది. దేశమంతా సన్యాసుల, జ్యోతిష్యులను కలిసి తన భవిష్యత్తేమిటో తెల్సుకొనను తంటాలు పడుతున్నట్లే- రాజకీయ సందేశంకొరకు భావే దగ్గరకు వచ్చినటు ఆయన ఆమెను ఆశీర్వదించి పోరాటం సాగించమని చెప్పినట్లు ఆమె అనుచరులు ప్రచారం చేస్తున్నారు' కాని అది నిజం కాదు. మాజీ ప్రధాని కలసినప్పుడు గతమాస సమావేశంలో ఆయన చెప్పిన మొదటి మాట "నాకు రాజకీయాలు అర్థంకావు- రాజకీయాలు మాట్లాడవద్దు" అనిస్పష్టంగా చెప్పాడు

నిజానికి ఆమెరాక అయనకు ఇష్టం లేనట్లుంది ఆశ్రమంనుండి బయటకువచ్చి ఆహ్వానించలేదు ఈసమావేశాన్ని రాజకీయాలకు వాడవద్దని స్పష్టం చేశాడు. నాగపూర్‌నుండి ఆమెతో పౌనార్ వచ్చినకొందరు ఆమెకు సమావేశాలు ఏర్పాటుచేసి వుత్సాహపరచ చూచినప్పుడు- ఆశ్రమ సమీపంలో రాజకీయసభలక్కరలేదనిఆయనవారించాడు. మాట్లాడిగాని,వ్రాతలోగానిఆమెను అభినందించలేదు ఆయన ఆధ్యాత్మిక విషయాలు మాట్లాడినాడు సృష్టి-జీవితం సైకిల్లో నడుస్తుంటుందని ఆయన వివరించినప్పుడు అదేదో శ్రీమతి గాంధీకి మంచి రోజులు వస్తాయని చెప్పినట్లు ఆమె శిష్యులు వివరించడం వింతగా వున్నదని శ్రీమన్నారాయణ అంటూ "పాపం శ్రీ వినోభాభావే మంచితనాన్ని వాడుకోవాలనుకొన్న శ్రీమతిగాంధి విఫలమవడమేగాక, ఆయనకుచేసిన వాగ్దానం తర్వాత వాగ్దానాన్ని వ్యంగ్యంగా చిత్రించి ఆయనను అవమానపరచడమేగాక- వెర్రి వెంగళప్పను చేసింది శ్రీమతి గాంధి" అంటాడు శ్రీమన్నారాయణ



అనంత విశ్వంలో మరోచోట "నీళ్లు!"

ఈ మహా విశ్వంలో ఎక్కడైనా ప్రాణికోటి వుందేమో. నీటిచుక్క దొరుకుతుందేమోనన్న 'దాహం'తో సైంటిస్టులు 'కళ్లల్లో' వొత్తులు పెట్టుకుని నిరంతరాన్వేషణ చేస్తూనే వున్నారు.

తాజా కాలమ్

మన పాలపుంతను పోలిన 'మిల్కీవే'లు లెక్కకు మించి వున్నయీ అంచు అందని ఆకాశవీధులలో — 'భూమి' లాంటి మరో 'భూమి' కోసం తపనచెందే యీ ఖగోళ భౌతిక శాస్త్ర వేత్తలకు జర్మనీలోని "బాడ్ మ్యున్‌స్టై రీఫెల్ ఎఫ్పెల్స్ బెర్గ్" కేంద్రం లోని నూరు మీటర్లరేడియో టెలిస్కోపు ఆశా కిరణాన్ని చూపెట్టిందీమధ్యనే.


మన 'పాలపుంత' (నక్షత్రమండలం)కి వెలుపల 'నీరు' ఉన్నట్లు "మాక్స్‌ప్లాన్క్ యిన్‌స్టిట్యూట్ (ప. జర్మనీ)కి చెందిన శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.

ఎన్నో వేల నక్షత్ర మండలాలను విసిగి వేసారకుండా వెతుకుతూ వుండే యీ "రేడియో అస్ట్రానమర్స్"కి 'ఐసి—133' అన్న పేరున్న "నక్షత్ర వీధి"లో నీటి యావిరి జాడ దొరికింది.

"ఉదజని" వుండడం సహజమే గాని 'ఉదకం' దొరకడం "షాక్" లాంటిదని శాస్త్రవేత్తల అంచనా!

దీన్నిబట్టి ఎక్కడో మరో ఆకాశంలో మరో నక్షత్రవీధిలో— నక్షత్ర గుంపుల మధ్య మన సౌరమండలం లాంటి నక్షత్ర కుటుంబం— దానికి గ్రహాలు— అందులో మన భూమిలాంటి భూమి వున్నాయి అని నమ్మే శాస్త్రవేత్తలకి కొంత ఆశ చిక్కింది.

ఐతే యీ ఐ. సి. సి. — 113 'నక్షత్ర రాశి' ఎక్కడ వుంది ... యిరవై రెండు లక్షల కాంతి సం ల దూరంలో వుంది! అనగా కాంతికిరణం సెకన్‌కి 1,86,000 మైళ్ల దూరం పోతుంది. అట్లా అది ఆగకుండా ఏడాది ప్రయాణం చేస్తే ఎంత దూరం పోతుందో ఆ దూరాన్ని "ఖగోళ పరిభాష"లో కాంతి సంవత్సరం అంటారు. అట్లాంటి కాంతి సంవత్సరాలు ఇరవై రెండు లక్షల దూరంలోనే మన భూమి లాంటి భూమ్మీద—మన సోదరు లెవరైనా వుండొచ్చునట!



22 లక్షల కాంతి సంవత్సరాలు



"ఇక ట్రీట్‌మెంట్ అక్కరలేదు"

రాష్ట్రపతి ఆరోగ్యం

రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డిగారి వూపిరితిత్తుల్లోని "వుండు"కి అమెరికాలోని (న్యూయార్క్) మెమోరియల్‌స్లోన్ కిట్టెరింగ్ ఆసుపత్రిలో ఆపరేషన్ జరిగింది. ఆయన యిప్పుడు పరిపూర్ణ ఆరోగ్యవంతులైనారు.

ఆయన ఉల్లాసంగా తన గదిలోనే పచార్లు చేస్తూ మన పత్రికలు చదువుతూ పుంజుకున్నారు. భారత దేశం వెళ్లిపోడానికి తహతహలాడుతున్నారు అని అక్కడ నుంచి వార్తలు తెలిపాయి. ఈ దేశం వచ్చాకకూడా వారికి మరెటువంటి ట్రీటుమెంటు అవసరం వుండదని అమెరికన్ వైద్యులు చెప్పారు. వారు అమెరికాలో సెప్టెంబరు 4 నుంచి 24 దాకా గడిపారు.

➔ రాష్ట్ర 'జనతా'కి తెన్నేటి సారధ్యం! ⬅

ఆంధ్ర దేశంలో యింకా జనతాపార్టీ శైశవదశలోనే వున్నదని పరిశీలకుల భావన. కొంతమంది అసంతృప్తి వర్గాల మనుషులు —అసమ్మతి వర్గీయులు—యీ పార్టీ బోటు ఎక్కాలనుకోడంలో ఆశ్చర్యంలేదు — అసెంబ్లీకి ఎన్నికలొస్తున్నాయి ఐనా పార్టీలో వ్యవస్థాత్మకమైన ఏర్పాట్లు అంత పటిష్ఠంగా లేవు అనుకుంటున్న వాళ్ల సంఖ్య ఎక్కువగా వుంది ...




ఈ పార్టీలో చేరడానికి కాంగ్రెసు హేమా హేమీలకు, రాజకీయ చాతుర్యం — వర్గబలం—వున్న అనుభజ్ఞులకు యింకా తలుపులు తెరిచే వుంచడంతో—"కాంగ్రెసు పార్టీ" ఒడుదుడుకుల మీదనే "ఆంధ్ర జనతా" పటిష్ఠత ఆధారపడి పోతున్నదన్న అపవాదు కూడా వున్నది! కాని "అనేక యుద్ధములు చేసి ఆరితేరిన" తెన్నేటివారి సారధ్యం యీ పార్టీకి లభించడంతో మధ్య వయస్కులు పిన్నవయస్కులు అయిన వారిలో పదవికి జరిగే కీచులాటలు తగ్గి, రానున్న ఎన్నికల వేపు దృష్టి మళ్లుతుందని ఆశిస్తారు చాలామంది! శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు ఎక్కడ "అసంతృప్తి, అన్యాయం

(49 వ పేజీ చూడండి)

రంగుటద్దాలు

ఎమ్.శైలజ



"ఛీ! ఛీ! ఛీ! ఈ నికృష్టపు బతుకు, ఈ దిక్కుమాలిన బతుకు, యీ పింజారీ బతుకు— బతికే కంటే, పీక తెగ్గోసుకుని చావటం నయం!" అని, స్వగతంలా లెక్క పెట్టినట్టు లక్షోసారి అనుకొని, పళ్లు నూరుకున్నాడు, లెక్కల మాష్టారు చిదంబరం.

ఇలా అరిగిపోయిన గ్రామఫోను రికార్డు లోంచి అవే మాటలు— అదేపనిగా వచ్చినట్టు, చిదంబరం నోటినుంచి పై మాటలు, ప్రతిరోజూ, ప్రతిపూటా, ప్రతి క్షణం, వస్తుంటాయి.

అయితే వెంటనే, "పేదవాడి కోపం" సామెత, గుర్తు చేసుకొని, గాలిపోయిన బెలూన్‌లా మెత్తబడి పోతాడు.

ఈ దరిద్రగొట్టు దేశాన్ని సృష్టించినందుకు కనబడని దేవుణ్ణి, యింత నికృష్టపులోకంలోకి తనను వదలి వెళ్లిన తల్లిదండ్రుల్నీ, ఇంకేపని చేతకాక, సెకండ్రీ గ్రేడ్ టీచరు ట్రయినింగు అయ్యా, బ్రతుకుతున్న తన అసహాయతను వరుసగా తిట్టుకుంటాడు, చిదంబరం.

"వెధవది ముష్టి మూడు రూపాయలు చేయని అద్దం పక్కింట్లో ముష్టెత్తుకోవాలి!" అనుకుంటూ— తాతలనాటి వైభవాన్ని చాటే మూడు కోణాల్లోకి పగిలిన అద్దపు ముక్కని, ముప్ఫై కోణాల్లోకి తిప్పుతున్నాడు. అందులో కనబడని తన ప్రతిరూపం కోసం వెతుకున్నాడు.

ఎన్నాళ్లుగానో తీరని కోరిక, యిన్నాళ్ళకి యిప్పుడు తీర్చుకుందామని— ఓ డ్రై క్లీనింగ్ షాపుయజమానిని, ఓ ఫోటో స్టుడియో ఓనర్ని ఓ వాచ్ రిపేరు చేసే మెకానిక్‌ని పట్టుకొని వాళ్ల పిల్లలకి యిళ్ళకెళ్లి ట్యూషన్లు చెప్పి వాళ్ల ప్రాపకం సంపాదించి, ఎట్లాగయితేనేం యిన్నాళ్లికి తను వో టెర్లిన్ పాంటూ, షర్టూ, వో నెక్ టై, చలవ కళ్లజోడు ఎంబాసిడర్ బూట్లూ, సికోవా దీసంపాదించుకున్నాడు. ఇవన్నీ ముస్తాబు కాబోయేసరికి గాని గుర్తు రాలేదు తను మొహం చూసుకునే అద్దంకూడా ముష్టి ఎత్తుకోవాలని.

"అబ్బబ్బ! ఈ లక్ష్మి వెళ్లి అక్కడ ఏమేమ్ కబుర్లు చెబుతూ కూర్చుందో! లేకపోతే కాస్త అద్దంముక్క అడుక్కురావటానికి, యింతసేపా!?" అనుకున్నాడు.

చేతిలోవున్న అద్దంముక్కలో వో కన్ను— అదీ చలవ కళ్లద్దాల చాటున, క్రీనీడలాడుతూ కనిపిస్తున్నది. అద్దం యింకాస్త పైకి తీసికెళ్లితే, నూనెలేకనీళ్లు దట్టించి పట్టించడంవల్ల, అంతవరకు అణగి మణగి పడివున్న తలనీలాలు — పడుచు జంబ

కోర్కెల్లా పైపైకి, ఎగసెగసి పడు తున్నాయి

''ఇక ఈ దసరావేషం, కంటినిండా చూసుకోడానికి అద్దాల కూల్ డ్రింక్ షాపుకు

రంగుటద్దాలు

వెళ్లి వో పది నిముషాలు కూర్చోవాలి! అక్కడ తన ఒక్క ప్రతిరూపానికి ఎన్ని ప్రతిరూపాలో అందులో యిలాంటి అప్ టు డేట్ జెంటిల్‌మెన్ డ్రెస్సులో! ఛీ! ఛీ! ఛీ! ఈ నికృష్టపు బ్రతుకు, యీ దిక్కుమాలిన బతుకు, యీ పింజారీ బతుకు !'' — అనుకుంటుండగా ''ఎవ రండీ!!! ఎవరికోసం!!??''—అన్న గొంతు విని, ఆశ్చర్యంగా వెనక్కు తిరిగిన చిదం బరం, తనను నమ్మలేనంత ఆశ్చర్యంగా చూస్తున్న భార్య లక్ష్మిని చూసి— ''ఏమిటి లక్ష్మి! నేను! నన్ను గుర్తుపట్టలా!'' అన్నాడు నవ్వుతూ

లక్ష్మి ఆశ్చర్యంలోంచి తేరుకోకముందే, ఆమె చేతులో వున్న పెద్ద అద్దంలో చూసు కొన్న చిదంబరం, తన ప్రతిరూపాన్ని తనే నమ్మలేకపోయాడు

''అద్దం అబద్ధం చెప్పదంటారు! ఈ ప్రతిరూపంలో నా ప్రక్కన నగం కని పిస్తున్న లక్ష్మేమిటి అంత ఘోరంగా, ఎంతో ముసలిదానిలా, నకంటే ఎంతో పెద్దదిగా, నలభై నెంబరు నేత చీరెలో, వెలసిపోయిన జాకెట్టులో, మెడలో నల్ల పూసలతాడుతో, తైల సంస్కారం లేని కొప్పుతో వుల్లల్లావున్న చేతులకు రెండు మట్టి గాజులతో అబ్బ! ఎంత దీనంగా ఉంది ఈ దుస్తుల్లో వున్న నాకు ఈవిడ భార్యంటే! ఎవరైనా నమ్ముతారా!'' అని భార్యవైపు చూడలేక, అద్దం చాటు చేసుకున్నాడు చిదంబరం

''ఇదిగో లక్ష్మి! ఓసారి బజారెళ్లి వస్తాను! నీకేమైనా తెమ్మంటావా?''— అడిగాడు చిదంబరం, అద్దంలోకి చూస్తుకుంటూ

''మీరటు ఓవర్ బ్రిడ్జివైపు వెళితే, ఓ పావలా పచ్చిమిరప కాయలు తెండి! ఈ పూటకు పచ్చడి నూరుకుందాం!'' అంది అక్కడే వున్న ఓ పాత సంచి లందిస్తూ భార్య లక్ష్మి

ఆ సంచి చిదంబరం రోజూ వాడేదే! కాని, ఆ పూట ఎందుకో ఆ సంచి చేతిలోకి తీసుకోగనే, చేతుల మీదకి గండు చీమలు పాకినట్టు చేతులు జలదరించి పోయాయి చిదంబరానికి

''ఛీ! ఛీ! ఇదీ సంచా! ఏదీ, దీనికి బొందు ఒక్కటీలేదే! ఈ అతుకులేమిటి అసహ్యంగా, యీ పీలికలేమిటి! ఈ దారా లేమిటి, యీ చిల్లులేమిటి? అందులో పావలా పచ్చిమిరపకాయలు కొనటానికి ఈ సంచితో వోవర్ బ్రిడ్జి దాటి మార్కెట్టుకా! నెవర్, నెవర్ — నెవర్ మై వోల్డ్ లేడీ!'' అనుకున్నాడు నాటక ఫక్కీలో

''పోనీ దీన్ని మెల్లిగా జేబురుమాలు నైజులో మడచిజేబులో పెట్టుకుంటే—నైస్ అయిడియా!'' అనుకున్నాడు సరిపెట్టు కుంటూ

''ఏమిటో వెధవ బతుకు! ఎక్కడి కక్కడ ఏరోజు కారోజు, ఏపూట కపూట, ఏ క్షణానికా క్షణం, యిలా సరిపెట్టు కోడంతోనే సరిపోతూంది''

''ఈ డ్రెస్సులో — యీ వీధిలోంచి — పైగా యిటువంటి యింట్లోంచి నేను బయటికి వస్తుండగా ఎవరైనా చూస్తే, పరువేమైనా వుంటుందా?'' అనుకున్నాడు, సుతారంగా అంతవరకూ చేతుల్లో తిప్పిన చలవ కళ్లజోడు కళ్లమీద సర్దుకుంటూ

చలవ కళ్లజోడు లోంచి చూస్తుంటే చిదంబరానికి ఆ పాత యిళ్ళు, ఆ మట్టి గోడలు, ఆ ఎండిపోయిన చెట్లు, ఏదో కొత్తగా, గమ్మత్తుగా ఆకుపచ్చరంగు పులిమినట్టు కనిపిస్తున్నాయ్

''తెలిసినవాడెవడైనా కనబడి, అనవుతం దుస్తుల్ని ముందు గుర్తుపట్టలేక, తరు వాత గుర్తుపట్టి పలకరిస్తే బాగుండు! ఛీఛీ! అవసరానికి తెలిసిన వెధవ ఒక్కడూ కనబడిచావడు!'' అనుకున్నాడు

తనవైపు అందరూ చూస్తున్నట్టు, తను ఎంతో గొప్పవాడై పోయినట్టు, తనను అందరూ గుర్తించటానికి ప్రయత్నిస్తు న్నట్టు, వాళ్లెవరూ తన సాయికి యీ జన్మలోకి ఎదగలేనట్టు— ఊహించుకొని, వో సంతృప్తి, వో అవ్యక్తానందం పొందు తున్నాడు— చిదంబరం

ఇంతలో ''వో! మేష్టారూ! మీరా! ఎవరో అనుకున్నా!'' అన్న గొంతు విని, క్షణికంగా ఆనందపడ్డా, తనను తన వృత్తిని, అంత పబ్లిక్‌గా యనౌన్సు చేసిన ప్రాష్టుదెవడ్రా— అని ఉలిక్కిపడి వెనక్కు తిరిగాడు— చిదంబరం

అంతె, మరుక్షణంలో— కోపంతో ముడి పడ్డ కనుబొమలు విడివడ్డాయి, బిగుసుకున్న పెదిమల విప్పారాయి, నిప్పులు రాల్చిన కళ్ళు నీళ్ళు చిలికినట్టు చల్లబడ్డాయి.

''ఎవరికోసమండి! మీరు...!?''— అన్నాడు చిదంబరం—పోలీస్ యూనిఫారంలో వున్న యువకుణ్ణి గుర్తుపట్టలేక

''నేను మాష్టారూ! రాంబాబుని! నాలుగేళ్ళు మీ దగ్గర రామలింగేశ్వరపేటలో చదువుకున్నాను. మొన్నీమధ్యే అనంతపూర్‌లో ట్రయినింగ్ అయి యిక్కడ డ్యూటీలో చేరాను! రండి కూల్ డ్రింక్స్ తాగుదాం!'' అన్నాడు, తను దారిచూపుతూ.

చిదంబరానికి, తంతే గారెల బుట్టలో పడ్డటనిపించింది. ''పోనీలే! ఈ వంకతోనన్నా వో పావుగంట ఆ అద్దాల కూల్ డ్రింక్ షాపులో కూర్చునే ఛాన్సు తగిలింది! పైగా నా స్టూడెంట్స్‌కి నేనంటే ఎంత అభిమానమో!'' అని సంబరపడుతూ ఆ పోలీసు వెంట నడిచాడు, చిదంబరం.

అయితే చిదంబరం సంతోషం క్షణికమని తేలిపోయింది.

ఇప్పుడు జనమంతా నిజంగానే చిదంబరాన్ని చిదంబరం ప్రక్కనేవున్న పోలీసుని గుచ్చి గుచ్చి చూస్తున్నారు· ''ఖర్మకాలి నన్ను దొంగగా అరెస్టు చేశారని అనుకుంటున్నారా ఏమిటి — వీళ్ళంతా'' అన్న— ఆలోచన వచ్చేసరికి, చిదంబరం మేష్టారుకి నిజంగానే చెమటలు పోశాయి.

''ఆ! రండి! మేష్టారు కూర్చొండి! బాదంఖీర్ చెబుతున్నా!'' అంటూ, రెండు బాదంఖీర్ ఆర్డరిచ్చాడు పోలీస్ రాంబాబు.

''బాదంఖీర్ — గ్లాసు రెండు రూపాయలు, రెండు గ్లాసులు నాలుగు రూపాయలు! ఈ నాలుగు రూపాయలే వుంటే— మా లక్ష్మికి వో జాకెట్టు కొనొచ్చు యీ నాలుగుతో వో బనీనో వో టవలో—'కనీసం పడుకోడానికి వో యీతాకుల చాపో కొనొచ్చు పాపం పసిపిల్ల శైలజ కొత్త పుస్తకాలు కొనిపెట్టమని రోజూ ఏడుస్తోంది!

ఈ నాలుగు రూపాయలతో దానికి కనీసం దాని యింగ్లీషు, తెలుగు వాచకాలు కొనిపెట్టవచ్చు!'' అంటూ లెక్కలు వేశాడు చిదంబరం మేష్టారు.

''ఏం మాష్టారు! ఎక్కడికి ఎండలో బయలుదేరారు?'' అడిగాడు పోలీసు రాంబాబు, అప్పుడే ముగించిన, బాదంఖీర్ గ్లాసు బల్లమీద పెట్టి — బేరర్‌కి నాలుగు రూపాయలు యిచ్చేసి.

''ఆ! నేను... అలా హోవర్‌బ్రిడ్జి దాటి మార్కెట్‌కి వెళ్ళేపని వుంది! వస్తా!'' అంటూ లేచాడు చిదంబరం.

''మార్కెట్ దగ్గరికా! నేనూ అక్కడికే! ఇవ్వాళ మా అబ్బాయి పుట్టినరోజు పండుగ! ఏదో కూరగాయలు తెమ్మని మా ఆవిడ వో పెద్ద లిష్టిచ్చింది! రండి, రిక్షాలో పోదాం!'' అంటూ రిక్షా పిలిచి, బేరమాడకుండానే, ఎక్కి కూర్చున్నాడు, పోలీసు రాంబాబు.

మారు మాట్లాడకుండా రిక్షా ఎక్కక తప్పిందికాదు చిదంబరానికి.

పోలీసుతోపాటు రిక్షా ఎక్కి కూర్చుంటే జనమంతా చూస్తున్నారు. తన ముఖం గుర్తు పట్టకుండా కళ్ళజోడు సర్దుకున్నాడు చిదంబరం. అందరూ తనకు కనబడుతున్నారు, కానీ తను ఎవరికీ కనబడకూడదు అనుకున్నాడు.

రిక్షా బ్రిడ్జి ఎక్కబోతున్నట్టుంది. రిక్షా వేగం తగ్గిందే. ఇంతలో రిక్షావాడు ''ఏయ్! ఎవరది పిల్లా! నీకే చెప్పేది — ఏంది రిక్షా ఎనక తోకమల్లే, అట్టా ఏలాడుతావ్!'' అంటూ అరిచాడు వెనక్కు తిరిగి.

అప్రయత్నంగా రిక్షా కిటికీలోంచి తల బయటకు పెట్టిన చిదంబరం, రిక్షా వెనక చక్రాల దగ్గరగా వుండే పొడుగాటి యినుప రాడ్ మీద కూర్చొని వున్న కూతురు శైలజనుచూసి, గతుక్కు మన్నాడు.

శైలజ తండ్రిని, ఆ దుస్తుల్లో చూసి ముందు గుర్తించలేక పోయినా, తరువాత గుర్తించింది. ''అయితే నాన్న యీ పోలీసు ప్రక్కన ఎందుకున్నాడు! నాన్నను పోలీసు పట్టుకెళుతున్నాడా! పోలీసు నాన్నను పట్టుకెళుతున్నాడంటే, నాన్న ఏం నేరం చేశాడో!'' అన్న ఆలోచన వచ్చింది ఆ లేతమనసుకు.

తనను చూసి భయపడి పారిపోవలసిన పసిపిల్ల యింకా రిక్షావెనక రాడ్ మీద కూర్చొని భయం భయంగా చూస్తుండటం ఆశ్చర్యం కలిగించగా.

''ఏయ్! అమ్మాయ్! దిగు! ఊ!'' అంటూ ఒక్క గదుము గదిమాడు, పోలీసు రాంబాబు.

శైలజ భయపడి రిక్షా వెనక రాడ్ మీద నుంచి దిగిపోయింది. కాని ఎందుకో



రంగుటద్దాలు

రిక్షా వెనకే పరుగెత్తుతున్నట్టు అనుమానంగా, భయంగా ఆశ్చర్యంగా పడుతున్నది.

పాత గౌను, తైలసంస్కారం లేని ఒంటిజడ. చేతిలో పగిలిన పలక, చినిగిన తుంపులైన పాత ఎక్కాల పుస్తకం, ఎక్కరు కూడా లేదు — అలాంటి పిల్ల తన కూతురని చెబితే తన పరువేమన్నా వుంటుందా? తను యిలాంటి టిప్‌టాప్ డ్రెస్సులో వుండబట్టే యీగా పాత విద్యార్థి తనకు వో కూల్ డ్రింక్ యిప్పించాడు. అలా కాక తను తన మామూలు దుస్తుల్లో — లాల్చి, పంచె, పాత కిర్రుచెప్పులతో ఉండి వుంటే, కనీసం పలకరించి వుండేవాడు కాదు

''ఇప్పుడే చిన్న పిల్ల మా అమ్మాయే అంటూ చెబితే, ఎంత అసహ్యంగా వుంటుంది'' — అనుకొని, తల వెనక్కు తిప్పిచూచాడు చిదంబరం.

ఇంకా శైలజ, రిక్షావెంట వస్తూనే వుంది.

''నన్ను పోలీసు పట్టుకెళుతున్నాడని, భయపడి తను ఏం చేయలేక అసహాయంగా నా రిక్షావెంటే వస్తూంది! దానికి ఏ కృతిమ మర్యాదలు, భేషజాలు తెలియదు! మరి నేను, కన్నతండ్రినయి వుండి పసి పిల్లను ఎండలో నడిపిస్తూ అది నన్ను గుర్తుపట్టినా, నేను గుర్తు పట్టనట్టు నటిస్తున్నాను! ఛీ! ఛీ!'' అనుకున్నాడు. చిదంబరం.

ఇంతలో రిక్షా బ్రిడ్జి ఎక్కి, మార్కెట్టు వైపుకి విమానంలా దూసుకుంటూ దిగుతోంది. రిక్షావాడు కాస్త కుర్రవాడేమో— వో చేత్తో సుతారంగా హేండిల్‌బార్‌ని పట్టుకొని, మరో చేత్తో ఎర్ర రుమాలుతో చెమట తుడుచుకుంటున్నాడు. అంతలో ప్రక్క సందులోంచి జుమ్మంటూ భూతంలా వో బెంజీలారీ బ్రిడ్జి ఎక్కటానికి అకస్మాత్తుగా వచ్చింది. కంగారుగా రిక్షా హేండిల్ ప్రక్కకు తిప్పబోయిన రిక్షావాడు, రిక్షాను వో సైడుకు లాగాడు. రిక్షా వెనక చక్రం బలంగా ఫుట్‌పాత్‌కు వరసుకుంది. ఫలితంగా బండి గాలిలోకి లేచింది. విసరివేసినట్టు రిక్షా పొర్లిగింతలు పెడుతూ రోడ్డు మీద పడిపోయింది.

రిక్షాలో వున్న చిదంబరం, పోలీసు ...ంబాబు, దొర్లిందినట్టు రోడ్డుమీద స్పృహ కోల్పోయి పడిపోయారు. ట్రాఫిక్ బంద్ అయిపోయింది. జనం గుంపుగా మూగారు. రిక్షావాడు పరారయ్యాడు

''ఎవరో పాపం! అదృష్టవంతులే! పెద్ద దెబ్బలేం తగల్లేదు! ఈయనంటే పోలీసు! మరి యీయనెవరో, ఏ వూరో!'' ఒకతనన్నాడు

''ఎవరో తరువాత! అదే తెలుస్తుంది దెబ్బలేం తగల్లేదు ఏదో షాక్‌వల్ల స్పృహ పోయి వుంటుంది వో సోడానీళ్లు ముఖాన చిలకండి'' అన్నాడు మరొకతను

అంటే ప్రథమ చికిత్స ప్రారంభమయ్యింది. మొదట పోలీసు కళ్ళు తెరిచాడు. తరువాత చిదంబరం.

గుంపులో జనం ఆత్రంగా అడిగారు చిదంబరాన్ని ''ఏ వూరండి మీది! దెబ్బలేమన్నా తగిలాయా! ఈ పోలీసేమిటి?'' అంటూ ...


చిదంబరం కంగారుగా ఏదో చెప్పటానికి నోరు విప్పే ప్రయత్నం చేశాడు. కాని నోరు పెగలటంలేదు

ఇంతలో గుంపుని నెట్టుకొని వో పాప వచ్చి—''ఈయన మా నాన్నేనండి! మా యిల్లు రామలింగేశ్వర పేటలో!'' 'అంటూ ఏడుస్తూ చెబుతోంది.

ఇంతలో ఎవరో మరో రిక్షా పిలిచారు. ''అబ్బాయ్! ఈయనది రామలింగేశ్వర పేటట. ఈ అమ్మాయి ఇల్లు చూపెడుతుంది జాగర్తగా ఇల్లు చేర్చు'' అన్నారు. చిదంబరానికి మాటలన్నీ వినిపిస్తున్నాయ్ ఇద్దరు పట్టి చిదంబరాన్ని రిక్షాలో కూర్చోబెట్టారు.

చిదంబరం అంతవరకు తను పెట్టుకున్న చలవ కళ్లజోడు అద్దాలు పగిలినట్టు గుర్తించాడు

ఇప్పుడతనికి అంతా మామూలుగా కనిపిస్తున్నది. అతని తల అతని కూతురు శైలజ వడిలో వుంది.



త్వరలో

జీవన పోరాటంలో

ఆశల ఆరాటం!

సీరియల్

శాంతి క్షేత్రం



చక్కిలం. విజయలక్ష్మి

చూడగా ... ఆ కళ్లలోని విరహం, వేదన శివుని ఆగ్రహాగ్నికి భస్మమైన మన్మధునికోసం పరితపిస్తున్న రతీదేవిలా వుంది!

ఎవరిదీ వేదనామయ సుందర రూపం!?

నిజంగా ఎవరీ మాధవి? సభ్యతకాదని ఆమె గురించిన వివరాలు శ్రీనాధ్, వసంత లను అడగలేక పోతున్నాడుగానీ ఆమెను గురించి, ఆ సౌందర్యనిలయను గురించి తన కెంత కుతూహలం! ఎవరామె? బొట్టు పెట్టుకోదు. క్రిస్టియనా? భర్త ఎవరు? ఎంత స్నేహితురాలైనా ఈ కుటుంబంతోటి ఇంత సాన్నిహిత్యం ఆమె భర్తకు చిరాకుగా అనిపించదా? స్కూల్ టైంలో తప్ప దాదాపు పగలంతా ఇక్కడే వుంటుంది. భార్యాభర్తలకు 'కొంత టైం' కావాలని అతనికిగానీ, ఆమెకుగానీ లేదా? లేక వారిద్దరిమధ్యా సఖ్యత లేదా? అదే నిజమైతే ఈ స్వాతంత్ర్యాన్ని అతడెంత మాత్రం సహించి వుండకూడదే! అది మామూలుగా పురుష స్వభావం. లేక అతను పరోవూళ్లో వుద్యోగరీత్యా వున్నాడా?

(గత సంచిక తరువాయి)

దగ్గరగా వెళ్లి ఈ మనోహర వాతావరణంలో కాసేపు మాట్లాడాలనిపించింది. మళ్లీ కావాలని వచ్చాడని మరోలా అనుకోవచ్చని ఆ ప్రయత్నం నుండి బలవంతంగా విరమించుకుని ఇవతలకు వచ్చాడు కుమార్.

15

ఆదివారం సాయంకాలం నాలుగుగంటలు కావస్తోంది. ఏదో పనిమీద అటువైపుగా వెళ్లిన కుమార్, వసుధ మాధవిని చూసి ఆశ్చర్యపోయాడు. అప్పుడు కాంపౌండు గేట్ దగ్గరగా నిలబడి పక్కనే వున్న మల్లెపొదనుండి మొగ్గలు కోస్తోంది మాధవి అప్పుడే చూసిన మాధవి కూడా ఆశ్చర్యపోయి, వెంటనే చిరునవ్వుతో అహ్వానించింది "రండి" అంటూ.

కుమార్ లోపల అడుగు పెడుతూ "ఇది మీ యిల్లని నాకు తెలీదు. ఇటువేపు చాలా సార్లొచ్చాను" అన్నాడు.

"అలాగా?" అని, కుమార్‌కు వరండాలోని కుర్చీ చూపించి. లోపలకువెళ్లి టీతో వచ్చింది మాధవి.

ఏదో అనబోయాడు కుమార్.

"నా స్నేహితురాలికి శ్రమ ఇచ్చావని వసు కోప్పడకుండా నేను చూసుకుంటాను లెండి" అంది మాధవి చిన్నగా నవ్వుతూ.

"మీకు జోతిష్యం తెలుసా?"

"ఏం? అలా అడిగారు?" ఆశ్చర్యంగా చూసింది మాధవి.

"ఏం లేదు నేను అనబోయిన మాట సరిగ్గా అదే" నవ్వాడు కుమార్.

టీ కప్పు అందించి తనూ కూర్చుంటూ అంది మాధవి "జోతిష్యం తెలీదుగానీ మా స్నేహంమీద మీకు దురభిప్రాయం వుందని మాత్రం తెలుసు."

ఇదరూ నవ్వుకున్నారు.

టీ ముగించాక కప్పులు లోపలికి తీసికెళ్లి దారం వుండ తెచ్చుకుని, టీపాయ్ మీద పోసిన మల్లె మొగ్గలు గుచ్చుతూ అంది మాధవి.

"మీ నవల చదివాను, చాలా బావుంది"

"థేంక్స్" సంతోషంగా అన్నాడు కుమార్.

"పాత్రలెంతో సహజంగా పోషించబడ్డాయి. బలహీన మనస్తత్వా లున్న పాత్రలు కూడా బలంగా వున్నాయి కథ కేవలం వున్నతాశయ లూ, అపురూప వ్యక్తిత్వాలూ, హీరో, హీరోయిన్, విలన్ వైపులో కాకుండా మనుషుల్లోని సహజమైన గుణాలతో, బలహీనతలతో వున్న పాత్రలతో నడిపించినందువల్ల శ్రీరాములూ, శిబిచక్రవర్తులూ లేకపోయినా వున్నత ప్రమాణంలో వుంది."


"మీరు చాలా డీప్‌గా స్టడీ చేసినట్లున్నారే!" ఆనందాన్ని అణుచుకుంటూ అన్నాడు కుమార్

కొద్దిగా సిగ్గుపడి, తలవంచుకుని అంది మాధవి "కొన్నింటికి ఆ అవసరం వుండదు పువ్వును నలిపి వాసన చూడక్కర్లేదు. సహజంగానే దాటి పరిమళం మన నాశికా పుటాలను సోకుతుంది"

తన నవల గొప్పతనాన్ని వ్యక్తం చేసేందుకు ఆమె చూపిన ఉపమానం కుమార్ కెంతో అందంగా వున్నదనిపించింది, తన నవలకంటే కూడా.

"మీరు నా నవలకు లేని ఉదాత్తతను ఆపాదిస్తున్నారు" మోహమాటంగా నవ్వుతూ అన్నాడు.

జరిగినకథ 6: గమ్యం తెలియకుండా ప్రయాణిస్తూ రైల్లో తారసిల్లిన మాధవిని తనతోపాటు తీసుకొస్తాడు శ్రీనాధ్. మాధవి, శ్రీనాధ్ భార్య వసంత స్నేహితులు. పెళ్లి కాకుండానే గర్భవతయిన మాధవి వసంత ఇంట్లోనే వుండిపోతుంది. బిడ్డనుకన్న మాధవి కాలక్షేపంకోసం అంటూ పట్టుపట్టి వుద్యోగంలో చేరుతుంది. వేరే ఇల్లు తీసుకుని వెళ్లిపోతుంది మాధవి. వసంత పట్టుదలమీద తన జీవితంలో చీకటిని వదలిపోయిన సంఘటనలను గురించి చెప్పటం ప్రారంభిస్తుంది మాధవి. బి. యి. చదువుతున్న నరేంద్రతో పరిచయమౌతుంది మాధవికి. నరేంద్రకు ప్రేమభిక్ష పెడుతుంది మాధవి. మాధవి నరేంద్రలు రిజిష్టర్ మ్యారేజ్ చేసుకుంటారు. స్నేహితుడి పెళ్లికంటూవెళ్లిన నరేంద్ర జీప్ ప్రమాదంలో మరణిస్తాడు. శ్రీనాధ్ మేనత్తకొడుకు కుమార్ వస్తాడు.



"ఆ అవసరం నాకు వుందంటారా?" చిరునవ్వుతో అడిగింది.

"అఫ్‌కోర్స్..." మాటలు దొరక్క తడబడ్డాడు కుమార్.

అతనిఅవస్త చూసి నవ్వుకుంది మాధవి.

"నేను అతిశయోక్తిగా చెప్పటంలేదు. నిజంగా మీ నవల చాలా గొప్పగా వుంది. మరికొన్నాళ్లు ఇక్కడేవుండి మీకుకావలసిన విషయ సేకరణ చేసుకుని నవల పూర్తి చేయండి" మనస్ఫూర్తిగా అంది మాధవి.

"నా వుద్దేశమూ అదే. అయితే దానికి మీరు కొంచెం సహకరించాలి," రెండో వాక్యం వెనక ముందు లాడుతూ పూర్తి చేశాడు.

ఆశ్చర్యపోతూ అడిగింది మాధవి "నాసహాకారమా!?"

"ఔను మీరు వ్రాసినంతవరకూ చదివి చాలా బాగుందని మీ అభిప్రాయం చెప్పి, చక్కగా ముగించమని చెబుతున్నారు. నానవల ఇంత బాగా వుందని తెలిశాక మిగిలిన భాగం కూడా సాధ్యమైనంత చక్కగా వ్రాయ డానికి కృషి చేయాలనిపిస్తోంది. దానికై నా శక్తివంచన లేకుండా ప్రయత్నం కూడా చేస్తాను. అదే ఈ విషయం నాకు తెలిశ

శాంతితీరం

పోయి వున్నట్లయితే అంతగా శ్రద్ధ వుండక పోయేది ఏదో నామామూలుధోరణిలో వ్రాసు కుంటూ పోయేవాణ్ణి. తగిన ప్రోత్సాహం సాటిలేని సహకారం. అందువల్ల మీరు వ్రాసింది చదువుతూ నిర్మొహమాటంగా మీ అభిప్రాయం చెబితే...''

''నా అభిప్రాయానికి మీరు చాలా విలువ ఇస్తున్నట్టున్నారు. సాహిత్యంలో ఏమాత్రం ప్రవేశం లేని నేను ఏదో తెలిసీ తెలియక చేసిన విమర్శ ప్రకారం మీ వంటి రచయిత రచన సాగిస్తే...'' బిడియపడ్తూ అంది మాధవి.

''విమర్శకు సాహిత్యంలో ప్రవేశం అక్కర్లేదు. రచన పాఠకుల కోసం. పాఠకుల అభిప్రాయమే సద్విమర్శ అవుతుంది. ఎటొచ్చీ మొహమాటానికి పోకుంటే సరి'' నవ్వాడు కుమార్ చివరి వాక్యం అంటూ. మాధవీ నవ్వింది.

'ఇంతకూ మీరు ఎన్నినవలలు వ్రాశారు?' కుతూహలంగా అడిగింది

''నాలుగు నవలలు వ్రాశాను. ఒక నవలకు బహుమతి కూడా వచ్చింది. ఇది ఐదవది. కథలైతే దాదాపు పాతిక దాకా వుంటాయి.


''మీరు కథను ముందుగా తయారు చేసుకుని ప్రారంభిస్తారా? లేక మొదలు పెట్టాక ఆలోచిస్తూ రాస్తారా?''

''రెండు విధాలుగానూ జరుగుతూ వుంటుంది. అయితే రెండవ పద్ధతి చాలా అరుదు. సంఘటనలు కాకపోయినా మొదలూ, తుదీ అనుకోకుండా ఏదోఒకటి ఏమని మొదలు పెడ్తాం? కానీ ఒక్కోసారి ఒకలా అనుకుని రాయటం ప్రారంభించాక మనకు తెలీకుండానే మరోకలా నడిచి పోతుంది. కథంతా నడిచాక దానికి ముందుగా మనం అనుకున్న ముగింపు తగదని పిస్తుంది. మరోలా ముగించవలసివస్తుంది. మరో విచిత్రమేమిటంటే కొన్ని కొన్ని పాత్రలు వ్యక్తిత్వంగల మనుష్యుల్లాగే మన చెప్పు చేతల్లో వుండకుండా తమ ఇష్టం వచ్చినట్లు తమ స్వభావం ప్రకారం నడుస్తాయి. మనం కేవలం అవి నడిచి నట్లల్లా వ్రాసే వాళ్ళుగా మాత్రం మిగిలిపోతాం.''

''చాలా తమాషాగా వుందే!'' చేతిలో కడ్తూ కడ్తూ వున్న పూల మాలతో పాటుగా చేయి చెక్కిట చేర్చి ఆశ్చర్య పోయింది మాధవి.

''ఔను. తమాషాగానే వుంటుంది. నేనొక నవలలో హీరోయిన్‌ను చివరకు చంపివేయాలనుకున్నాను. అయితే ఆమె చాలా ధైర్యం కలది. మంచి వ్యక్తిత్వం కలది. ఎన్నో కష్టాలను మనోనిబ్బరంతో ఎదుర్కొంటూ వస్తుంది. పాపం ఎన్ని కష్టాలని పడ్తుంది? చంపుదామను కున్నాను. ఊహూ! చావనంటూందే!

'నే నెందుకు చావాలి? ఏం తప్పు చేశానని చావాలి? నన్నర్థం చేసుకునే, ఆదరించే యోగ్యత మీకు లేకపోతే మరెవరికీ లేదని భ్రమ పడకండి. మంచీ, మానవతా



భారత దేశంలో అత్యధికంగా అమ్ముడవుతోన్న రికార్డ్ ప్లేయర్‌ని ఒక నూతన దృష్టితో చూడండి



ఇప్పుడు!
రూ. 425 మాత్రమే
ఎక్సైజ్ సుంకము చేర్చి
సిఫారసు చేయబడిన
అత్యధిక వెల. స్థానిక
పన్నులు అదనం.

హెచ్ యమ్ వి ఫియస్టా పాప్యులర్

విశిష్ట రూపం

గట్టిగా, దిట్టంగా, దీర్ఘకాలం మన్నటానికి నిర్మించబడిన హెచ్ యమ్ వి ఫియస్టా పాప్యులర్ ఆకర్షణీయమయిన ద్వివర్ణ క్యాబినెట్‌లో వుండి అందంగా అలకరించబడిన డ్రాయింగ్ రూమ్‌లో ప్రత్యేకంగా కనిపిస్తుంది.

అలంకరించబడిన అస్త్రపెట్టెలో ప్రతి సందర్భం లోనూ బహుమతిగా ఇవ్వడానికి వీలుగానూ లభిస్తోంది.

విశిష్ట విధానం

అంతర్నిర్మితమయిన ఆంప్లిఫైయర్ మీకు అద్భుతమయిన విశిష్టనాదాన్ని అందచేస్తుంది. మూతలో వుంచబడిన శక్తివంతమయిన స్పీకర్ ఉత్తమమయిన రీతిలో వినడానికి మీరు కోరిన భంగిమలో అమర్చుకోవచ్చు. తేలికగా వున్న టోన్ ఆర్మ్ స్టైలస్ రికార్డుల తరుగు నష్టములను అరికట్టుతుంది.

ప్రజాదరణ పొందిన ధర

ఉత్పత్తి పెరుగుదల ధరలు తగ్గడానికి తోడ్పడుతుంది—ఈ లాభం మేము మీకు అందచేస్తాం. ధరలు అంతటా పెరుగుతోన్న కాలంలో, మేము ఎక్కువగా ఉత్పత్తి చేస్తాం, కనుక మీరు తక్కువ చెల్లిస్తారు!

100 YEARS OF RECORDED SOUND 1877 1977

2,00,000 కి పైగా సంతృప్తి పొందిన ఫియస్టా సొంతదారులు!

మీ దగ్గరిలోనున్న హెచ్ యమ్ వి డీలర్ వద్దకు ఈ రోజే వెళ్ళండి.

HMV హిజ్ మాస్టర్స్ వాయిస్
భవిష్యత్తు [illegible]ద్దము

GC 9714

ఇంకా చావని ఈ ప్రపంచంలో నాకు ఈ మాత్రం ఆదరణ లభించకపోదు. అందుకే ప్రపంచాన్ని దాటిపోవటంలేదు; ప్రపంచం లోకే వెళ్తున్నాను. శలవ్, అని హీరో ముఖాన్నే అనేసి వెళ్లిపోతుంది'' 'చూశారా ఎంత అన్యాయం !' అన్నట్లుగా ముఖం పెట్టి అన్నాడు కుమార్.

''చిత్రంగా వుంది !'' నవ్వింది మాధవి.

''ఇదెంత ! ఈరచన వుంది చూశారూ? ఇందులో పాఠకులు కనీసం వూహించనైనా వూహించలేని విచిత్రాలు జరుగుతూ వుంటాయి. ఒక్కోసారి ఈ కథలూ, పాత్రలూ రచయితల్నే ముక్కు మూసి మూడు చెరువుల నీళ్లు తాగించేస్తూ వుంటాయి. ఉదాహరణకు చూడండి. ఒక కథ మొదలు పెట్టాననుకోండి. కొంత దూరం వచ్చాక ఆగిపోతుంది. కథ తెలుసు; ముగింపు తెలుసు. అయినా బండి కదలదు. ఎన్ని ప్రయత్నాలు చేసినా వృథా అవుతుంది. మన అసహాయత మీద మనకే జాలి వేస్తుంది; ఏడుపొస్తుంది మరొకటి. ఒక్కోకథ మొదలు పెట్టాక వూపిరి సలప నివ్వదు. మనసులోంచీ, కలంలోంచీ ఒక్కటే ధార. కూచోనివ్వకా, నిలబడ నివ్వకా, అన్నం నీళ్లు కూడా తీసుకోనివ్వకా పూర్తిచేసేదాకా, పరుగులు తీయిస్తుంది. మరోకష్టం వుంది. అదే పేరు పెట్టడం. ఏ పేరూ నచ్చదు. ఏ పేరు తగినట్లనిపించదు. ప్రపంచంలో మన కథకు సరిపోయిన పేరు లేనే లేదనిపిస్తుంది. మరో

శాంతితీరం

ప్రపంచానికి వెళ్లి కనిపెట్టుకు రావాలనిపిస్తుంది. ఒక్కోసారి దానికోసం— అబ్బో— తల బద్దలు కొట్టుకోవలసి వస్తుంది.గొప్ప గొప్ప రచయితలంతా ఈ పేర్లకోసం ఎన్ని అగచాట్లు పడ్డారో తెలిస్తే మీరు నవ్వలేక చస్తారు''

మాధవి గలగల నవ్వింది.

''మీకు ఓపిక వుంటే మరో విషయం చెప్తాను.''

''చెప్పండి'' నవ్వుతూనే అంది మాధవి.

''ఒక్కోసారి మాంచి పేరు తడుతుంది. దాని కోసమే కథలల్లుతుంటారు రచయితలు. ఎందుకంటే ఆపేరును ఒదులుకోలేక. ఒకసారి నాకోపేరు తోచింది. అఫ్‌కోర్స్ అదేంటో మీకూ చెప్పననుకోండీ, దానికోసం కథ వ్రాయాలనుకున్నాను. చాలా రోజులు ఆలోచించాను చాలా ప్రదేశాలు తిరిగాను. అబ్బే! దానికి తగిన కథ దొరకనే లేదు. తిక్కరేగి అమ్మకుందామనుకున్నాను గానీ కొనేవాళ్లే దొరకలేదు''

నోటికి కొంగు అడ్డం పెట్టుకుని నవ్వ సాగింది మాధవి. అప్పటికామె మాల గుచ్చటం ముగించింది.

''కథలకు తగిన పేర్లు దొరుకుతాయేమోగానీ పేర్లకు తగిన కథలు మాత్రం చచ్చినా దొరకవు. అదే పిటీ!'' పెదిమలు జాలిగా విరిచాడు కుమార్

''పాఠకులకు మానసిక వికాసాన్నీ, వినోదాన్నీ విజ్ఞానాన్నీ పంచిపెట్టే మీ రచయితలు అందుకై ఇన్ని ఇడుములు పడుతున్నారని తెలిస్తే పాఠకులు మీ ఎడ మరింత కృతజ్ఞులై వుంటారు'' అంది మాధవి నవ్వు ఆపేసి.

''ఏం లాభం? వాళ్లకు తెలీదే! పోనీలెండీ, మీకు తెలిసింది కాబట్టి ఆబాధ్యత మీ మీద వేసుకోండి'' అన్నాడు కుమార్.

''తప్పకుండా''

''మీ సమయం చాలా వృథా చేసినట్లున్నాను. ఇక వెళ్తాను'' అన్నాడు నొచ్చుకుంటూన్నట్లుగా.

''అదేం లేదు. నిజంగా ఈ సాయంకాలం చక్కగా గడిచిపోయింది.''

''నాకు మరీను. ఎందుకంటే రచయితలకు సాహిత్య చర్చలో లభించినంత తృప్తి మరెందులోనూ లభించదు ఎవరి పిచ్చి వాళ్లకానందం'' నవ్వాడు కుమార్.

మాధవి కూడా నవ్వి ''నేను రావటం కాస్త ఆలస్య మౌతుందేమో.ఈ మల్లె మొగ్గల మాల కాస్త వస[illegible] కిస్తారా? పొడుగు మొగ్గలంటే గర్భిణీస్త్రీలు చాలా ఇష్టపడ్తారు''అంది మాల ఆకులోచుడుతూ.


''అదేం! అన్నీ ఇస్తున్నారే! మీరుంచుకోరా?'' ఆశ్చర్యపోతూ అడిగాడు


ఒక్క క్షణం స్థాణువులా నిలబడిపోయింది మాధవి. మల్లెమాల చుట్టిన ఆకు చుట్టూ ఆమె చేయి అలాగే బిగుసుకుపోయింది. మరుక్షణం చంచలించే కళ్లతో, తడబడే అడుగులతో గబగబా లోపలికి వెళ్లిపోయింది,

కుమార్ తెల్లబోయాడు. తానిప్పుడేమంత కానిమాటన్నాడు? ఇంతసేపూ మాట్లాడిన చనువుతో ఆమె వసంతకు తనతో పూలు పంపగా లేనిది 'మీ రుంచుకోరా?' అని తనంటే తప్పు వచ్చిందా? లోపలికి వెళ్లి సంగతేమిటో కనుక్కుందామని అరక్షణం అనిపించింది. అంతలోనే మనసు మార్చుకుని వరండా మెట్లు దిగి బరువుగా అడుగులు వేస్తూ ఇంటి ముఖం పట్టాడు.

ఆ రాత్రి వరకూ కూడా మాధవి కోసం చూసి ఆమె రానందువల్ల లక్ష్మితో బాబును పంపివేసింది వసంత వాణ్ణి ఉదయం లక్ష్మి వెళ్లి తెచ్చివుండింది.

(36 వ పేజీ చూడండి)




చేసిన పరీక్షల వలన తేలింది...
రుచికీ,
విటమిన్లకూ, పుష్టికీ
బిస్కట్ అంటేనే ఇది
బ్రిటానియా
గ్లూకోజ్-డి
బ్రిటానియా గ్లూకోజ్-డి బిస్కట్లతో పాటు మరో ప్రముఖ బ్రాండ్ గ్లూకోజ్ బిస్కట్లను పోల్చి చూసేందుకు చేసిన పరీక్షల వలన తేలిందేమిటంటే: విటమిన్లు మరియు మొత్తం మీద పుష్టినిచ్చే పదార్థాలు గ్లూకోజ్-డిలో ఎక్కువగా ఉన్నాయని. అంతేగాక రుచికోసం, తియ్యదనం కోసం, కరకరలాడే తనానికి దీనివి కావాలంటారని. శక్తినిచ్చే విషయంలో, గ్లూకోజ్ కన్న గ్లూకోజ్ డి 20% ఎక్కువ శక్తినిస్తుంది!
బ్రిటానియా గ్లూకోజ్-డి-తియ్యటి రుచితో కూడిన శక్తి!
అందుకే మరి ఏ ఇతర గ్లూకోజ్ బిస్కట్ కన్న బ్రిటానియా గ్లూకోజ్-డి అంటేనే ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారు.
బ్రిటానియా బ్రిటానియా బిస్కట్లు అత్యుత్తమమైనవి
BRITANNIA
Glucose
BRITANNIA
Glucose-D
ఇప్పుడు ఆకర్షణీయమైన కొత్త ప్యాక్‌లో
లింటాస్-83C GL-10-140TL

సీరియల్

రాగబంధం

యార్లగడ్డ సరోజినీదేవి

(గత సంచిక తరువాయి)

"**సం**స్కరణ" అంటూ బైట కబుర్లు చెప్పే వీళ్ళ స్వంత విషయాలలో ఎందుకింత మూర్ఖంగా వుంటారో అర్థం కాలేదు జానకికి ఇంట్లో జరగటానికి వీలులేదన్న భర్తకి పార్వతి పెళ్ళి వీధిలోనే జరిపించి తగు గుణపాఠం చెప్పాలనుకుంది అదీగాక మామగారు అంగీకరించారు అది చాలు! తను ముందడుగు వేయటానికి! ఏదో ఒక విధంగా పార్వతిని ఒకింటిదాన్ని చెయ్యటమే తన కర్తవ్యం! అని ఆలోచించి ఒక దృఢ నిశ్చయానికి వచ్చిన జానకి సుబ్బయ్య మాష్టారుతో ఎవరూ లేనప్పుడు అన్ని విషయాలు పార్వతి గురించి మాట్లాడింది

"నీ మంచి మనసు నీ కెప్పుడూ అపజయం కలిగించదమ్మా!" అన్నాడు సుబ్బయ్య మాష్టారు అంతా విని

"ఏమోనండీ? అంతో యింతో బంధుత్వం వుండబట్టి నన్ను అర్థం చేసుకోగలిగారు మీ ఉద్యమాలన్నీ కళ్ళతో చూడకపోయినా విని వున్నానుకాబట్టి మీ సహాయం అర్థించాను పార్వతి నా ఆడబిడ్డ కాదు బాబాయ్! తోడబుట్టిన దానితో సమానమని భావించాను ఆమె ఎప్పుడూ నవ్వుతూ అన్నిటా తానయి తిరుగుతుంటే చూసేందుకు రెండు కళ్ళూ చాలవనిపించేటట్టుగా చెయ్యాలన్న దృఢ నిశ్చయానికి వచ్చాను నా కంటే మహా అయితే నాలుగైదు సంవత్సరాలు చిన్నది అలాంటి పార్వతి ముందు తల దువ్వుకుని పువ్వులు పెట్టుకోవాలన్నా, మంచి చీర కట్టుకుని పేరంటానికి వెళ్ళాలన్నా నాకెంతో బాధగా వుంటోందండీ? తప్పని పరిస్థితి అయి వెళ్తే నేనెంతో తప్పు చేసినట్టు బాధ కలుగుతోంది క్రమేపీ పార్వతి గురించి అన్నీ మానుకున్నాను అలా చెయ్యటం నా ధర్మం కూడాను!" అంది జానకి ఆవేదనగా!

"అమ్మా! జానకీ! చిన్నదానివయినా అనుభవంతో కూడిన చక్కని మాట చెప్పావు ఎంతయినా నువ్వు స్త్రీవి తోటి స్త్రీ బాధను మనసున్న మనిషి మాత్రమే అర్థం చేసుకోగలదు ఆ మంచి మనసు నీకుండబట్టే పార్వతి విషయంలో నువ్వింత బాధపడుతున్నావు నా స్నేహితుని కొడుకు! చిన్నప్పుడే తల్లీ తండ్రీ చనిపోతే వారాలు చేసుకుని స్కూల్ఫైనల్ వరకూ చదువుకున్నాడు ఇప్పుడు బట్టలకొట్లో గుమాస్తాగ ఉద్యోగం చేసుకుంటున్నాడు బుద్ధిమంతుడు! అతని మనస్తత్వం నాకు బాగా తెలుసు!"

"అందానికి బాగుంటాడా?" ఆత్రుతగా అడిగింది జానకి

"ఛాయ తక్కువ అయినా విగ్రహం మాత్రం ఆరు అడుగులు! నే చెప్పితే కాదనలేడు!"

"అలాంటి కుర్రవాడు వితంతువుని చేసుకుంటాడా??"

"నే చెప్పితే కాదనలేడని చెప్పాగ అమ్మా! బస్తీకి వెళ్ళినప్పుడు అతనితో అన్ని విషయాలూ మాట్లాడి ఒప్పించి మరీ వస్తాను పార్వతి కష్టానికి సుఖానికి నాదీ భారం ఇంక నిర్ణయించుకోవలసింది నువ్వు?"

"మీరు బాగా ఆలోచించారా బాబాయ్?" సందేహంగా అడిగింది

"అమ్మా జానకీ! యిన్నేళ్ళనుంచి నన్ను చూస్తున్నావు ఒక్క మాట పొరపాటు వచ్చిందా? అదృష్టం బాగుండి స్వంతంగా చిన్న వ్యాపారం ఏదయినా పెట్టుకుంటే అదే వృద్ధిలోకి వస్తే వాళ్ళంత అదృష్టవంతులు లేరని అనుకుంటాం నువ్వు పార్వతికి మరలా వివాహం చెయ్యాలని చెప్పినప్పుడు సరిగ్గా నా శిష్యుడే గుర్తుకు వచ్చాడు రామనాథాన్ని చూస్తే నువ్వలా అనుకోవు!

జరిగిన కథ-2 ముప్ఫయ్యేళ్ళ తర్వాత పుట్టింట కెళ్ళిన పార్వతమ్మ వదిన జానకి చనిపోవటంతో చిన్ననాడే తండ్రిని, ఇప్పుడు తల్లిని కోల్పోయిన విజయని తనతో తీసుకు వస్తుంది తన ఈ ఉన్నత స్థితికి కారణం భార్య పార్వతమ్మే నని రామనాథం నమ్మకం పార్వతమ్మ పెద్దకొడుకు భాస్కరం అతని భార్యసుందరి సుందరికి నల్గురితో కలసిమెలసి తిరగటం గిట్టదు చిన్నకొడుకు శ్రీనివాస్కి దుడుకు తనం ఎక్కువ పాతికేళ్ళ క్రితం ఎరంధామయ్యగారి కొడుకులు జగన్నాథం, గోపాలంల భార్యలు సుభద్ర, జానకిలు కాపురానికి వెళ్ళకుండానే వైధవ్యం పొందిన ఆడబిడ్డ పార్వతికి వివాహం చేయటానికి మామగారి అనుమతి తీసుకుంటుంది జానకి

ఉభయులకు మంచి జరగాలని మాత్రం కోరుకుంటాను!"

"ఈ ఇంటిలో పార్వతికి వివాహం చెయ్యటం యిష్టంలేదు అందరినీ అడిగిచూశాను ససేమిరా అన్నారు మానసికంగా పార్వతి పడే బాధ చూడలేక, తండ్రిలాంటి మీ అండ చూసుకుని యింత పనికి సాహసిస్తున్నాను ఒక తప్పు చేసేటప్పుడు దానికి ప్రతిఫలం కూడా ఆశించాలిగా బాబాయ్! ఈ విషయం మీకూ నాకూ తప్పితే యింకెవ్వరికీ తెలియకూడదు ఎట్టి పరిస్థితిలోనూ!"

"ఎంత మాట తల్లీ?"

"నేను అతన్ని చూడాలి! నాకు నచ్చితే ముఖ్యమయిన విషయాలు మాట్లాడాలి! అందుకు మీకూ అతనికి అభ్యంతరం వుండదనుకుంటాను!"

"తప్పకుండానమ్మా! ఉత్తరం వివరంగా రాస్తాను నేను వ్రాసిన విషయ లన్నింటికి అంగీకరించితే నా యింటికి వస్తాడు లేదా రాడు! వస్తే మాత్రం ట్యూషన్ చెప్పటానికి ఎలాగూ మీ యింటికి రావాలి! రామనాథాన్ని వెంటబెట్టుకుని వచ్చి నీకు చూపించుతాను ఎవరయినా అడిగితే మా బంధువుల కుర్రవాడని చెప్తాను ఐనా, విధాత నొసట వ్రాసిన వ్రాతను ఎవరూ తప్పించలేరు పార్వతమ్మ నొసట రెండవ వివాహమని వ్రాసివున్నది అందుకే మీకీ బుద్ధి పుట్టించాడు ఆ సర్వేశ్వరుడు ఆ వచ్చే నింద ఒక్క పార్వతి కే వస్తుంది అదయినా యెంతకాలమని చెప్పుకుంటారు? ఒకటి రెండు నెలలు కొత్త! మూడవ నెలకి అంతా పాతబడి పోతుంది పార్వతికి నూరేళ్ళపంట మిగులుతుంగి అది చాలదా?"

జానకి జవాబు యివ్వాలనుకుంటుండగా వాకిట్లోకి రాబోతున్న సుభద్రని చూసి ఏమీ ఎరుగనట్లుగా మాట మార్చి-

"మీకింత జ్వరం వచ్చి కూడా రాకపోతేనేమి బాబాయ్! మేమేమీ అనుకునేవాళ్ళం కాదని నీకూ తెలుసుగా?" అంది

"అవుననుకోమ్మా! ఓ మాట చెప్పివెళ్ళటం మంచిదికదా అనిపించింది మరి వెళ్ళిరమ్మంటావా సుభద్రమ్మతల్లీ?" అనడిగాడు మూలుగుతూ

'మా చెల్లెలు చెప్తోందిగా! వెళ్ళండి! ఈ విషయాల్లో నాకెలాంటి బాధ్యతాలేదు చదువులో చదువులో అని జానకి పట్టుపట్టబట్టే ఈ నాలుగు అక్షరాలయినా అబ్బుతున్నాయి రేపటినుంచి వచ్చి పాఠాలు చెప్పండి!" అంటూ లోపలికి వెళ్ళిపోయింది సుభద్ర,

బ్రతుకుజీవుడా? అనుకున్నాడు సుబ్బయ్య మాష్టారు గుండెలమీద చేతులుంచుకుంది జానకి

"రేపు వస్తానని" చెప్పి వెళ్ళిపోయాడు సుబ్బయ్య మాష్టారు

లోపలికి వచ్చి మంచం వాల్చుకుని పడుకున్న జానకి మనసు సుబ్బయ్య మాష్టారితో పార్వతి విషయాలు సాకల్యంగా చర్చించిన అనంతరం తేలికపడింది తన ప్రయత్నం కత్తి మీద సాములాంటిదని జానకికు తెలిసే ముందడుగు వేస్తున్నదంటే పార్వతియందు జానకికి వున్న

ప్రేమాభిమానాలే అందుకు కారణం పార్వతికి ఏమేమి ఇవ్వాల? ఏవిధంగా చేస్తే ఈ యింటి నుంచి బైటపడుతుంది? యింతకీ కుర్రవాడు బాగుంటాడా? బాగోకపోతే మాత్రం పార్వతిని యివ్వకూడదు? నుదుట కుంకుమ లేకపోయింది గాని విదిమి దీపం పెట్టుకోవచ్చును కుర్రవానికి ఆస్తి లేకపోయినా పార్వతికి వున్నదే చాలు! అదృష్టంవుంటే వాళ్లే బాగుపడతారు నిరంతరం యిలాంటి ఆలోచనలతోనే జానకి కళ్లముందు మరో రెండు వారాలు గడిచిపోయాయి

ఎప్పుడూ దిగులుగా యెంతో పోగొట్టుకున్నట్టుగా చీకటి గదిలో కూర్చోవటం అలవాటు చేసుకున్న పార్వతని ఆమాటా ఈమాటా చెప్పి లేని పనిని పురమాయించి నట్టింట తిరిగేటట్టు చేస్తున్నది జానకి కారణం లేకపోయినా ఏదో ఒకటి చెప్పి నవ్వించటం, బావగారి పిల్లలకు సుబ్బయ్య మాష్టారు రానిరోజున పాఠాలు చెప్పమనటం, అప్పుడప్పుడు ద్వితీయ వివాహం గురించి పార్వతి దగ్గిర యెవరూ వినకుండా చర్చించటం జానకి వంతు అయింది

పొలంపనులు లేకపోతే జగన్నాథం మధ్యాహ్నంవేళ అరుగుమీదనే పడుకోవటంవల్ల బైటికి తొంగిచూసే అవకాశం జానక్కి లేకపోతోంది సుబ్బయ్య మాష్టారుతో మాట్లాడి దాదాపు మూడువారాలు కూడా దాటుతోంది తిరిగి ఏ సంగతీ చెప్పనేలేదు! నాలుగురోజుల నుంచి ప్రయివేటు చెప్పేందుకు మాష్టారు రావటంలేదని పిల్లలు చెప్పటంతో మరికొంత బాధనిపించింది

''బాబాయ్ చెప్పినవన్నీ అబద్ధాలేమో?'' అనుకోసాగింది

అలా అనుకొనుటకు జానకి మనసు అంగీకరించటంలేదు తనకు తెలిసిన బాబాయ్ తనను మాటలతోనే మభ్యపెడటానికి తానేమీ కానిపని చెయ్యలేదుకదా? తనకు తెలిసిన దేశభక్తుడు గొప్ప జ్ఞాని! రాజకీయాల్లో నిస్వార్థ సేవకుడుగా పేరుపొందినవాడు! అలాంటి సుబ్బయ్య మాష్టారిని అంత తేలికగా అంచనా వేసుకోలేకపోయింది పార్వతికి జీవితంమీద యెన్నో ఆశలు కల్పించింది తనవన్నీ వట్టిమాటలేనని అనుకుంటుందేమో? పార్వతిని రామనాథం చేసుకుంటే? అలా కావటానికి భగవదనుగ్రహంవల్లనే ననుకోవటమేకాదు, అతని



రుణం తీర్చుకునేందుకు తన కున్నదంతా యిచ్చి ఆతని రుణం తీర్చుకుంటుంది

ప్రయివేటు చెప్పేందుకి మాష్టారి కోసం ఆ కిటికీలోనుంచి ఈ కిటికీలోనుంచి బైటికి తొంగిచూసేది జానకి కాలుగాలిన పిల్లిలా అటు యిటు తిరుగుతుంటే పార్వతికి యెంతో బాధగా వుండేది

"అయినప్పటికే అవుతుందిలే వదినా? నువ్వు బాధపడకు?"

అని చెప్పాలనిపించేది పార్వతికి తానలా చెప్పితే జానకి బాధపడుతుందేమో? ఒకరిని చూసి మరొకరు తప్పుకోవడం సాగించారు

మానసికంగా జానకి యెంతో బాధపడుతున్న సమయంలో —

"అమ్మా జానకీ? దాహం ఇవ్వమ్మా!"

అన్న సుబ్బయ్య మాష్టారి పిలుపు వినపడగానే పోతున్న ప్రాణం లేచివచ్చినట్లయి ఒక్కవుదుటున ముందు వరండాలోకి వెళ్లింది మాష్టారి ప్రక్కన కూర్చునివున్న పాతిక సంవత్సరాల కుర్రవాడిని చూడగానే చప్పున పోల్చుకుంది జానకి అంతులేని సంతోషం కలిగింది మనసులోనే మాష్టారుకి నమస్కరించింది

"దాహం ఇవ్వమ్మా జానకీ?" నిశ్చేష్టురాలై నిలబడిపోయిన జానకిని ఉద్దేశించి అడిగాడు సుబ్బయ్య మాష్టారు

"లోపలికి వెళ్లి పంపిస్తాను బాబాయ్!"

అంటూ తొందరగా లోపలికి వచ్చింది రెండు గ్లాసులనిండా మజ్జిగ కలిపి బావగారు ధర్మా ఇంట్లో లేరని నిర్ధారణ చేసుకుని పార్వతి కిచ్చింది తీసుకెళ్లి మాష్టారుకి ఇచ్చిరమ్మనమని!

"మరి రెండవగ్లాసు ఎవరికి వదినా?" అర్థంకాక అడిగింది పార్వతి

"మాష్టారి తాలూకా కుర్రవాడు వచ్చాడు అతనికికూడా యివ్వు!"

పార్వతి యింకేమీ మాట్లాడకుండా రెండు గ్లాసులూ తీసుకెళ్లి చెరొక గ్లాసు యిచ్చి తిరిగి వస్తూ వెనక్కి తిరిగి ఆ కుర్రవాడిని పరిశీలనగా చూసి లోపలికి వచ్చేసింది

అది గ్రహించిన మాష్టారి పెదవులమీద

రాగబంధం

చిరునవ్వు వెలిగింది లోపలికి వచ్చిన పార్వతి గుండెలమీద చేతులుంచుకుని ఆలోచించసాగింది

ఎంత మాష్టారి చుట్టమయితే మాత్రం? మనిషినలా కొరికేసేలా చూస్తాడేమిటి? అనుకుంది

గ్లాసులు తీసుకెళ్లేందుకు జానకి వచ్చి మాష్టారు యిన్ని రోజుల నుంచీ రానందుకు కారణం అడిగి లోపలికి వచ్చేసింది ఇంక ఆ రాత్రి నిద్ర పట్టలేదు జానకికి రామనాథం జానకికి ఎంతగానో నచ్చాడు సన్నగా కళ్లల్లో ఊపిరి వున్నట్టున్నాడుగాని మనిషి మరీ పొడుగు! మరీ ఛాయ తక్కువ! పార్వతిది పసిమి ఛాయ! ఆ అబ్బాయేమో రంగు చాలా తక్కువ! కాకి ముక్కుకి దొండపండు సామెతలాగా కాదుకదా తన ప్రయత్నం? సరయిన పోషణ లేక అలా వున్నాడుగాని వళ్లు రావటం తొందరగానే వస్తుందని సరిపెట్టుకుని పార్వతిని యివ్వటానికే నిశ్చయించుకుంది చివరికి అయినా పార్వతిని అడిగిచూస్తే బాగుంటుందని ఆ రాత్రి పార్వతి గదిలోకి పుస్తకాల కోసమని వెళ్లిన జానకి పుస్తకాలు వెతుక్కుంటూనే కావాలని మంచంమీద కూర్చుంది

"మాష్టారితో వచ్చిన అబ్బాయి ఎలా వున్నాడు పార్వతీ?" అనడిగింది

"మనిషిలాగానే వున్నాడుగా వదినా?"

అంటూ నవ్వింది పార్వతి

"ఆ సంగతి నాకు తెలుసుగాని రంగు సంగతి! నీ కిష్టమయితేనే సుమా!"

"ఓ! అదా! మనసుండాలిగాని రంగులో ఏమున్నది వదినా?"

"అంటే?"

"వదినా! నా గురించి నువ్వెంత బాధపడుతున్నావో అర్థం చేసుకోలేని అవివేకిని మాత్రం కాదు వదినా! నా ఎండిన బ్రతుకు చిగర్చటానికి మనసు చాలు వదినా!" తల వంచుకుని జవాబిచ్చింది

"అయితే యింకేం? ఇక నేను రంగంలోకి దిగుతాను నీ అదృష్టం కావచ్చు! దురదృష్టం

కావచ్చు నా ఈ ప్రయత్నం దేనికయినా ఓర్చుకో గల సహనశక్తిని అలవర్చుకోవటం స్త్రీగా నీ బాధ్యత!"

"అదంతా నువ్వు నేర్పినదేగా వదినా!"

"అయితే నేను చెప్పినట్టల్లా వినాలి అదేమిటని అడగకూడదు నిన్ను ఈ నరకం నుంచి తప్పించాలన్నదే నా కోరిక పట్టుదల! ఛాందాసన భావాలను మనం ఎదుర్కొంటేనేగాని మనతోపాటు మన పిల్లలుకూడా వాళ్ల తరంలో ఎదుర్కొనేందుకు మార్గదర్శకం కాగలగాలి! దేనికయినా అభ్యుదయ నిరోధకులం ఎప్పటికీ కాకూడదు ఈ యింటినుంచి నువ్వు బైటికి అడుగు పెట్టిన రోజునే, ఈ పుట్టింటికీ నీకూ శాశ్వత బంధం తెగిపోయినట్టుగానే భావించుకుని తెలివిగా నీ సంసారం దిద్దుకో! ముందుచూపు వుంటే అభివృద్ధిలోకి రాగలగటం అంత పెద్ద సమస్యకాదు! ప్రతీ విషయంలో దూరంగా ఆలోచించే ఒక నిర్ణయానికి రావటం మంచిది భార్యాభర్తలమధ్య రహస్యాలనేవి వుండకూడదు ఎంత కఠిన సమస్య అయినా పరస్పరం చర్చించుకోవటం భవిష్యత్తుకు పరమసోపానం కాగలదు!"

"అలాగే వదినా!" తల వంచుకునే జవాబిచ్చింది పార్వతి

ఇంకేమీ చెప్పవలసినదేమీ లేదన్నట్టుగా తనకి కావలసిన పుస్తకాలు తీసుకుని బైటికి వచ్చేసింది


ఆ మరురోజు సాయంత్రం గుడికని చెప్పి వెళ్లిన జానకి చీకటిపడేవరకూ గుడి దగ్గరే వుండి దగ్గరలోనే వున్న మాష్టారు యింటికి యెవరూ చూడకుండా వెళ్లింది లుంగీ బనీనుతో వున్న రామనాథం జానకిని చూస్తూనే నమస్కరించి లోపలికి వెళ్లి షర్టు వేసుకుని వచ్చాడు సుబ్బయ్య మాష్టారు జానకిని చూస్తూనే ఆశ్చర్యపోయాడు తొందరగా వెళ్లి బైటి తలుపువేసి వచ్చాడు తనింటికి రావటానికి జానకి యెంత ధైర్యం చేసింది? పల్లెటూరిలో ఆడవాళ్లు మరొక ఇంటికి వెళ్లారని తెలిస్తేనేచాలు! "ఎందుకు వెళ్లారు?" అనేది తెలుసుకునేవరకూ వదిలిపెట్టరు

మాష్టారు పడుతున్న కంగారుని అర్థంచేసుకున్న జానకి చిన్నగా నవ్వుతూ "మీ ఇంటికి నా రాక యెవరూ చూడకుండానే జాగ్రత్తపడ్డానులెండి నేనిప్పుడు యెందుకు వచ్చానా? అన్న ఆశ్చర్యం కలుగవచ్చు! నేను రామనాథంగారిని కొన్ని ముఖ్యమయిన విషయాలు అడగాలని వచ్చాను వారి నుంచి మనస్ఫూర్తి అయిన హామీ లభించితేనేగాని పార్వతిని గడప దాటించలేను!"

"నీ ఆశయం మంచిదేనమ్మా! తప్పకుండా అడుగు! రామనాథం నీకు పరాయివాడు కాదు! నీ సంశయాలన్నీ నాముందే అడిగి నివారించుకోవటం మంచిదే తల్లీ!" మాష్టారు జానకి తెలివికి చొరవకి ఆశ్చర్యపోతూ అన్నాడు

"చూడు బాబూ!"

జానకి తనని ఉద్దేశించే పిలిచిందని



ఇదిగో...సరసమైన ధరలో
ఓ సాటిలేని షాంపూ
మిస్టీ

మీ జుట్టు ఏ రకానికి చెందినది? ఏ రకమైతేనేంలెండి ఆ జుట్టుకు తగిన ఓ షాంపూని మిస్టీ అందజేస్తుంది

మిస్టీ బ్యూటీ షాంపూ మామూలుగా ఉండే జుట్టు కోసం అది జుట్టును ఆమూలాగ్రంగా శుభ్రపరుస్తుంది ఆ జుట్టుకున్న తళతళలాడే అసలైన అందాన్ని తీర్చి దిద్దుతుంది

మిస్టీ లెమన్ షాంపూ నూనె ఓడే జుట్టుకోసం. అది మీ జుట్టుకు సజీవాకృతిని తెస్తుంది. ఆ జుట్టు పరిమళం చిందిస్తూ నవనవలాడేలా చేస్తుంది.

మిస్టీ హెర్బల్ షాంపూ పొడిగా ఉండే జుట్టు కోసం మీ జుట్టుకు కావలసిన సహజమైన మూలపదార్థాలన్నీ గలది మీ జుట్టును మెత్తగా, మృదువుగా, దువ్వుకునేందుకు బలే వీలుగా రూపొందిస్తుంది.

ఇదంతా అదే సరసమైన ధరలో బాగా ఖరీదైన షాంపూ కూడా ఇంతకన్న మేలుగా ఏంపనిచెయ్యదు





1904వ సంవత్సరంనుండి నాణ్యమైన ఉత్పాదనలను తయారుచేస్తున్న బోస్కో యొక్క ఉత్పాదన.

CHAITRA-BSF 1 TEL

చిలకబొట్టు

డా. దాశరథి

[ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవి]

బుజాన చిలకబొమ్మ పచ్చబొట్టును
పొడవమని వచ్చాడొకతను
సోని చెబుతున్నవాడు
సూది తగలగానే గొల్లుమన్నాడు
తోక నుంచి మొదలుపెట్టాలన్నాను
తోక లేకుంటే చిలకకు తొందరేమిటన్నాడు
ముక్కుతో మొదలుపెడతానన్నాను
ముక్కు లేకుంటే మునిగిపోయిందేమిటన్నాడు
ముక్కూ, తోకా లేని చిలక
ఎక్కడుంటుంది గనక!
బాధ ఓర్వలేనివాడు
ప్రపంచాన పనికిరాడు
కాంతిలో బతకదలచినవాడు
ధ్వాంతజీవితాన్ని తగలేస్తాడు

(రూమీకి సలాములతో)

రాగబంధం

రామనాథం గ్రహించి జానకి దగ్గిరగా వచ్చి నిలబడ్డాడు అడగమన్నట్లుగా!

"ఆడబిడ్డ బరువు వదిలించుకోవాలని ఈ పెళ్ళి చేస్తున్నానని మాత్రం అనుకోవద్దు! జీవితాంతం బ్రతకటానికి ఆమెకి కావలసినంత స్థిరాస్తి వున్నది. ముక్కుపచ్చలారని వయస్సులో జరగరాని ఘోరం జరిగిపోయింది. నాకు కావలసినదల్లా పార్వతి సుఖంగా కాపురం చేసుకోవటం! నలుగురి పిల్లలకు తల్లి కావటం, మీకు ఒక స్థాయి ఏర్పడేవరకూ నా శాయశక్తులా నేను సహాయపడగలను మాష్టారి ద్వారా! తెగించి వచ్చిందని పార్వతిని ఏ విషయంలోనూ తేలికగా చూడకు! మా అత్తవారి కుటుంబం తరతరాల నుంచీ పరువు మర్యాదలు గల కుటుంబం! ఏమాత్రం ఎగుడుదిగుడు వ్యవహారం అయినా పరిణామాలు అతి దారుణంగా యెదురవుతాయని మాత్రం మర్చిపోవద్దు!"

"మీరలాంటి సందేహాలు; భయాలు పెట్టుకోకండి! దేవతలా పూజించలేకపోయినా భార్యగా ఆదరించి ప్రేమించగలను! మాష్టారి దయవల్ల మనిషినయ్యాను అక్కగారూ! అందుకు సాక్షులు వేరే యెవరూ అవసరంలేదు! మీరూ నేనూ మాష్టారు చాలు! మాష్టారి బోధలే నన్నీ పనికి ప్రోత్సహించాయి వారి కున్నంత అనుభవం లేకపోయినా వారి అడుగుజాడల్లో నడుస్తున్న వాడిని!" వినయంగా జవాబు ఇచ్చాడు రామనాథం.

"అంత మనస్ఫూర్తిగా హామీ యిచ్చావు బాబూ! నాకదే చాలు! నలుగురిలో కన్యాదానం చెయ్యగల అదృష్టం నాకే లేదు. వీలుంటే రేపు రాత్రికి వచ్చి మిగలా విషయాలు మాట్లాడుతాను. పార్వతి మెడలో మూడుముళ్ళూ నా కళ్ళముందే పడాలని నా కోరిక దానికి ఉపాయం ఆలోచించుతాను. రేపు ఇదే వేళకి వస్తాను. ఇప్పటికే చాలా ఆలస్యమయింది!" అని మాష్టారి వైపుకి తన చూపులు తిప్పి — "వస్తాను మాష్టారు!"

అని చెప్పి పూలసజ్జను తీసుకుని ఏమిటిచెంగుని మెడచుట్టూ తిప్పివేసుకుని తలుపులు తీసుకుని బైటికి వెళ్ళిపోయింది జానకి.

"జానికమ్మ అంటే మహా దొడ్డయిల్లాలు ఆమె తలుచుకున్నదంటేచాలు! అదెంత క్లిష్ట సమస్యనయినా యిట్టే పరిష్కరించివేస్తుంది పసిప్రాయంలో వైధవ్యం పార్వతికి లభించిననాటి నుంచీ ఆలోచించుతూనేవున్నది ఆడబిడ్డ భవిష్యత్తు గురించి! అలా ఆలోచించేవాళ్ళు యెంతమంది వదినలు వుంటారు రామనాథం?" అనడిగాడు మాష్టారు.

"ఆలోచించే వదినలు వున్నా ఆచరణలో పెట్టగలిగే వాళ్ళుంటారా మాష్టారూ? జానకిగారిని చూస్తే యెంతో పూజ్యభావం, అంతకుమించి మరెంతో ఆత్మీయతానురాగం కలుగుతోంది!" అన్నాడు.

"పార్వతిని అతి జాగ్రత్తగాను; ఆమె మనసు నొప్పించకుండా అతి జాగ్రత్తగా చూసుకో వలసిన బాధ్యత; బరువు నీమీద వున్నాయి! పార్వతికి భర్త ఊహ తెలిసీ తెలియని వయస్సులో పోయాడన్నది ఒక్కటేగాని అయినింటి బిడ్డ! తలుపుచాటు వ్యక్తులేగాని తలుపుముందు వ్యక్తులు కారు రామనాథం. నీలో ఏం చూసి ఆ జానికమ్మ ఇంత త్యాగానికి సిద్ధపడిందో ఒక్కసారి ఆలోచించు?"

"మాష్టారూ! మీరు నాకింతగా చెప్పాలా? పార్వతిని సుఖపెట్టటానికే ప్రయత్నించుతాను ఆమె మనసుకి ఎలాంటి కష్టం కలుగకుండా చూసుకునే బాధ్యత నాది. ఎప్పటి విషయాలు అప్పటికప్పుడే మీకు తెలియజేస్తూవుంటానుగా!"

"అలాగే బాబూ! ఏ పరిస్థితిలోనూ నిండు మనసుతో ధైర్యంగా వుండగలవని ఆశిస్తున్నాను!"

మాష్టారికి నమస్కరించాడు రామనాథం ఆ హితోక్తులకు.

అన్నట్టుగానే ఆ మరు రోజు సాయంత్రం కనుచీకటి పడినతరువాత జానకి సుబ్బయ్య మాష్టారుగారింటికి వచ్చింది జానకిని చూడగానే మాష్టారి ఆశ్చర్యానికి అవధులు లేవు పూల సజ్జలో నున్న పువ్వులను తీస్తూ నుదురుకి పట్టిన చెమట తుడుచుకుంటూ మాష్టారివంక చూసింది

ఏమిటన్నట్టుగా దగ్గిరకు వెళ్ళిన మాష్టారు అమితాశ్చర్యపోయారు సజ్జనిండా పార్వతికిచ్చే బంగారు ఆభరణాలని చూసి.

"ఏమిటమ్మా ఈ పని??" ఆశ్చర్యంలో నుంచి తేరుకుని ప్రశ్నించాడు.

"మా పార్వతికి యివ్వవలసిన నగలు బాబాయ్! అప్పటికప్పుడంటే అన్ని పనులూ సాధ్యంకాదు! అందుకని ఈ వస్తువులను మీ సమక్షంలో రామనాథానికి అప్పచెప్పాలని యిలా చేశాను!"

"అమ్మా జానకీ?" నీళ్ళు నిండిన కళ్ళతో అప్యాయంగా చూశాడు సుబ్బయ్య మాష్టారు ఎన్నడీ నిలిచిపోయాడు రామనాథం

సుబ్బయ్య మాష్టారు తన పైపంచె చెంగు కొసలు అటు యిటు పట్టుకుని జానకి వైపుకి జాపాడు. జాపిన చెంగులోకి ఒక్కొక్క వస్తువుని తీసి నెమ్మదిగా పెట్టసాగింది. సజ్జ ఖాళీ అయిన తరువాత పువ్వులను టెంకాయను సజ్జలో పెట్టుకుంది

"మాష్టారూ? నేనొక సలహా యిస్తాను ఆ సలహా మీకు నచ్చితే ఆ ప్రకారం చేద్దాం ఏమంటారు?" అనడిగింది

"చెప్పమ్మా! ఆమోదయోగ్యంగా వుంటే అలాగే చేద్దాం!"

"కార్తీక మాసం పూజలు ముమ్మరంగా ఈ దేవాలయములో చేస్తున్నారు ఒకటి రెండు రోజులు పార్వతిని గుడికి తీసుకువస్తాను వీలునిబట్టి రెండవ రోజునో మూడవ రోజు రాత్రో మీ యింటిలో మీ సమక్షంలో పార్వతి మెడలో మూడు ముళ్ళూ పడాల అదే రాత్రి పార్వతి రామనాథం తరలి వెళ్ళిపోవాలి! అలా అయితే ఎవరికీ అనుమానం రాకుండా వుంటుంది ఎవరం బైటపడం యిలా అయితే! ఏమంటారు మాష్టారు!"

"నీ యోచన చాలా బాగున్నదమ్మా! అన్నీ నీ యిష్టప్రకారమే చేస్తాను. నీకు అంగీకారమేగా రామనాథం?" అనడిగాడు సుబ్బయ్య మాష్టారు

"అలాగేనండి? ఈ పద్ధతే బాగున్నది!" అని జవాబిచ్చాడు

జానకి ఇద్దరిదగ్గిరా సెలవు తీసుకుని తొందరగా బైటికి వెళ్ళిపోయింది. రామనాథానికి వస్తువులన్నీ చూపించి అతి జాగ్రత్తగా ట్రంకు పెట్టెలో దాచి తాళాలు రామనాథాని కివ్వబోయే సరికి తీసుకోలేదు

"ఇదేనా మీ పెద్దరికం మాష్టారూ?" అనడిగాడు.

సుబ్బయ్య మాష్టారు చిన్నగా నవ్వి తాళాలను మొలతాడుకి కట్టుకున్నాడు. రామనాథానికి యింట్లో వుంటే ఏం తోచక అలా చెరువు వైపుకి, దేవాలయం వైపుకి వెళ్ళి ఓ రెండు గంటలు కాలక్షేపం చేసివస్తుండేవాడు. ఒక రోజున మాష్టారు ట్యూషన్ చెప్పేందుకు యింటికి రాగానే ఈ రాత్రికేనని సైగ చేసి చెప్పింది చాటుగా జానకి సుభద్ర వేవిళ్ళని గది దాటి బైటికి రావటంలేదు మరీ నాలుగురోజులనుంచీను. ఈ అదను చూసుకుని తాను చెప్పినట్టుగా కాకుండా తానే వెళ్ళాలనుకుంటున్నట్టు గుడికి అని అన్నగార్లను తండ్రిని అడిగించింది పార్వతితో జానకి. పార్వతి ఏనాడూ ఏమీ అడిగేదికాదు; పుట్టిన వూరిలోనేకదా గుడి అని వెళ్ళమన్నారు చివరికి. అలా వదినా ఆడబిడ్డ నాలుగురోజులు కలిసి వెళ్ళారు. అయిదవరోజున గుడిలో అందరూ భజనలో మునిగివుండగా వారిలోనుంచి తప్పించుకుని

[33వ పేజీ చూడండి]

జి. వి. జి. పే జీ

'టెలిఫోన్ ఇండెక్స్ బుక్'లో రాజశ్రీ నెంబర్' చూసి, ఒక నిర్మాత డయల్ చేశాడు. ''హల్లో! రాజశ్రీగారు ఉన్నారాండీ?'' అడిగాడు. అటు చివరినించి ఒక స్త్రీ కంఠం ''లేరండి. నిన్న రాత్రి ఔట్‌డోర్ షూటింగ్‌కు బెంగుళూరు వెళ్ళిపోయారు.'' అంది. ''అదేమిటమ్మా! ఈవేళ మా ఆఫీసుకొచ్చి పాట రాస్తానన్నారే!'' అని నిట్టూర్చాడా నిర్మాత. ''సార్! ఇది నటి రాజశ్రీ ఇల్లు. రచయిత రాజశ్రీ ఇల్లు కాదు.'' అని ఆ స్త్రీ కంఠం విశదీకరించేవరకు గాని — ఆ నిర్మాతకు తను రాంగ్ నెంబర్'కు డయల్ చేసినట్లు తెలిసిందికాదు.

ఒకే పేరు గలవారు మరికొందరు యీ సినిమారంగంలో వుండటంవల్ల తరచు యిలాంటి తప్పుల తమాషాలు జరగడం కద్దు.

ఒకసారి మరో కొత్త నిర్మాత ''సార్! మేం తీయబోయే కథను మీకు వినిపించి, మీ సలహాలను తెలుసుకోవాలని వుంది. రేపు ఉదయం తొమ్మిదిగంటల ప్రాంతంలో మా ఆఫీసుకు ఒకసారి దయచేయగలరా? కారు పంపిస్తాను.'' అన్నాడు. కారు పంపనక్కర్లేదు; నేనే ఏ టాక్సీలోనో వస్తానన్నాను.

అలాగే మర్నాటి ఉదయం సరిగ్గా 9 గంటలకు ఆ కొత్త కంపెనీకి చేరుకున్నాను. బయట వసారాలో ఒక నౌఖరు కుర్రాడు స్టూల్ మీద కునికిపాట్లుపడుతూ కూర్చొనున్నాడు. వాడ్ని తట్టిలేపి, నిర్మాతగారున్నారా అని అడిగాను.

''అయ్యగారు గదిలో నిద్రపోతున్నారండి. నిన్న రేత్రి రెండోఆట సినిమాకు యెల్లి, లేటుగా వచ్చి పడుకున్నారండి. పదకొండుగంటలకు గాని లెగరు బాబూ!'' అన్నాడు వాడు.

''నన్ను రమ్మన్నారాయన. వెళ్ళి లేపు.''

''లేపడమే! బాబోయ్ — యింకేమైనా వుందా? నన్ను తన్ని తగలేస్తారు.''

''అలా భయపడతావేమిటోయ్! నన్నీ టయిమ్‌కు ఆయనే రమ్మన్నారు. వెళ్ళి లేపి, జి. వి. జి. వచ్చారని చెప్పు. ఫరవాలేదు. వెళ్ళు!'' అని ధైర్యం చెప్పి పంపించాను.

రెండు మూడు నిమిషాలయ్యాక ఆ కుర్రాడు చేతులు కట్టుకొని యెంతో వినయవిధేయలతో వస్తూ, ''అదేటి బాబూ — ఎంతాస్సెర్యం! ఎంతాస్సర్యం! పదకొండుగంటలయితే గాని లెగని అయ్యగోరు —మీ పేరు సెప్పేసరికి టపీమని లెగిసి కూకున్నారు. మిమ్మల్ని హాల్లో కూకోపెట్టమన్నారు.'' అన్నాడు.

హాల్లో కూర్చున్నాను. తొమ్మిదింబావు అయింది.

''మొహం కడుక్కొని వత్తారండి'' అంటూ ఆ నౌఖరు హడావిడిగా బయటకు పరుగుతీశాడు. కాస్సేపయ్యాక ఏ షాపునించో ఏవో పేకట్లతో తిరిగివచ్చినవాడల్లా ''గెడ్డం గీసుకుంటున్నారేమోనండి'' అంటూ తుర్రున లోనికి వెళ్ళాడు.

తొమ్మిదిన్నర అయింది. ఆ కుర్రాడు మళ్ళీ బయటకు వెళ్లబోతూంటే ఆపి, ''ఇంకా గెడ్డం గీసుకోవడం పూర్తవలేదా.'' అన్నాను.

''అయింది బాబూ! ఇప్పుడే రెండు కోడిగుడ్లు కొట్టిచ్చాను అది పుచ్చుకొని బస్కీలు తీత్తూండారు'' అంటూ జారుకున్నాడు.

తొమ్మిదీముప్పావు అయింది. ఆ కుర్రాడొచ్చి, ''అయ్యగారికి ఇన్సుడే మాలిష్‌సేసి వత్తున్నానండి'' అంటూ ఫాన్ స్విచ్ వేసి, లోపలికి వెళ్ళాడు.

పదయింది ... ''అయ్యగోరిప్పుడే బాత్‌రూమ్‌లోకి యెళ్ళారండి'' అని కుర్రాడు అనౌన్స్‌చేసి వెళ్ళాడు.

పదింబావయింది ... పదిన్నర అయింది. నాకు కాస్త విసుగు కలిగే సమయానికి ఆ కుర్రాడు మళ్ళీ వచ్చి, ''బట్టలు యేసుకుంటున్నారండి'' అన్నాడు.

పదీముప్పావు అయింది...గుప్పున 'ఇంటిమేట్' సెంట్‌వాసన సోకింది. ఆ నిర్మాత చక్కగా ముస్తాబై, హుందాగా నడుచుకుంటూ వచ్చినవాడల్లా నన్ను చూసి తుళ్ళిపడ్డాడు. ''అరే! ఎంతసేపయిందండీ మీరు వచ్చి?'' అన్నాడు.

''మీరు చెప్పినట్లే కరెక్ట్‌గా తొమ్మిదింటికే వచ్చానే! మీకు తెలీదా?'' అన్నాను.

ఆ నిర్మాత గుడ్లు మిటకరిస్తూ ఒకసారి బయట వసారాలోకి తొంగిచూశాక, ఆ నౌఖర్ని పిలిచి, ''ఇందాక ఒకరు వచ్చారన్నావే! వారు ఏరిరా?'' అన్నాడు.

''అదేటి బాబూ యీడ కూకోనుంటే...'' అంటూ ఆ నౌఖరు నన్నే చూపించాడు.

దాంతో ఆ నిర్మాత కుప్పలా ఒక సోఫాలో కూలబడిపోయి, ''ఒరేయ్! నువ్వు వెంటనే పెట్టేబేడా సర్దుకొని ఊరికి వెళ్ళిపోరా! సినిమా కంపెనీలకు నువ్వు పనికిరావు'' అని ఆ నౌఖరుపై కోప్పడేసరికి, ''ఏమండీ! ఏం జరిగింది?'' అన్నాను అర్థంకాక.

''ఈ వెధవను ఏం చేయమంటారో చెప్పండి మీరు ఇందాక జివిజిగారొచ్చారని నాతో చెప్పనువివుంటారు. వీడు కాస్త వచ్చి నన్ను లేపి, జయవిజయగారు వచ్చారని చెప్పాడండి. ఆమె ఒక స్టారు. మీకు తెలిసేవుంటుంది. ఆమధ్య మావూళ్ళో ఏదో నాటకంలో యాక్టు చేయడానికి వచ్చిందామె. మంచి ఒడ్డూ, పొడుగూ ... మీలాగే భారీ పర్సనాలిటీ. మంచి కలర్ ... ఆకర్షణీయమైన ఫేస్‌కట్టు. ఆ నాటకంలో బాగా చేసిందికూడా. ఇంతవరకూ ఆమెకెవరూ సరియైన పాత్రలు ఎందుకివ్వలేదో అనిపించింది నాకప్పుడే. మా పిక్చర్‌లో మంచి వేషం యిద్దామనికూడా అనుకున్నాను. వీడొచ్చి, మీ పేరు నోరుతిరక్క అలా ఆమె పేరులా చెప్పేసరికి — ఎంతైనా ప్రొడ్యూసర్నికదా—మాసిన గెడ్డంతో, నిద్రమొహంతో ఎలా వచ్చి చూసేది? అంచేత స్నానం వగైరాలన్నీ పూర్తిచేసుకొని వచ్చేసరికి ఇంత ఆలస్యమైంది. క్షమించండి. వచ్చింది మీరని తెలిసివుంటే — ఏకాయెకీన ఉన్నపళంగానే లేచి చక్కా వచ్చివుండేవాడ్ని మరేమనుకోకండి'' అని నిర్మాత చెప్పేసరికి —

''అబ్బే ... ఇందులో అనుకోడానికి ఏముంది గాని, నా పొడి అక్షరాల పేరు తెచ్చిన తంటామూలంగా మీ నౌఖరు కుర్రాడి ఉద్యోగం ఊడిపోవడం మాత్రం నాకిష్టంలేదు.'' అన్నాను.

''అబ్బే! ఇందాక కోపంలో వాడిమీదలా కేకలేశాగాని, వాడ్ని పంపించేస్తానటండీ! మంచి నమ్మకమైన కుంక గనుకనే వాడ్ని మావూర్నించి ఇక్కడికి తీసుకొచ్చాను ... దానికేంగాని, ఇక కథ వినిపించమంటారా?'' అన్నాడా నిర్మాత.

నాకు తెలుసు — ఇందాకే ఆయన 'మూడ్' పోయివుంటుందని.

''రేపెప్పుడైనా వచ్చి వింటాలెండి.'' అని సెలవు తీసుకొని, చల్లగా జారుకున్నాను.

'ఏస్తాడే మాబావ'లో ఒక దృశ్యం



విజయ...మాధవీకి అఖరి షెడ్యూలు

నిర్మాత శ్రీ వడ్డె శోభనాద్రి అన్నపూర్ణా స్టుడియోస్‌లో ఇన్‌డోర్ షెడ్యూలును పూర్తిచేసి, హీరోకు, టెక్నికల్ యూనిట్‌కు, అన్నపూర్ణా స్టుడియోస్ యాజమాన్యంవారికి కృతజ్ఞతలు తెలిపారు.

సెప్టెంబర్‌లో అక్కినేని ... జయచిత్ర పాల్గొన్న రెండు యుగళగీతాలను చిత్రీకరించడంతో విజయ ... మాధవీ పిక్చర్స్ వారి షూటింగు కార్యక్రమం పూర్తయింది.

పాత్రలకు సరితూగే నటీనటులను ఎంపిక చేశారు, కో ప్రొడ్యూసర్ వడ్డె రమేష్.

''అక్కినేని, సత్యనారాయణ'' గార్లు ''నువ్వా ... నేనా'' అని నటించి 'ఎవరు ఎవరే అని ''ప్రూవ్'' చేశారు. ''ముత్యాలముగ్గు'' చిత్రం తరువాత రావుగోపాలరావుకు అంత పేరు తెచ్చే పాత్ర యిందులో లభించింది.

మోహన్ యింత అందగాడా!

విజయ ... మాధవీ పిక్చర్స్ వారి వర్ణ చిత్రంలో విలన్ వేషధారి మోహన్‌బాబు ఎంత అందంగా వున్నాడంటే! ఇన్నిరకాల డ్రస్సులు మోహన్‌కు మరే చిత్రంలో వెయ్యలేదేమో!

ఈ చిత్రంలో జయచిత్ర, మాధవి, వై. విజయ, అల్లురామలింగయ్య, రాజబాబు, జయమాలిని, సాక్షి రంగారావు, ఛాయాదేవి సహాయ పాత్రధారులు. మురళీమోహన్ గెస్టుగా బెస్టు పాత్రను యీ చిత్రంలో పోషించారు.

ఈమధ్య అన్నపూర్ణ ప్రివ్యూ థియేటరులో విజయ ... మాధవీ వారి పదమూడువేల అడుగుల రష్‌ను ఈ విలేఖరి చూశాడు.

దర్శక ... కథకుడు తాతినేని రామారావు గారికి యీ చిత్రం అమోఘ విజయాన్ని ఆర్జించి పెట్టగల అర్హతను బడసియుంది. ఈ చిత్రానికి అన్నపూర్ణా ... నవభారత్ ... శ్రీ తారకరామ ఎంపిణీదారులు.

విజయమాధవీవారి పత్రికా సమావేశం

కేరళలో పి. ఏ పి వారి ''ఆలుమగలు'' షూటింగు జరిగిన సందర్భంలో, విజయ. మాధవీ పిక్చర్స్ అధినేత శ్రీ వడ్డె రమేష్ అక్కినేనిగారిని కలిశారు, తన చిత్రం అంగీకారం కోసం

''కథ రెడీ చేసుకోండి, చెయ్యడానికి అభ్యంతరం ఏముంది'', అన్నారు నాగేశ్వరరావుగారు.

ఆ రోజు నుంచి కథ కోసం ప్రయత్నించడం, చివరకు అన్నీ పట్లు వున్న తాతినేని రామారావుగారి కథ అందరికీ నచ్చడం, జూన్ 15న కొడైకెనాల్ అవుట్‌డోర్ షూటింగుతో విజయ... మాధవీవారి వర్ణచిత్రం ప్రారంభం కావడం సంభవించింది.

అన్నపూర్ణ స్టుడియోస్‌లో జులై 26 నుంచి, వరుసగా నెల రోజులు జరిగిన ఇన్‌డోర్ షెడ్యూలు నిర్విఘ్నంగా పూర్తయిన శుభ సందర్భంగా, నిర్మాత శ్రీ వడ్డె శోభనాద్రి, ఎగ్జిక్యూటివ్ నిర్మాత శ్రీ వడ్డె రమేష్ ఆగస్టు 30న పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.

రాజధానీ నగరంలో వున్న పత్రికా ప్రతినిధు లందరూ పాల్గొన్న విజయ... మాధవీ పిక్చర్స్‌వారి ''ప్రెస్ మీట్'' ఎంతో స్వారస్యంగా జరిగింది.

దర్శక... కథకుడు తాతినేని రామారావుగారు తను వ్రాసిన కథలోని కొన్ని ముఖ్య సన్నివేశాలను పాత్రికేయులకు వివరించారు

కథానాయక పాత్రధారి శ్రీ నాగేశ్వరరావు విజయ... మాధవీ పిక్చర్స్‌వారి చిత్రంలో జనరంజకమయ్యే అంశాలు అన్నీ వున్నాయని, యిప్పుడొస్తున్న కథలకు కాస్త భిన్నంగా వుండే కథాంశం వుండడంవల్లనే, తమ చిత్రాన్ని అంగీకరించడం జరిగిందని అక్కినేని వివరించారు.

నాగేశ్వరరావుగారితో నటించే అవకాశాన్ని కలిగించిన నిర్మాతలకు, దర్శకునికి నాయిక పాత్రధారి జయచిత్ర కృతజ్ఞతలు తెలిపి, అక్కినేని గారితో నటించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఆ మహానటుడి నిగర్వ ప్రవర్తనకు జోహారు చేసింది.


వర్ధమాన నటుడు మోహన్‌బాబు, హాస్య నటుడు రాజబాబు, గుణచిత్ర నటుడు సత్యనారాయణ పాత్రికేయులతో కాస్సేపు ముచ్చటించారు.

పాత్రికేయ బృందానికి విజయ... మాధవీ





విజయ మాధవీ వారి చిత్రంలో
జయచిత్ర, అక్కినేని





ఒక హిందీ సినిమా సెట్‌లో
మూడ్ తెచ్చుకుంటున్న తార జీనత్ అమన్

పిక్చర్స్ అధినేత తన వర్ణచిత్రం తాలూకు పాటలను వినిపించారు.

అయిదు పాటలను, అందరూ మెచ్చారు. రాఘవులుగారి సంగీతాన్ని ప్రశంసించారు.

ఈ భారీ వర్ణచిత్రానికి సత్యానంద్ రచన్ను, జి. జి. కృష్ణారావు కూర్పును, సెల్వరాజ్ ఛాయను, జి. వి. సుబ్బారావు కళను, రామమోహన్... శరత్ సహకార దర్శకత్వాన్ని, శరత్‌బాబు నిర్మాణతను నిర్వహిస్తున్నారు.

ప్రతి సంవత్సరం అక్కినేనిగారి నాయకత్వంలో తాతినేని రామారావుగారి దర్శకత్వంలో, ఒక వర్ణచిత్రాన్ని అన్నపూర్ణ స్టుడియోస్‌లో నిర్మించే నిర్ణయాన్ని, నిర్మాత శ్రీ వడ్డె రమేష్ పత్రికా ప్రతినిధుల కరతాళధ్వనుల మధ్య ప్రకటించారు.

చిత్ర ప్రారంభకులుగా అక్కినేని మనవడు, దాసరి కుమారుడు

దేవీ ఆర్ట్ ప్రొడక్షన్స్ రంగుల్లో నిర్మిస్తున్న కొత్తతరహా చిత్రం "దేవదాసు మళ్లీ పుట్టాడు" ప్రారంభం కూడా కొత్తతరహాగా జరిగింది.

అగ్రదర్శకుడు దాసరిగారి కుమారుడు చిరంజీవి తారకహరిహరప్రభు స్విచ్ ఆన్ కార్యక్రమాన్ని, అగ్రనటుడు నాగేశ్వరరావుగారి మనవడు చిరంజీవి యార్లగడ్డ సుమంత్‌కుమార్ క్లాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలి షాటు కథానాయకుడిమీద చిత్రీకరించబడింది. అతిథులకు, ఆత్మీయ...ఆప్తులకు నిర్మాతలు శ్రీనివాసులు .... పాండురంగప్ప ఘనస్వాగతం పలికారు.

"దేవదాసు మళ్లీ పుట్టాడు" వర్ణచిత్రంలో అక్కినేని, వాణిశ్రీగార్లతో బాటు గుమ్మడి, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, షావుకారు జానకి ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. చిత్రంలోని మరో నాయిక పాత్రను జయప్రద పోషించడం గమనార్హం. "దేవుడే దిగివస్తే" చిత్రం తరువాత దాసరి ... జయప్రద కలిసిన చిత్రం యిదే.

మహానటికి మహోజ్వల పాత్ర

ఆనాటి సావిత్రి, ఈనాటికీ, ఏనాటికి కూడా మహానటి అని అంటే...ఎవ్వరికీ అభ్యంతరం వుండదనుకుంటాను.


శ్రీ దాసరి "దేవదాసు మళ్లీ పుట్టాడు" చిత్రంలో ఆనాటి పార్వతి పాత్రధారిణికి, అదే పాత్రను యివ్వడం ... ఆయన ఊహామేధస్సుకు బలమైన నిదర్శనం.

"దేవదాసు మళ్లీ పుట్టాడు" చిత్రంలో పార్వతి పాత్రను పోషించడం, అక్కినేని దేవదాసుగా నటించడం ... దాసరిగారి చిత్రానికి విజయాన్ని సూచిస్తుంది.

సాలూరి కృషి

"దేవదాసు మళ్లీ పుట్టాడు" వర్ణ చిత్రానికి సాలూరి రాజేశ్వరరావుగారు తీసుకుంటున్న శ్రమ, చూపెడుతున్న శ్రద్ధ వృధాపోనీకుండా, రామకృష్ణ స్వర్గీయ ఘంటసాల లెవల్‌లో పాడడానికి కృషి చేస్తున్నాడు. చిత్రంలోని పాటలను దేవులపల్లి, నారాయణరెడ్డిగార్లు వ్రాశారు అక్కినేనికి కె ఎస్ మణి, భాస్కరరాజా, బాలు, మోహన్‌జీ. జగన్‌జీ మొట్టమొదటిసారిగా పని చేస్తున్నారు





'గడుసు అమ్మాయి'లో మురళీమోహన్, జయసుధ

మారుతిలో నాగేశ్వరరావు

మారుతీ ప్రొడక్షన్స్ శ్రీ ఎ. లక్ష్మీకుమార్ గారికి, అక్కినేని మార్చి నుంచి పని చెయ్యడానికి కాల్‌షీట్లు యిచ్చినట్లు తెలిసింది.

కుమార్‌గారి తండ్రి శ్రీ విశ్వేశ్వరరావుగారికి, తనకు వున్న గాఢమైత్రిని అక్కినేని తెలిపారు.

దర్శకుడు శేఖర్‌ను, తనకు ఎన్నో ఏండ్లుగా తెలియడంవల్ల, తన చిత్రాలకు సహకార దర్శకుడుగా పని చేసినప్పుడు, అతనిలోని వర్క్ తీవకు తెలియడంవల్ల ... తన చిత్రానికి అతగాడు దర్శకుడు కావడంలో ఎలాంటి అభ్యంతరము... ఆక్షేపణ లేదని "నటసామ్రాట్" వెల్లడించారు.

"ఒక చిత్ర నిర్మాణంగాని, జయాపజయాలు గాని అందరిమీద ఆధారపడి వున్నదని, చిత్రం హిట్ అయితే హీరో ప్రతిభ అని, దెబ్బతింటే దర్శకుడి అసమర్థత అని అనుకోవడం ఆత్మవంచనే అవుతుంది" అన్నారు అక్కినేని.

పుండరీకాక్షయ్య సొంత కథ

భాస్కర చిత్ర అందించిన "మనుషుల్లో దేవుడు... ఆరాధన" చిత్రాలు ప్రేక్షకాదరణ పొందాయి. హిందీ హాలీవుడ్‌లో పది రోజులు వుండి, రోజుకు మూడు చిత్రాల చొప్పున 30 చిత్రాలను చూచి, దేనినీ ఆమోదించని నిర్మాత పుండరీకాక్షయ్యగారు, రెండు రోజుల్లో పటిష్ఠమైన కథను తనే ఆలోచించి సృష్టించారు.

చిత్రానికి 'మేలుకొలుపు' అని పేరు పెట్టారు. రోజా గిరి రోడ్డులోని వారి ఆఫీసులో మ్యూజిక్ కంపోజింగ్ జరుగుతూవుంది.

"నటరత్న"గారు కొత్తతరహా పాత్రను పోషించే భాస్కర చిత్రవారి "మేలుకొలుపు" వర్ణచిత్రానికి బి. వి. ప్రసాద్ దర్శకుడు. డిశంబర్‌కల్లా షూటింగు పూర్తి అవుతుందని తెలుస్తోంది.

జయచిత్ర ఎంతపని చేసింది ?!

లక్ష్మి ఫిలింస్ కంబైన్స్ నిర్మిస్తున్న "నా ప్రాణంలో ప్రాణం" వర్ణ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న జయచిత్ర ఎంత పని చేసిందో తెలుసా ?

'కన్నవారిల్లు'లో వెన్నిరాడై నిర్మల, అంజలీదేవి



"పూలై పూచె రాలిన తారలై" అనేడి విషాద గీతానికి, జయచిత్ర యిచ్చిన హావభావ ప్రదర్శన, దర్శకుడు ఎస్. డి. లాల్‌గారిని, నిర్మాతవర్గం అనురాధాదేవి, శ్రీనివాసరావు, విజయకుమార్‌గార్లను, వచ్చిన అతిథి ప్రేక్షకులను కన్నీట ముంచింది. జయచిత్ర నటించిన ప్రతి షాటు, అందరి హృదయాలను ద్రవింపచేసింది.


తను యిక యిలపై వుండదు అని తెలిసిన జయచిత్ర, తన భర్త శోభన్‌బాబుగారి వొడిలో, హృదిలో తలవాల్చి, చివరి శుభ క్షణాలను ఆనందాశ్రువులతో గడపిన సన్నివేశాన్ని, శ్రీ ఎస్. డి. లాల్ కొత్త భంగిమల్లో తీశారు. ఆయనకు ఛాయాగ్రహణ దర్శకుడు బాలకృష్ణ పూర్తిగా అనుకూలించారు.

జయచిత్ర యెంత పని చేసిందంటి, అంటూ లక్ష్మి ఫిలింస్ కంబైన్స్ యూనిట్ సభ్యులందరూ, ఆమె హావభావాల్ని సంకీర్తన చేశారు.


శోభన్‌బాబుగారి ద్విపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణగా గల "నా ప్రాణంలో ప్రాణం" చిత్రంలో "పుర్రిరాజు"గా సత్యనారాయణ "షోలే" అమ్‌జద్‌ను మరిపించేవిధంగా నటిస్తున్నారు.

ఈ చిత్రానికి గొల్లపూడి వ్రాసిన బరువైన మాటలు, సత్యం సమకూర్చిన మధుర గంభీర స్వరాలు యస్సెట్ కాగలవు.

అక్టోబర్‌లో ఫస్టు కాపీ రాగలదని, నిర్మాత అనురాధాదేవి చెప్పారు


తప్పక చూడండి!
జాలువారే కన్నీటి వెనుక అందమైన కథవుంది
ఆ కథలో అందర్నీ ఆకర్షించే పాత్రలున్నాయి
అవి మిమ్మల్ని నవ్విస్తాయి, కవ్విస్తాయి
కంటతడి పెట్టిస్తాయి కుతూహలం రేకెత్తిస్తాయి
కృష్ణంరాజు సమర్పించు
గోపీకృష్ణా మూవీస్
అమరదీపం
ఈస్ట్‌మన్ కలర్
దర్శకుడు కె. రాఘవేంద్రరావు BA
నిర్మాత యు.వి. సూర్యనారాయణ రాజు
నిర్వహణ జయకృష్ణ
సోల్ డిస్ట్రిబ్యూటర్లు లక్ష్మీ కంబైన్స్
లక్ష్మీ ఫిలింస్

బెర్లిన్‌లో అంతర్జాతీయ కార్టూన్ ప్రదర్శన



క్రీ. శ. 2002 : ఆకాశంలో అపరిచిత స్వరూపాలు

ఇటీవలే బెర్లిన్‌లో అంతర్జాతీయ కార్టూన్ ప్రదర్శన జరిపారు. మొదటి రెండు బహుమతులూ జర్మనీ హాస్య చిత్రకారులు హాగెడోర్న్, షౌనెఫెల్డ్‌లకి వచ్చాయి. మూడవ బహుమతిని ముగ్గురికి ఇచ్చారు — బార్బరాన్, స్టెఫాన్‌బహోమిల్, కెల్కోవ్‌కెల్కోలకి.

ఇందులో 800 మంది కార్టూనిస్టులు పాల్గొన్నారు. 1700 బొమ్మలని చూపించారు. వాటిలో రాజకీయ కార్టూన్‌లు కూడ వున్నాయి.

మొదటి బహుమతిని పొందిన కార్టూన్‌ని (హాగెడోర్న్‌ది) ఇక్కడ చూడవచ్చు.

[జర్మన్ ట్రిబ్యూన్ నుంచి]

సినిమా

మాదిరెడ్డి కథకు సినిమారూపం

శ్రీమతి మాదిరెడ్డి సులోచన వ్రాసిన కథకు సినిమా రూపాన్నిచ్చే బాధ్యతను శ్రీ సీతారామ ఆర్ట్ పిక్చర్స్ అధినేతలైన శ్రీమతి కె. లక్ష్మీ ప్రసాద్, శ్రీ యు. యస్. ఆర్. మోహనరావు స్వీకరించారు. నిర్మాతల సంకల్పానికి సంపూర్ణ సహకారాన్నిచ్చే బాధ్యతను దర్శకుడు వైకుంఠ రామశర్మ చేపట్టారు. జులై ఆఖరివారంలో ప్రారంభమైన ఈ చిత్రానికి "దేవుడిచ్చిన వరాలు" అని పేరు పెట్టినట్టు, ఆగస్టు మూడవవారం నుంచి సెప్టెంబర్ మూడవవారం వరకూ కన్‌టిన్యువస్ షెడ్యూల్ వేసినట్టు దర్శకుడు వైకుంఠరామశర్మ తెలియచేశారు. జంధ్యాల, జె. వి. రాఘవులు, వేటూరి సుందరామ్మూర్తి తెర వెనుక సారధ్యం వహించే ఈ చిత్రంలో గుమ్మడి, ఈశ్వరరావు, చక్రపాణి, వంకాయల సత్యనారాయణ, దాశరథి, మల్లాది, సాక్షిరంగారావు, సి. హెచ్. కృష్ణమూర్తి, అంజలీదేవి, జయమాలిని, కుమారి భాను, రాణి, సరోజ, సురేఖ, ఉషా చౌదరి ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు..





ఇటీవల నటనకు ప్రత్యేకంగా ప్రశంసలు అందుకుంటున్న తార 'ప్రభ' ప్రత్యేక చిత్రం

శ్రీధర్‌కు మహదవకాశం

హీరో శ్రీధర్ అనగానే ముత్యాలముగ్గు శ్రీధరా! అని ప్రశ్నిస్తారు సాధారణంగా అందరూ నిజమే ముత్యాలముగ్గు' చిత్రం శ్రీధర్‌కు ఎనలేని ఖ్యాతిని తెచ్చింది ఆ ఖ్యాతి రావడానికి బాపు, ముళ్లపూడి ముఖ్య కారకులు అంటారు శ్రీధర్ వారి ఋణం తీర్చుకోలేనిది తీరనిది అంటూ ఆ ఇద్దరు తన కిస్తున్న మరో మహదవకాశాన్ని గూర్చి వివరించారు శ్రీధర్

చిత్రకల్పన బ్యానరుపై సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమవుతున్న "గోరంతదీపం" చిత్రంలో నాకు నాయకుడి పాత్ర నివ్వడమేకాదు, కళాభినేత్రి వాణిశ్రీగారి సరసన తొలిసారిగా నటించే సదవకాశాన్ని నాకు కల్గిస్తున్నారు నా నటజీవితానికి పూబాటలు వేసిన ఆ యిద్దరు మహనీయులను ఎప్పుడూ నా మనసులోనే వుంచుకుంటాను" అన్నారు శ్రీధర్

మీ క్రొత్త చిత్రాలేమిటి? అని నేనడిగిన ప్రశ్నకు "శ్రీదేవి ఆర్ట్స్ వారి "స్వర్గసీమ" త్వరలో ప్రారంభమవుతుంది ఈ చిత్రానికి పి చంద్రశేఖరరెడ్డి దర్శకులు ప్రభ నాయిక ఇంకా కొన్ని ఆఫర్లు వున్నాయి ఫైనలైజ్ కాలేదు" అన్నారు శ్రీధర్

లయన్ విశ్వేశ్వరరావుగారి "మార్పు", విశ్వభారతీవారి "తరం మారింది", ఉదయలక్ష్మి వారి "ఇంద్రధనుస్సు", సమత వారి "మల్లెపూవు", "మణిదీపాలు", "పెళ్ళికాని పెళ్లి" మున్నగు చిత్రాల్లో శ్రీధర్ వైవిధ్యంగల పాత్రలను పోషించారు ఏ రకం పాత్రనైనా తనకు గల ప్రత్యేక బాణీ నటనతో మెప్పించగల సామర్ధ్యం వున్న నటుడిగా శ్రీధర్‌ను ఏనాడో గుర్తించారు ప్రజలు "గోరంతదీపం", "స్వర్గసీమ" చిత్రాల్లో ఎలాంటి శ్రీధర్ కన్పిస్తారో వేచిచూద్దాం

స్టేషన్ మాష్టర్‌గా సత్యనారాయణ

ప్రేమ్స్ కంబైన్స్ నిర్మిస్తున్న "ప్రయాణంలో ప, ద, ని, స, లు" చిత్రంలో నటశేఖర సత్యనారాయణ స్టేషన్ మాష్టర్‌గా నటిస్తున్నారు సత్యనారాయణగారి కిదొక వెరైటీ పాత్ర


రామకృష్ణ, జయచిత్ర నాయకా, నాయికలుగా నటిస్తున్న ఈ హాస్యభరిత సముస్యాత్మక చిత్రంలో నర్సింహరాజు, ప్రభాకరరెడ్డి, రావుగోపాలరావు, పద్మనాభం, నాగేష్, సారధి, పి జె శర్మ, కె కె శర్మ, మాధవి, జయమాలిని, ఝాన్సీ, కల్పనారాయ్, విజయవేణి తదితర పాత్రలను పోషిస్తున్నారు

"ఆగస్టులో రామకృష్ణ, జయచిత్రలకోసం మరో డ్యూయెట్టును రికార్డ్ చేస్తున్నాం కొద్దిగా మిగిలిన ప్యాచ్ వర్క్‌ను ఈ నెల్లోనే పూర్తిచేసి సెప్టెంబర్‌లో విడుదల చేయాలను కుంటున్నాం" అన్నారు ప్రేమ్స్ కంబైన్స్ అధినేతల్లో ఒకరైన యస్ అన్నారావు

యం యస్ కోటారెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి జంధ్యాల మాటల కర్తగా, పి యస్ ప్రకాష్ కెమెరా దర్శకుడిగా, శంకర్ – గణేష్ స్వరకర్తలుగా, భాస్కరరాజు శిల్ప దర్శకుడిగా, బాలు కూర్పరిగా వ్యవహరిస్తున్నారు "స, రి, గ, మ, లు" తెచ్చిన సిరిని "ప, ద, ని, స, లు" నిలుపుతుందనే నమ్మకం తన కున్నట్టు తెలియచేసారు నిర్మాత యస్ బి. శంకర్రావు

దాసరి దర్శకత్వంలో కృష్ణ

సంచలన దర్శకుడుగా దాసరిగారికి పేరుంది. సంచలన నటుడుగా కృష్ణగారికి పేరుంది. "రాధమ్మ పెళ్లి" చిత్రం తరువాత, దాసరి... కృష్ణగార్లు కలిసి పని చెయ్యడం సంభవించలేదు.



'మల్లెపువ్వు'లో ఒక దృశ్యం

విజయ ... మాధవీ పిక్చర్స్ అధినేత శ్రీ వడ్డె శోభనాద్రి దాసరి ... కృష్ణగార్ల కాంబినేషన్ను కుదిర్చారు.

జనవరి 15 నుంచి షూటింగు ప్రారంభం కానున్న శోభనాద్రిగారి వర్ణ చిత్రంలో కృష్ణ ద్విపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణగా వుంటుంది.

'మనుషులు చేసిన దొంగలు...'



స్కోప్‌లో యుగపురుషుడు

''ఎదురులేని మనిషి'' చిత్ర నిర్మాత, అశ్వినీదత్‌గారిని, ఆగస్టు 21 న, సూపర్‌స్టార్ యింట కలిశాను ఆరోజున ''నటరత్న''గారిని చూడడానికి వచ్చినవారు వెయ్యిమంది వుంటారు

''యుగపురుషుడు'' చిత్రాన్ని సినిమాస్కోప్ వర్ణ చిత్రంగా నిర్మించడానికి నిర్ణయించినట్టు, వైజయంతీ మూవీస్ అధినేత వెల్లడించారు

తన చిత్రంలోని నాయికాత్రయంలో జయప్రద ముఖ్య నటిగా వుండగలదని, అశ్వినీదత్ చెప్పారు


అశ్వినీదత్‌గారి చిత్రానికి వెంకటరత్నం, మహదేవన్, బాపయ్య ముఖ్య సాంకేతిక సారధులు

— శ్రీనివాస్

పై వారమే !

సంగీత రాజేశ్వరరావు గారితో

ఇంటర్వ్యూ



daCunha/Nutra/1 F

పార్వతిని తీసుకుని సుబ్బయ్య మాష్టారు ఇంటికి వచ్చేసింది జానకి. అప్పటికే అన్నీ రెడీచేసి వుంచుకున్న మాష్టారు రామనాథాన్నీ పార్వతిని పీటలమీద కూర్చోమనగానే ఆగమని చెప్పి దేవుడు గూటిలో నుంచి కుంకుమభరిణ తీసుకువచ్చి రామనాథం వైపుకి జాపింది జానకి.

రామనాథం అర్థంచేసుకుని చిన్నగా నవ్వుతూ మధ్య వేలితో కుంకుమతీసి పార్వతి నుదుట కుంకుమబొట్టు పెట్టాడు. రామనాథం అలా బొట్టుపెడుతుంటే పార్వతి కళ్లవెంట నీరు ధారాపాతమయినవి. అది చూసి జానకి యెంతో బాధపడి పైకి పార్వతిని కోప్పడి పమిటిచెంగుతో కన్నీరు తుడిచి పీటలమీద కూర్చోబెట్టింది. శాస్త్రోక్తకంగా ఆ యిద్దరి వివాహం అరగంటలో జరిపించి పార్వతి మెడలో రామనాథంచేత మూడుముళ్లూ వేయించారు సుబ్బయ్య మాష్టారు. జానకి ఎంతో తృప్తిగా కొత్త దంపతులను తనివితీరా చూసుకుంటూవుండగా సుబ్బయ్య మాష్టారు లేచి జానకి దగ్గరకు వచ్చారు.

"అమ్మా జానకీ ? బాధపడుతున్నావా ?" అనడిగాడు.

"బాధకాదు బాబాయ్! ఆనందం! ఆ ఆనందంతో కళ్లనుంచి నీళ్లు ఆగకుండా కారిపోతున్నవి. ఇప్పుడు నాకెంతో సంతృప్తిగా వున్నది. ఇలాంటి రోజుకొరకు నేను యెంతగా ఎదురుచూశానో మీకూ తెలుసు !" అంటూ కళ్లు తుడుచుకుంది.

"వివాహమయిన తరువాత యెక్కువసేపు ఇద్దరూ ఇక్కడ వుండటం క్షేమకరంకాదు. ఎంత త్వరగా ఈ ఊరు వదిలివెళ్లిపోతే అంత మంచిదను కుంటాను !" అన్నాడు.

"అవుననుకోండి ! రామగార్కి పార్వతిని యిలా చూపించిగాని పంపను. సరిగ్గా అర్ధరాత్రికి దొడ్డిగుమ్మం తెరుస్తాను. ఇంక వారిద్దరినీ బస్సెక్కి పంపే బాధ్యత మీదే బాబాయ్ !"

జానకి ఏదయినా చెప్పినదంటే ఇంక దానికి తిరుగులేదని; ఆమె అంచనాప్రకారం ఆ పని కూడా ఎలాంటి విఘ్నంలేకుండా జరిగిపోతాయని కూడా సుబ్బయ్య మాష్టారుకి తెలుసు ! యెలా పంపాలన్నది ఆలోచించుతునే అలాగేనంటూ తల పంకించాడు. రామనాథంతో చెప్పి పార్వతిని తీసుకుని బైటికి రాబోతుంటే పార్వతి తల తిప్పి రామనాథం వైపుకి చూసింది. ఆమె చూపులను అర్థంచేసుకున్న రామనాథం చిన్నగానవ్వి గుండెలమీద కుడిచేతిని వుంచి కళ్లతోనే సైగచేశాడు. సంతృప్తిగా తల వంచుకుని జానకిని అనుసరించి రెండడుగులు వేసిన పార్వతి ఆగి జానకిని కూడా ఆపింది. ఏమిటన్నట్లుగా కళ్లతోనే సైగచేసింది. మెడలో పసుపుతాడు; నుదుట కుంకుమబొట్టు చూపించింది. బుజంమీద వున్న పమిటిచెంగుని తల మీదకి లాగి నుదురు కనిపించనంతగా క్రిందకి లాగి మెడలో వున్న పసుపు తాడుని జాకెట్టు లోపలికి వేసి తొందరగా యింటికి తీసుకెళ్లి ఆమె గదిలో వుంచి తలుపులు చేర్లవేసింది జానకి. అదురుతున్న గుండెలను రెండు చేతులతో

రాగబంధం

[24 వ పేజీ తరువాయి]

నొక్కుకున్నది. తన ముఖాన్ని తనివితీరా అద్దంలో చూసుకోవాలనిపించింది పార్వతికి. కిటికీ తలుపులకి వాకిలి తలుపుకి గెడపెట్టి అలమరలో వున్న అద్దం వణికే చేతులతో తీసుకుని తన ప్రతిబింబాన్ని చూసుకుంది. అలా చూసుకుంటూ వుంటే కళ్లనిండా నీళ్లు నిండుకున్నవి. నాకింత అందమున్నదా ? అననుకోకుండా వుండలేక పోయింది. ఆ అద్దంలో తన ప్రతిబింబం ప్రక్కనే రామనాథం ప్రతిబింబం ఊహల్లో చోటు చేసుకుంది.

తలుపు చప్పుడవటంతో ఉలిక్కిపడి అద్దాన్ని అలమరలో వుంచి కిటికీ తలుపులు బార్లా తెరిచి ఎవరయి వుంటారా ? అని తలుపు కంతల్లోనుంచి బైటికి చూసింది. జానకి అవటంతో తేలికయిన మనసుతో తలుపులు బార్లా తెరిచి తను పక్కకి తప్పుకుంది పార్వతి.

"అప్పుడేనా ?..." ద్వంద్వార్థంతో నవ్వి తలుపులు దగ్గరకు వేసి పార్వతి చెవిలో గుస గుస లాడి అంతలోనే ఎంతో పని వున్నట్టు బైటికి వెళ్లిపోయింది జానకి. గోపాలం లోపలికి వస్తూనే పార్వతిని పిలిచాడు. ఏ వేళకి యింటికి వచ్చినా అన్నదమ్ములు ముందు పార్వతిని పిలవటం; "ఆ" అన్న పార్వతి జవాబుతో సంతృప్తిపడి వెళ్లిపోయేవారు. ఆ రోజు రాత్రి కూడా అదే జరిగింది. ఎందుకయినా మంచిదని గదిలోని దీపాన్ని ఆర్పి చీకటింటిలో కూర్చుంది పార్వతి. "తన సంసార జీవితం ఎలా వుంటుందో ? రామనాథం మంచివాడేనా ? మంచివాడయితే తానెంతో అదృష్టవంతురాలని; ఈ అదృష్టానికి కారకురాలు వదిన అని జీవితాంతం పూజించు కుంటాను !" అనుకుంది.

మరో రెండు గంటలకల్లా యిల్లు సద్దుమణిగింది. పిల్లలు పెందలకడనే భోంచేసి మంచాలు ఎక్కుతారు. మగవారు భోంచేసి బైటికి వెళ్లకపోతే పది గంటలలోపే పడుకుంటారు. గోపాలం మాత్రం గుడిదగ్గిర జరుగుతున్న హరికథ దగ్గిర ఓ గంట కూర్చునివచ్చి పడుకున్నాడు. భర్తకి ఆదమర్చి నిద్రపట్టిన తరువాత జానకి నెమ్మదిగా లేచి యివతలకి వచ్చింది. తొందరగా పార్వతి గదిలోకి వచ్చింది. తన బట్టలన్నీ అప్పటికే సర్ది వుంచుకుందిగాని భయంతో నిలువెల్లా వణికిపోతున్నది. జానకి మనసు ఆఘమేఘాలమీద తేలిపోతోంది గంటలు గడుస్తున్న కొలదీను ! ఇంకేమి యిచ్చి పంపాల్సింది మామ గారితో సంప్రదించింది చప్పుడు కాకుండా హడావుడిపడుతూ సర్దుతున్న జానకిని చూస్తుంటే పార్వతికి ఎంతో భయంగా వున్నది. ఆ మాటే జానకితో అన్నది.

"నీకేం భయంలేదు ! అనుకున్నపని పూర్తయింది. ఈ ఇంటిలోనుంచి వెళ్లటమేగా యిక మిగిలింది ? అదీగాక అన్ని విషయాలకూ మీ నాన్నగారు అంగీకరించారు అది చాలు నీకు

ఇంట్లోపడి ఎంతకాలమని చాకిరీచేస్తూ గడుపుతావు ?" అనడిగింది జానకి.

"అన్నయ్యలు అంగీకరించలేదుగా వదినా ?"

"మీ అన్నయ్యలా ? వాళ్లెందుకు ఒప్పుకుంటారమ్మా! వాళ్ల పరువుప్రతిష్టలు మంటగలిసిపోవూ ? నువ్వు వెళ్లిపోయిన తరువాత వీళ్ల పరువుప్రతిష్టలు ఏమవుతాయో చూస్తాను నీకోసమే నేనింత సాహసం చేశాను. ఈ యింటి నుంచి నువ్వు నవ్వుతూ వెళ్లాలిగాని; తప్పుచేసి బాధపడుతూ వెళ్లకూడదు తెలుసా ?"

"అలాగే వదినా !" అని కళ్లు తుడుచుకుని జానకిని తిరిగి అడిగింది

"నేనంటే నీ కెందుకింత ప్రేమ వదినా?"

"నువ్వు నాకంటే చిన్నదానివి కనుక! నువ్విలా పసుపుకుంకుమ పోగొట్టుకుని చీకటి జీవితం గడుపుతుంటే నేను సంతోషంగా వుండగలనా? అక్కడికీ మీ అన్నయ్యను అడిగాను పరువు ప్రతిష్ట అని అంగలార్చుకోవటమే సరిపోయింది !"

"అన్నయ్యలను విరోధపర్చుకోవటం అవుతుందేమో వదినా ?"

"అవనీ ? అయినా ఇందులో విరోధం ఏమున్నది ? ఎవరి దారి వాళ్లు వెతుక్కోవటం విరోధం యెలా అవుతుంది చెప్పు ? బెల్లమున్నచోటే చీమలు వెతుక్కుంటూ వస్తాయి. కొత్తలో కొంతకాలం నీకు బాధగానే వుంటుంది. కాని

'అమర్ అక్బర్ ఆంతోనీ'లో అమితాబ్ బచన్



కె ఎస్ సిహెచ్ పెంచి — ఆదిలాబాద్

మీరు ఒక సినిమా చూచిన తరువాత సినిమాలో పాడి. పాటలకు ప్రాముఖ్యం యిస్తారా? కథకా? నటీ నటులకా?

★ సినిమా చూసి బయట పడగానే టాక్సీ దొరుకుతుందా లేదా అన్న తొందరలో — ఏం జ్ఞాపకం వుండవు!. అయినా మీరు చెప్పినవన్నీ కలిస్తేనే కదా సినిమా అయేది?

పి ఎల్ ఎస్ — వేములవాడ

కాని యిప్పుడు నా కాళ్లమీద నేను నిలబడదామని. .

★ మహారాజులాగా నిలబడు తమ్ముడూ, కాని ముందు 'కాళ్ల'కి ఒత్తులు బలంగా పెట్టు! లేకపోతే పడతావు

ఎస్ ఎస్ — విశాఖపట్నం

. .ఇటువంటి అసాధ్యమూ అనాచరణీయమూ అసహజమూ అయిన కోరికలున్నంత కాలం మీకు విముక్తి లేదు

★ కాస్త తిండీ బట్టా యివ్వకలవాడు భర్తగా రావాలనుకోడం అసహజం కాదే పోనీ అమ్మాయి సంపాదిస్తుంటే — ఏ కాంప్లెక్సూ లేకుండా యింటిపట్టున హాయిగా వుండకల అబ్బాయిలు ఎక్కడేనా వున్నారా?! సరిసమానంగా సంపాదిస్తున్న ఆడదాన్ని అలుసు చేస్తారే — మరి సంపాదనకూడా లేని భర్తనెలా భరించాలి ఆడది?! ఆధునిక స్త్రీలు అనసూయలు కాదు — యినుప గుగ్గిళ్లను వండి పెట్టడానికి! సతీ సుమతులు కాదు భర్తని గంపకెత్తి సానివాడ తిప్పడానికి!

టి ఎస్ — మాచెర్లవారిపాలెం

మిమ్మల్ని దూషిస్తూ వచ్చే ఉత్తరాలని చెత్తబుట్టలో పారవేయకుండా మీరు ఎందుకు అంత చక్కని సమాధానం యిస్తున్నారు?

ప్రశ్నావళి

-కె. రామలక్ష్మి

★ అటువంటి చెత్తబుట్ట కంకితం అవవలసిన వారికే యింత మంచి సమాధానం యిస్తే యింక మిగిలినవాటికెలా యివ్వగలదోనని యింకా తీవ్రంగా తిట్టడానికి ప్రయత్నిస్తారు అదీ ఓ సరదాయేకద! అయినా ఉడుక్కునీవాళ్లని వుడికించాలనిపించడం మానవ నైజంకదా?

బి వి ఎస్ ఎల్ — నాయకంపల్లి

కంటికింద నలుపుగా వుంటే ఏదో దిగులు అంటారు నిజమేనా?

★ కాదు కంటికింద నల్లని వలయాలు, అనారోగ్యానికి తొలి చిహ్నాలు

డి ఆర్ — సికింద్రాబాదు

మధ్యతరగతి కుటుంబాలలో పుట్టిన పెద్దకుమారుని జీవితం ఎప్పుడూ సుఖంగా వుండదు.

★ మధ్యతరగతేకాదు. ఏ తరగతిలోనైనా బాధ్యతలు మోసే గాడిదపైనే బరువంతా పడుతుంది తెలివిగా తప్పించుకు తిరిగే వాళ్లెప్పుడూ సుఖంగానే వుంటారు మన హైందవ కుటుంబాలలో వున్న చిక్కే యిది అందుకే అమ్మాయిని పెళ్లిచేసి అత్తవారింటికి పంపినట్టే — అబ్బాయికి పెళ్లి కాగానే — వేరింటి కాపురం పెట్టాలి లేకపోతే — ఎప్పటికీ — అతగాడికి బాధ్యతలూ ఒంటపట్టవు ఆ యింట సుఖశాంతులూ నిలవ్వు దూరంగా వుంటూ — చిన్న పెద్ద సహాయాలు చేసినా మమత అనురాగం మాసిపోదు అదే దగ్గర వుండి చేయించుకుంటూ వుంటే — చాకిరీగా తోస్తాయి ఎవరి బ్రతుకులు వారు బ్రతుకుతూ, అవసరాలు, ఆనందాలు పంచుకుంటూ బ్రతకడంలో వున్న మనశ్శాంతి - కలిసివుండి సూటీపోటీ మాట లనుకుంటూ ఒకరినొకరు నొప్పించుకుంటూ బ్రదకడంలో లేదు ఆదర్శంగా సమిష్టి కుటుంబం బాగానే వుంటుందిగాని - అది మనిషినీ మనిషినీ — దగ్గరవుంచి దూరంచేస్తుంది 'పెద్దవాడి' పెళ్లాం కాస్తా — వెర్రివాడి పెళ్లాంగా తయారైపోతుంది — మధ్యతరగతి ఇంట్లో పెద్దవాడి భార్య

కె ఎస్ వి ఎమ్ — కొవ్వూరు

దైవత్వానికి దీనత్వానికి గల సంబంధం హేతువాదముతో వివరించకలరా?

★ హేతువాదమా సహేతువాదమా? ఒక రాజకీయ సిద్ధాంతాన్ని పట్టుకు గుడ్డిగా ప్రతిదీ దానికే అన్వయించాలని తల బద్దలుకొట్టుకోవడం హేతువాదమైతే — కారణా కారణాలు ఆధారంగా వివాదపడడం సహేతువాదం — మీకేది కావాలో తేల్చుకోండి దీనజనావళి దైన్యతని గుర్తించే మానవతే దైవత్వం దానికో హేతువాదబద్ధమైన నిర్వచనం వేరే అక్కరలేదు

ఎం ఏ. పి — హన్మకొండ

ఉన్మాదమునకు పరిష్కారం ఏమిటి?

★ పరిష్కారంకాదు వైద్యం కావాలి

మానవులకు పునర్జన్మ అన్నది వున్నదా?

★ కొందరిని చూస్తే వుందనిపిస్తుంది! కొందరిని చూస్తుంటే 'వీళ్లు మళ్లీ పుట్టారా?' అని భయంవేస్తూంది!

సుఖసంతోషాల మధ్య తేలికగా మర్చిపోగలవు రామనాథం సహృదయుడు నిన్ను తన హృదయంలో దాచుకోగల యోగ్యుడు నేనతనితో అన్ని విషయాలూ మాట్లాడాను నువ్వుకూడా అతన్ని అర్థంచేసుకొనుటకు ప్రయత్నించు!"

"వదినా? నీ రుణం ఈ జన్మకి తీర్చుకోలేను వదినగా వచ్చి తల్లిలేని లోటును నాకు తీర్చావు నాకెంతో ధైర్యం యిస్తున్నావు, ఇక నేను ధైర్యంగా వుంటాను ఆయన అడుగుజాడల్లో నడవటమే నా పరమావధిగా భావించుకుంటాను!" ఉద్వేగంతో పార్వతి కంఠం పూడుకుపోయింది

"పార్వతిని మరలా యెప్పుడు చూస్తానో? అసలు చూడలేనేమో?" అన్న బాధ జానక్కి వున్నది

తనవాళ్లందరినీ వదిలి వెళ్లిపోతున్నాననే దిగులు పార్వతికి కలిగింది అలా ఆ యిద్దరి మనసులూ మూగగా రోదించుతున్నవి పడుకునివున్న పరంధామయ్యను లేపి నెమ్మదిగా పార్వతి గదిలోకి తీసుకువచ్చింది జానకి తండ్రిని చూస్తూనే కాళ్లమీద వాలిపోయింది కూతురిని లేపి ఆర్తిగా హృదయానికి హత్తుకున్నాడు చెమర్చిన కళ్లతో,

రాగబంధం

"నీ కృతజ్ఞతలన్నీ జానక్కే చెప్పాలి తల్లీ! ఆ మాలక్ష్మి రుణం నువ్వే ఎప్పటికయినా తీర్చుకోమ్మా! నేనేమీ చెయ్యలేని అనామకుడి నయ్యాను నువ్వు ఎక్కడవున్నా సుఖంగా సంతోషంగా వుండాలనే కోరుకుంటున్నాను!" పార్వతి తల నిమురుతూ రుద్ధకంఠంతో అన్నాడు

ఆ తండ్రీ బిడ్డల వాత్సల్యానికి జానకి కళ్ల అశ్రుపూరితాలయినవి

"మామయ్యా! నా ఈ సాహసచర్యవల్ల మీరేమయినా బాధపడుతున్నారా?" అనడిగింది

"లేదు తల్లీ! లేదు! ... నేను చెయ్యలేని సాహసమయిన పని నువ్వయినా చేశావు అందుకు సంతోషించుతున్నాను కొడుకుల పెత్తనం వచ్చిన తరువాత నేను ఎందుకూ పనికిమాలినవాడినయి పోయాను నా బిడ్డ జీవితాన్ని చిగురింప జేస్తున్నావు నాకది చాలమ్మా! నా ఆయుష్షు కూడా నువ్వే పోసుకుని బిడ్డాపాపలతో కలకాలం వర్ధిల్లు!"

బిడ్డాపాప లనేసరికి జానక్కి ఏ మూలనో కొంచెం బాధ కలిగించింది. మామగారు దీవించినందుకుకాదు పెళ్లయి ఆరేళ్లు అయినా తన కడుపు పండించలేదన్న బాధ జానక్కి

"పిల్లవాని విషయంలో మనం నిశ్చింతగా వుండవచ్చునా తల్లీ?" జానకిని ఉద్దేశించి అడిగాడు పరంధామయ్య

"అలాంటి భయం ఏమీలేదు మామయ్యా! చాలా బుద్ధిమంతుడు అందానికి పార్వతికి సరయిన జోడీ కాదుగాని ఆక్షేపణ మాత్రం కాదు నేను చూసి అన్ని విషయాలూ అతనితో మాట్లాడి ఈ నిర్ణయానికి వచ్చాను పార్వతి అదృష్టవంతురాలయితే అతనేదన్నా వ్యాపారం మనమిచ్చేదానితో చేసి సంపాదించుకోగలడు!"

"నీ నిర్ణయం వెనుక నచ్చితేనేతప్ప నువ్వు అడుగు ముందుకు వెయ్యవని నాకు తెలుసు. చూడు పార్వతీ! కష్టమయినా సుఖమయినా నీ భర్తతోనేనమ్మా! అదిమాత్రం ఏ పరిస్థితి లోనూ విస్మరించవలదు!" అని కళ్లు తుడుచుకుని మరోసారి పార్వతి తల నిమిరి బైటికి వెళ్లిపోబోతున్న మామగారిని ఆపి పార్వతికని తను సర్దిన వస్తువులను డబ్బుని చూపించింది

"నాకు చూపించాలా తల్లీ! అంతా నీ యిష్టమన్నానుగా!" నొచ్చుకుంటూ అన్నాడు

[ఇంకా వుంది]

వంటలు

సొరకాయతో అప్పాలు

కావలసిన వస్తువులు : సొరకాయ పావు కేజీ, బియ్యంపిండి అరకేజి, నూనె పావు కేజి, పచ్చిమిరపకాయలు 8, ఉప్పు తగినంత, శనగపప్పు లేదా పెసరపప్పు 2 టేబుల్ స్పూన్స్, నువ్వులు 1 టేబుల్‌స్పూన్.

ముందుగా శనగపప్పును నానబెట్టి ఉంచుకోవాలి. సొరకాయను శుభ్రంగా కడిగి చెక్కు తీసి తురుముకోవాలి. ఈ తురుములో బియ్యపిండి, నానిన శనగపప్పు, నువ్వులు, పచ్చిమిరపకాయలు ఉప్పు కలిపి నూరిన ముద్దను పై వాటిలో కలిపి పకోడీల పిండి మాదిరిగా తడిపి ఉంచుకోవాలి. పొయ్యిమీద బాణలి పెట్టి అందులో నూనెపోసి. బాగా కాగిన తరువాత పై ముద్దని చిన్న వుండలుగా చేసి అరచేతో తట్టి నూనెలో ఎర్రగా కాలిన తరువాత తీసి ఉంచుకోవాలి

— పి. సరస్వతి

శాంతి తీరం

(18వ పేజీ తరువాయి)

"వసూ, మాధవికి పువ్వులంటే ఇష్టం లేదా?" అడిగాడు కుమార్

"పువ్వులంటే ఇష్టపడని స్త్రీ వుంటుందా?"

"మరి!" అని ఆశ్చర్యపోతూ నిన్నటి సంఘటన చెప్పాడు కుమార్.

బాధగా నిట్టూర్చింది వసంత.

"కోరకయే కొన్ని సంపదల నివ్వటం, అమితంగా కోరినవాటిని లాక్కోవటం దేవుడికి మామూలే కదా అన్నయ్యా."

"అంటే!?"

కొన్ని క్షణాలాగి అంది వసంత "మాధవి జడలోని పూలు రాలిపోయాయి"

"ఆ!!!" స్థాణువే అయ్యాడు కుమార్.

* * *

సోమవారం సాయంకాలం మామూలుగానే వచ్చింది మాధవి. అయితే అప్పటికే బాగా ప్రొద్దుపోయినందువల్ల వ్యాహ్యాళికి వసంత, కుమార్ బయలు దేరారు. శ్రీనాథ్ లేడు వూళ్ళో. నర్సింగ్ హోం నిర్మాణానికి అవసరమైన సరంజామా కోసం హైదరాబాద్ వెళ్ళాడు. గేట్ దగ్గర ఎదురుపడింది మాధవి.

"మీరు వెళ్ళండి" అంటూ వెనుదిరగబోయాడు కుమార్.

"రారా. ఎలాగూ బయలుదేరాం కదా" అంటూ కుమార్‌ను ఆగిపోనివ్వలేదు వసంత

ఇంటికి ఫర్లాంగు దూరం వెళ్ళాక నది వస్తుంది ముగ్గురూ నది ఒడ్డున ఇసుకలో కొంత దూరం నడిచి, ఒకచోట కూర్చున్నారు. దూరంగా జెస్తవాళ్ళు చేపలు పడుతున్నారు. అక్కడక్కడా వున్న చిన్న చిన్న పడవల్లో చేరి పిల్లలు ఆడుకుంటున్నారు.

ఉన్నట్టుండి అంది మాధవి "నిన్న నేను అలా వెళ్ళవలసింది కాదు"

"ఫరవాలేదు" అన్నాడు కుమార్. నిజానికి అతనే తప్పు చేసినట్టుగా ఫీలవుతున్నాడు.

ఇద్దరి మాటల అర్థమూ తెలిసిన వసంత మిన్నకుండి పోయింది.

కాసేపు ఎవరూ మాట్లాడలేదు.

ఒక ప్రక్కగా ఇద్దరు బెస్త యువకులు వల అల్లుతూంటే చూస్తున్నాడు కుమార్. ఇప్పట్లో అతని చూపు చెదిరేలా లేదు.

దూరంగా అస్తమిస్తున్న సూర్యుని చూస్తోంది వసంత తదేకంగా.

ఈ తెచ్చిపెట్టుకున్న మౌనం, గాంభీర్యం తన నుండే అని అర్థమైన మాధవి చిన్నగా నవ్వుతూ "అన్నయ్య ఈ నర్సింగ్ హోం గొడవల్లో పడి ఆరోగ్యం కూడా పాడుచేసుకునేలా వున్నారే!" అంది.

ఇటుతిరిగి నిట్టూర్చింది వసంత.

"చెబితే వింటేకదా ? రెండ్రోజుల కొకసారి హైదరాబాదు పరిగెడతారు. ఇంకా అన్నయ్య వుండటం నించి ఇక్కడి పని చాలావరకు తనే చూసుకుంటున్నాడు తన పని మీద వస్తే మా పని తల కెత్తామని అనుకుంటూ కూడా వుండవచ్చు." అంది చివరి వాక్యం నవ్వుతూ.

కుమార్ కేసి నవ్వుతూ చూసి "ఇందులో ఆయనకు పెద్ద నష్టమేమీ వుండదులే. ఈ అనుభవాన్ని కూడా ఏదైనా కథలో ఇముడ్చుకోవచ్చు" అంది మాధవి.

తప్పనిసరిగా ఇటు తిరిగి నవ్వాడు కుమార్.

"మీరు సరిగ్గా నా మనసులోని భావాలు చెబుతారు" అన్నాడు.

"అయితే మాధవి అన్నమాట నిజమే నన్నమాట ?" వసంత ప్రశ్నించింది.

'నిజమే' అన్నట్లుగా తల వూపుతూ "అయితే మరో కథలో కాకుండా ఇప్పుడు రాస్తూన్న నవలలోనే ఒక డాక్టర్ నర్సింగ్ హోం నిర్మించే ప్రయత్నాన్ని యధాతథంగా చిత్రించ దలిచాను" అన్నాడు కుమార్.

"డాక్టర్‌కు కొడుకు పుట్టబోతూండటం కూడా" నవ్వింది మాధవి

"అప్పుడు మీరూ రావలసి వుంటుంది" సూటిగా చూశాడు కుమార్.

మాధవి పెదిమలు ముడుచుకున్నాయి.

"కోపగించుకున్నారా ?", తప్పు చేసినట్లుగా అడిగాడు కుమార్.

"లేదు. కానీ కొన్ని రకాల పాత్రలవల్ల నవల ఏ మాత్రం రాణించదు; ఎలాంటి ప్రయోజనమూ వుండదు"

"ఆ విషయం మీరెలా చెప్పగలరు ?"

"కథలకు జీవితాలకు పెద్ద తేడాలేదు. కొందరి జీవితాలు గడ్డిపూల వంటివి. పరిమళ రహితంగా; ప్రయోజన శూన్యంగా పూచి, వాడి, రాలిపోతుంటాయి"

వసంత కంగారుగా చూసింది మాధవి వైపు చిత్రం! మాధవి ముఖంలో బాధ లేదు మామూలుగా నవ్వుతూనే అన్నట్లుంది!

కుమార్ అన్నాడు "నావుద్దేశంలో గడ్డిపూలకు కూడా ఒక ప్రయోజనంవుంది అవి ఎంత అందమైనవి! సౌరభం లేకపోయినా వుపయోగం కాక పోయినా వేదనంతా గుండెల్లోనే దాచుకుని వున్నంత సేపూ తృప్తిగా, నవ్వుతూనే వుంటాయి."

"అదీ ప్రయోజనమే!?" నవ్వుతూ అడిగింది మాధవి

ఇప్పుడు! చురుకైన జీవనంకోసం శక్తినిచ్చే యింధనాన్ని సేవించండి.



బూస్ట్

మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

రైలు మోస్తరుగానే మీకు కూడా ప్రతి రోజు ఉత్సాహంగా ప్రారంభించేందుకు ఇంధనం కావాలి. అందుచేతనే ప్రతి ఉదయం మీరు బూస్ట్ సేవించాలి.

మీరు చకచకా పనులు చేసుకొనడంలో మీకు తోడ్పడే శక్తిదాయకమైన ఇంధనం. ముఖ్యంగా పనిలోను, ఆటల్లోను అదనంగా శక్తిని వెచ్చించే మీ పిల్లలకు ఇది కావాలి.

వారికి బూస్ట్ యివ్వండి. ఇది మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు. పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' ఉత్పత్తిదారులు తయారు చేసింది.

సంపన్నమయిన క్రీమ్‌తో కూడిన బూస్ట్ మీకు మరింతగా శక్తినిస్తుంది. ఎందుచేతనంటే ఇది సంపూర్ణమయిన మీగడ పాలతోను, గోధుమతోను, బార్లీ మాల్ట్‌తోను, కోకోతోను తయారయింది.

బూస్ట్‌లో మీ పిల్లల పెరుగుదలకుగాను, ఇటువంటి మరే ఇతర చాకొలెట్ డ్రింకులోను లేనంత ఎక్కువగా పౌష్టిక పదార్థాలు ఉన్నాయి.

అంతేకాదు. బూస్ట్‌కి, మీ కుటుంబమంతా కూడా యిష్టపడే క్రీమ్ మాల్ట్ చాకొలెట్ రుచి, సువాసన ఉన్నాయి. బూస్ట్, మీ రోజుని ప్రారంభించేందుకు ఉచితమైన మార్గం—ప్రతి రోజు.

రెండు సైజులలో లభిస్తుంది.

'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుంచి.

B-4575-TEL-1

అనూ నవ్వుతూ "కాక? వాటిని చూసి మనం ఎంతో నేర్చుకోవచ్చు"అన్నాడు.

వసంత నవ్వుతూ "వాదన బాగుంది" అంది"

శాంతి తీరం

వాళ్ళు మాట్లాడుకుంటూ వుండగానే మబ్బులు కూడ సాగిపై. విసుగు పడా

అనే భయంతో చేసి గబగబా ఇంటినెవ్వు సిడేవారు

16

ఆ రోజు వసంత తల్లి దగ్గరినుంచి ఉత్తరం వచ్చింది వారం రోజుల్లో వచ్చి సీమంతంచేసి తీసికెళ్తానని. వసంత కొంచెం దిగులు పడిపోయింది. మాధవి వచ్చిన ఈ రెండేళ్ళలోనూ తన తల్లి ఇక్కడికి రాకుండా జాగ్రత్తపడింది. ఆవిడ వచ్చే సూచన కనబడగానే తనే వెళ్ళి రెండు రోజులుండి వచ్చేది. ఇలా నాలుగైదు సార్లు జరిగింది. ఇంకా ఎవరైనా దూరపు బంధువులు వచ్చినా మాధవి తెలీదు కాబట్టి వేరే ఇంట్లో వుంటోంది కాబట్టి అంత బాధలేక పోయింది నిజానికి మాధవి అంత రహస్యంగా వుండవలసినంత అవసరం తన చేసుకవబడదు. అయితే మాధవి "ఆలోచనా రహితంగానో, విధివశాత్తో నావాళ్ళకు దూరంగా విసిరి వేయబడ్డాను. నాగురించిన స్మృతి వాళ్ళ మనసుల్లో పూర్తిగా కాక పోయినా కొంతవరకూ మాసిపోయి వుంటుంది. వాళ్ళకు నేను లేకుండా, నాకు వాళ్ళు లేకుండా అలవాటు పడిపోయాం. ఇక ఇప్పుడు ఈ వేషంతో వాళ్ళ ఎదుటికి వెళ్ళి మాత్రం నేను బావుకునే దేముంది, వాళ్ళను బాధించటం తప్ప?అందరి పెట్టా నీవుండగా నాకే దిగులూ లేదు వసూ" అంటుంది. ఇక తానేం చెప్ప గలదు?

ఇప్పుడు తన తల్లి వస్తోంది. ఉండేది రెండు మూడు రోజులే అయినా మాధవి వునికిని ఆమెలా కప్పి పుచ్చ గలదు? మాధవిని దాచని చెప్పగలదా? అసలు మాధవి లేకుండా తను సీమంతం జరుపుకో గలదా?

ఈ విషయం గురించి చర్చిద్దామంటే అసలు శ్రీనాథ్‌కు తీరికేలేదు. హైదరాబాదు నుండి ఇద్దరు ఇంజనీర్లు వచ్చారు.వాళ్ళతో చర్చిస్తూ ఆ ప్లాట్ దగ్గరే వున్నాడు. ఇక రెండ్రోజుల్లో పని ప్రారంభమవుతుంది. సాయంకాలం మాధవి వచ్చేదాకా ఆవిషయమే ఆలోచిస్తూ వుండిపోయింది. అయితే మాధవి వచ్చాక కూడా ఈ విషయం చెప్ప లేదు వసంత.

(ఇంకా వుంది)

తృప్తి

సింగంపల్లి శ్యామకుమారి



"నా మాట విను సుశీలా! పిల్లలు చూస్తే బావుండదు. లే! లేచి కాస్త ఎంగిలిపడు." గదిలో లైటు వేసి వచ్చి, భార్య భుజం మీద చేయి వేస్తూ, గుర్నాధంగారు అనునయంగా చెప్పారు.

సుశీలమ్మ భర్త చేతిని విసురుగా తోసేసింది!

"ఈ యింట్లో నా ఆరాటం, ఆవేదన వినే దిక్కేలేదు. మీ తండ్రి బిడ్డలు అంతా ఒక్కటేగా! యిక నేను ఏమైపోతే మాత్రం మీకు దేనికి?" అని సాధింపుగా అంటూ, పైటచెంగుతో కళ్ళు వత్తుకుని, అటుపక్కకి వత్తిగిలి పడుకుంది.

భార్య నిష్ఠూరానికి, ఆయన వెంటనే ఏం మాట్లాడలేక పోయారు. మెల్లగా ఆవిడ పక్కనే చాప మీద కూర్చుని, భార్యని పూర్తిగా తన కభిముఖంగా తిప్పు కోవటానికి ప్రయత్నించారు.

చివరికి, సుశీలమ్మకి లేచి కూర్చోక తప్పలేదు.

"చూడు సుశీలా! పాతికేళ్ళుగా నాతో కాపురం చేస్తున్నావు ఆ మాత్రం నా మనసు అర్థం చేసుకోలేవూ? ఒక్కక్షణం ఆలోచించి నిజంచెప్పు? నేను చెప్పేవన్నీ అర్థం లేని మాటలే అంటావా?" భార్య భుజాల చుట్టూ చేతులు వేసి, పసిపిల్లని పొదివి పట్టుకున్నట్టుగా దగ్గరికి తీసుకుంటూ అడిగారు.

సుశీలమ్మ సమాధానం చెప్పలేనట్టు మౌనంగా వుండిపోయింది.

ఒక్కోసారి భర్త ధోరణి ఆవిడకి చెప్ప లేని చిరాకుని, కోపాన్ని తెప్పిస్తుంది. ఆయన ఎప్పుడూ యింతే! యిద్దరి మధ్యా ఏదైనా ప్రసక్తి వచ్చినప్పుడు, ఆ విషయాన్ని భార్య చేత 'అవునని' అనిపించలేకపోతే, కుటుంబ పరిస్థితులు కళ్లముందుకి తెచ్చి, తుది నిర్ణయంగా ఆ సమస్యని ఆవిడకే వదిలేస్తారు. అటువంటి సమయంలో సుశీలమ్మ తటస్థంగా వుండి పోతుందని ఆయనకి తెలుసు.

అసలు ఈ విషయంలో భార్యాభర్త లిద్దరికి వారం రోజుల నుంచి సన్నగా, వాగ్యుద్ధం లాంటిది సాగుతోంది. భార్యని సమాధాన పరచలేక ఆయన, భర్తని, ఒప్పించలేక ఆవిడ మాటా మాటా అను కుంటూనే వున్నారు. సుశీలమ్మ ఏదో ఒకటి ఆయన్ని సాధింపుగా అంటూనే వుంది. అలా అని యింటి పరిస్థితులు ఆవిడకి తెలియదని అనుకోవటానికి కూడా వీల్లేదు.

ఆఖరి కొడుకు జబ్బుకి మందులు, డాక్టరు ఫీజు, మూడో కూతురికి మిషన్ ఫీజు, పెద్దకొడుకు పరీక్ష ఫీజు, వచ్చేపోయే బంధువులకి అదనపు ఖర్చులు ... మొత్తం మీద ఈ నెలలో, పదిహేను రోజులకే దాదాపు రెండు వందల పైనే ఖర్చు అయింది.

అయితే, ఈ ఖర్చులకి కూతుర్ని రప్పించుకోవడానికి, భర్త పెట్టే అభ్యం తరం ఆవిడకి అర్థం లేనిదిగా తోచింది.

"బాలసారెకి మనం ఎటూ వెళ్ళలేదు. కనీసం పండక్కి కూడా పిలవకపోతే దాని అత్తగారు వాళ్ళు ఏమనుకుంటారు?" అంది సుశీలమ్మగారు.

"నా బాధ కూడా అదే సుశీలా! చంటాడికి చిన్నమెత్తు బంగారం చేయించ లేక, వెళ్ళటం మానుకున్నాము. తీరా రేపు పండక్కి పిలిపించి, ముగ్గురికి బట్టలు అయినా తీయించకపోతే బావుం టుందా చెప్పు?" గుర్నాధంగారు దిగులుగా అడిగారు.

"బట్టలకోసం గోల చేయటానికి నా కూతురు పసిపిల్ల ఏం కాదు!" మళ్ళీ భర్త

ధర్మపథం

సంగ్రహ భారతం

మన పవిత్ర గ్రంధాలలో మహాభారతం ఒకటి. ''భారత: పంచమోవేదః'అని యిది నాలుగు వేదాల తర్వాత మరొక వేదంగా ప్రసిద్ధమయింది. దీనిని బట్టే దాని పవిత్రత వెల్లడి అవుతున్నది. వ్యాసమహర్షి భగవ దవతార పురుషుడు. ఆయన రచించిన గ్రంధం కాబట్టే దానికి విలువ హెచ్చింది. ఉపనిషత్తుగా గౌరవింపబడే భగవద్గీత భారతంలోనిదే!

రామాయణ కధనూ, భాగవత కధనూ నిత్యం ఒక సంగ్రహ శ్లోకంలో పారాయణచేసినట్లే భారతాన్నికూడ పారాయణ చెయ్యడం ప్రాచీనుల సంప్రదాయం. సులభమైన ఆ శ్లోకం యిది–

''ఆదౌ పాండవ ధార్తరాష్ట్ర జననం లాక్షాగృహే దాహనం
ద్యూతే శ్రీహరణం వనే విహరణం మత్స్యాలయే వర్తనమ్,
లీలా గోగ్రహణం విరోధినిధనం సంధిక్రియోజ్జృంభణం
పశ్చాద్భీష్మ సుయోధనాది హననం చైతన్మహా భారతమ్.''

పాండురాజునకు ధర్మజుడు మున్నగు పాండవుల యిదుగురు, ధృతరాష్ట్రునకు దుర్యోధ నాదులు జనించారు. వారు సోదరపుత్రులగుట వలన రాజ్య విషయమై పరస్పరం విరోధం ఏర్పడింది. అసూయా పరులగు ధార్తరాష్ట్రులు పాండవులను చంపదలచి లక్కయింటిలో వారిని ప్రవేశ పెట్టి, వారు నిద్రస్తూఉండగా దాన్ని దహింపజేశారు కాని పాండవులు తప్పించుకున్నారు. తర్వాత వారి వంతుకు వచ్చిన రాజ్యాన్ని కౌరవులు మోసపు జూదంలో అపహరించారు. అప్పుడు చేసుకున్న ఒడంబడిక ప్రకారం పాండవులు పన్నెండేళ్ళు వనవాసం, ఒకయేడు మత్స్య నగరంలో అజ్ఞాతవాసం చేశారు. వారిని కనిపెట్టడానికి ఎత్తుగడయెత్తి కౌరవులు విరటుని గోవులను పట్టుకోగా,జరిగిన యుద్ధంలో, విరోధులు పరాజితులైనారు. చావుదెబ్బలు తిన్నారు. పిదప సంధి ప్రయత్నాలు జరిగాయి. కాని ప్రయోజనం లేకపోయింది. ఘోరమైన సంగ్రామం తప్పలేదు. కౌరవ పక్షంలో మహావీరాగ్రణియైన భీష్ముడు మొదలు కౌరవాధి పతి అయిన దుర్యోధనుని వరకూ అందరూ సంహరింపబడినారు విజయంతోపాటు పాండవులకు రాజ్యాధి పత్యం వచ్చిందన్న మాట!

ఈ విధంగా ఈ శ్లోకంలో మహాభారతంలోని ప్రధాన ఘట్టాలన్నీ తెలుపబడినవి. మూడు పాదాలలో ఉద్యోగ పర్యాంత కధ, నాల్గవ చరణంలో మిగిలిన యుద్ధవృత్తాంతం ఉన్నవి. పాండవ విజయమే ఇందులో ప్రధానాంశం. అందువల నే భారతానికి జయమనే ఇతి హాసమనే పేరు వచ్చింది.

చేతుల్ని తోసేస్తూ విసురుగా చెప్పింది ఆవిడ.

''నిజమే ! కాదనను. కానీ, అమ్మాయి మనది అయితే అల్లుడు మనవాడా ? కనీసం ఓ యాభై రూపాయలు అయినా అతని చేతికి యివ్వకపోతే మర్యాదగా వుంటుందంటావా?''

సుశీలమ్మ చర్రుమన్నట్టు తలెత్తి చురుగ్గా చూసింది.

'యిక ఈ చాతకాని సాకులు నాకు చెప్పకండి' అన్నట్టుంది ఆవిడ చూపు. గుర్నాధం గారి మనసు చివుక్కుమన్నట్టయింది.

తృప్తి

అంతకు మించి, భార్యని అనునయించటానికి ఎలాటి ప్రయత్నం చేయలేదు. నిశ్శబ్దంగా లేచి యివతలికి వచ్చేశారు.

ఆయన మనసంతా దిగులుగా, అశాంతిగా తయారయింది.

'మధ్య తరగతి మనిషిగా పుట్టడంకన్నా అడవిలో మానుగా పుట్టటం ఎంతో వుత్తమం!' అని అప్పుడప్పుడు ఆయన అనుకుంటూ వుంటారు.

గుర్నాధంగారికి ఆరుగురు సంతానం. నలుగురు ఆడపిల్లలు. యిద్దరు మగపిల్లలు పెద్ద కూతురుకి ఏడాది క్రితం పెళ్ళి చేసారు. పెళ్ళికి ఎదిగిన మరో కూతురు వుంది. పెళ్ళికి ఎదగవలసిన వాళ్ళు యింకా యిద్దరు వున్నారు. మూడో కూతురు చదువు అబ్బక సెవెన్త్ క్లాస్ తప్పి రెండేళ్ళుగా ఖాళీగా వుంటోంది. ఆపిల్ల ఉత్సాహం చూసి, నాలుగైదు నెలలుగా కుట్టుమిషను నేర్చుకోవటానికి పంపిస్తున్నారు. నాలుగో కూతురు ఈ సంవత్సరమే సెవెన్త్ క్లాసుకి వచ్చింది. ఒక కొడుకు టెన్త్ క్లాసు పరీక్ష రాయబోతున్నాడు. ఆఖరివాడు మూడో క్లాసు చదువుకుంటున్నాడు.

గుర్నాధంగారు చేసే హెడ్ గుమాస్తా గిరికి, యింతమంది సభ్యులు ఆధారపడి వున్నారు. జీతానికి మించిన అవసరాలు. పైగా తరుముకొస్తున్న వయసుతోపాటు నాలుగైదేళ్లలో రిటైర్ కాబోతున్న నిజం ఆయన్ను అనుక్షణం భయపెడుతోంది.

పెద్ద కూతురికి పెళ్ళిచేసి, ఏదోబాధ్యత అయితే తీర్చుకున్నారు గానీ, ఆడపిల్లలకి జరగవలసిన అచ్చటా ముచ్చటా ఏం జరిపించలేకపోయారు గుర్నాధంగారు. ఆయన బాధకూడా అదే.

అదీగాక రెండు నెలల క్రితం మనవడు పుట్టాడు. గుర్నాధంగారు మనవడి బాలసారెకి వెళ్ళలేకపోయారు. వీలులేక కాదు. చిన్నమెత్తు బంగారం మనవడికి చేయించే తాహతులేక, వాళ్ళలో అవమానం పొందలేక, ఆత్మాభిమానాన్ని చంపుకోలేక, వెళ్ళటం మానుకొన్నారు.

పదిరోజుల్లో ఉగాది పండుగ వుంది.

బాలసారెకి వెళ్ళలేకపోతే పోనీ, కూతుర్ని మనవణ్ణి అయినా పండుగ పేరుతో రప్పించి, తృప్తి పడాలని సుశీలమ్మ ఆరాటం. గుర్నాధంగారికి కూడా మనసులో తీసుకురావాలనే వుంది. కానీ, పరిస్థితులు చూస్తుంటే ఆయన గుండెలు ఆవేదనతో నొక్కుకు పోతున్నాయి.

పంచభక్ష్య పరమాన్నాలు అన్నట్టు ... ఏ విధమైన ఆర్భాటాలు, ఆడంబరాలు లేకపోయినా, కనీసం ఆ బిడ్డతల్లికి పండుగపూట అయినా కడుపునిండా అన్నం, తృప్తి కోసం కొత్తది వో రవికలగుడ్డా యివ్వగలడా తను ?' అనే బెంగ, గుర్నాధం గారిని మానసికంగా కృంగదీస్తోంది.

తృప్తి

ఆకపూట భార్య అభోజనంగా పడుకోవటం చూస్తే ఆయన ప్రాణాలు విలవిల్లాడి పోయాయి. ఆ రాత్రంతా ఆయన మనసు కూతుర్ని పిలవటమా? మానటమా?' అన్న ద్వైదీభావ సంఘర్షణతోనలుగుతూనే వుంది

* * *

మర్నాడు రాత్రి భోజనాల సమయంలో...

"కుట్టుకి వెళ్ళాలంటే సిగ్గేస్తోంది నాన్నా! ఒకటే ఓణీ అయిపోయింది." అంటూ, మూడో కూతురు మెల్లగా చెప్పలేక చెప్పింది

గుర్నాథంగారు తలెత్తి కూతురి వేపు పరిశీలనగా చూసారు.

'నిజమే! వాళ్ళ అమ్మవి, పాతవి నలిగిన చీరలు చినుగులు కుట్టి, కాస్త గట్టిగా వున్న భాగం చింపి, వోణీలుగా వాడుకుంటోంది. ఏవో ఆ మధ్య తక్కువ ధరలో వచ్చిందని, ఎనిమిది రూపాయలు పెట్టి, వో పూల వోణి తీసుకున్నాడు తను. అది కూడా వోల్డుస్టాకు కాబోలు, అక్కడక్కడ వల్లపూల దగ్గర చివికిపోయి, చివగటానికి సిద్ధంగా వుంది...ప్చ్...ఏం బ్రతుకులో!' యథాలాపంగా చివరి మాట పైకే అనేశారు.

కొడుక్కి కూర వడ్డిస్తున్న సుశీలమ్మ తల తిప్పి భర్త వేపు చూసింది. ఆయన పరధ్యాసగా అన్నం కలుపుతున్నారు.

"పులుసు వేయమంటారా?" అని ముక్తసరిగా అడిగింది.

"వద్దు మజ్జిగ పోసుకుంటాను" అంటూ పులుసు సగం కలిసిన అన్నంలోనే, మజ్జిగ వంపేసుకున్నారు.

సుశీలమ్మ విస్తుపోయినట్టు, అలా చూస్తుండిపోయింది.

గుర్నాథంగారు అయిష్టంగానే భోజనం పూర్తిచేసి లేచారు. ఆ తర్వాత అలవాటుగా కాసేపు కబుర్లు చెప్పటానికి ఆయన భార్యని పిలవలేదు. అలసటతో, అంతకు మించిన అశాంతితో, మంచం మీద వాలిపోయారు.

ఆ రోజు వుదయం ఆయన ఆఫీసుకి వెళుతుంటే టెన్తు చదుతున్న కొడుకు, తనకి పరీక్షలు దగ్గర కొస్తున్నాయని రాసుకోవటానికి మంచి పెన్ను లేదని, అది కావాలని అడిగాడు. సెవెన్తు చదువుతున్న కూతురు తనకి తెలుగు టెస్టు పుస్తకం కావాలని అడిగింది.

'యిప్పటికొచ్చి తను ఆ పుస్తకం కొనలేకపోయాడు. అది లేక రోజూ టీచరు క్లాసులో బెంచీ మీద నిలబెడుతుందట. పరీక్షలు దగ్గరకొస్తున్నాయని, తప్పనిసరిగా కొనమని, ఆ టీచరు హెచ్చరించిందని యిది ఏడుపు మొహంతో చెప్పింది. ఆఖరికి చంటాడుకూడా ఫిర్యాదే చేతికి, అందని చిన్న పెన్సిల్ ముక్క చూపించి, ఓ మంచి పెన్సిల్ పెద్దది తీసుకురమ్మని నొక్కి మరీ చెప్పాడు.

యిక తన అవసరాలు నోరువిప్పి అస్సలు అడగనిది రెండో కూతురు. ఆ కూతురికి అవసరాలంటూ వున్నా లేకపోయినా, వాటిని మించిన పెద్ద బాధ్యత ఒకటి తన మీద వుందని గుర్నాథంగారు ఎప్పుడూ మరిచిపోలేదు. సంబంధాలు చూస్తూనే వున్నారు.

ఈ పరిస్థితులు తన జీతం పరిమితి దాన్ని మించిపోతున్న అవసరాలు చూస్తుంటే ఆయనకి యిదంతా ఛేదించలేని ఓ సమస్యల వలయంలా అనిపించసాగింది. కనీసం కొడుక్కి ముప్పై పైసలుపెట్టి పెన్సిల్ కూడా కొనియివ్వలేని ఆర్థిక పరిస్థితులకి ఆయన మనసు అవమానంతో, బాధతో కుమిలిపోయింది.

గుర్నాథంగారి ఆవేదనతో, ఆలోచన్లతో తనకేం ప్రమేయం లేనట్టు వారం రోజులు గిర్రున తిరిగిపోయాయి!

ఆ రోజు ఆయన కాస్త త్వరగానే ఆఫీసు నుంచి వచ్చారు. యింట్లో అడుగుపెడుతూనే తెల్లబోయినట్టు నిలబడిపోయారు. గది మధ్యలో కూర్చున్న పెద్ద కూతురు నెలల బాబుని కాళ్ళమీద పడుకోబెట్టుకొని నిద్రపుచ్చుతోంది. తండ్రిని చూస్తూనే ఆ పిల్ల మొహం సంతోషంతో విప్పారింది. గబగబా కొడుకుని భుజంమీద వేసుకుని తండ్రిదగ్గరకొస్తూ...

"ఒంట్లో కులాసాగా వుందానాన్నా?" ఆర్తిగా అడిగింది.

"ఆఁ... బావుందమ్మా! అల్లుడుగారు రాలేదా? యిల్లంతా గాలిస్తున్నట్టుచూసి ఆప్యాయంగా అడిగారు.

"శలవు లేదట. పండుగరోజుకి వస్తానని చెప్పారు" అంది.

"అలాగా!" ఆయనఅంతకన్నా ఎక్కువగా ఏం మాట్లాడలేకపోయారు మెల్లగా తలుపు మూల చెప్పులు విడిచి, పెరటి వేపువెళ్ళారు. అక్కడ సుశీలమ్మకూతురి బట్టలు పిండి ఆరేస్తోంది.

"అమ్మాయి ఎప్పుడు వచ్చిందిసుశీలా?" అంటూ మెల్లగా భార్యని అడిగాడు


"మీరు అలా ఆఫీసుకివెళ్ళారు. అదియిలా రిక్షాదిగింది!" అని ముక్తసరిగా చెప్పింది.

ఆయన యింకేం అడగలేదు. కూతురు అంత హఠాత్తుగా రావడం ఆయనకి కాస్త ఆశ్చర్యంగానే వుంది. 'తనురమ్మని ఉత్తరం రాయలేదుకదా?' అనుకున్నారు వెంటనే ఆ ప్రశ్నకి సిగ్గుపడి నవ్వుకున్నారు.

'పుట్టింటికి రావటానికి తన బిడ్డకి ఒకరి అనుమతి కావాలా?' కూతురు అలా రావటం ఓ విధంగా సంతోషంగావున్నా. మరోవిధంగా ఆయన మనసు అవ్యక్తమైన బాధతో, సిగ్గుతో కృంగిపోతున్నట్టనిపించింది.

మరో రెండు రోజులు గడిచిపోయాయి!

ఆ రోజు గుర్నాథంగారి ఆఫీసరు శలవు పెట్టారు.



బ్రిటానియా పాల బిస్కట్



పెరిగే పాపాయిలకు రుచివంతమైన తోడు!



రుచికరమైన, పుష్టికరమైన బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు

తృప్తి

ఆ మర్నాడె వుగాది!

ఆఫీసు పనిమీద గుర్నాథంగారు, వో గంట ముందు పని ముగించుకుని, ఆఫీసరు యింటికి బయలు దేరారు. ఆయన వెళ్లే సరికి, ఆఫీసరు, ఆయన భార్య ఏదో విషయంలో సన్నగా ఘర్షణ పడుతున్నారు. ఆ సంభాషణ తీరు, మొహంలో చిరుకోపం చూసి, గుర్నాథంగారు అది సరస సంభాషణగా గ్రహించారు. పైగా వాళ్లు ఎక్కడికో ప్రయాణం అవుతున్నారని కూడా అర్థం చేసుకున్నారు.

"వో! మీరా! రండి! రండి!" ఆఫీసరు గుర్నాథంగారిని చూస్తూనే, చిరునవ్వుతో ఆహ్వానించారు.

సమాన వయసులో వున్న గుర్నాథంగారిని ఆయన మన్నించి మాట్లాడరారు. తన హోదాని ప్రదర్శించుకోవాలనే అతిశయం గానీ, అహంకారంగానీ ఆయనకి లేవు. గుర్నాథంగారంటే, వో విధమైన అభిమానంతోపాటు నమ్మకం కూడా వుంది.

"చూడండి! సమయానికి వచ్చారు. బొంబాయి నుంచి వచ్చిన పొదిగిన నెక్లెసు తెచ్చి వారం రోజులు అయినా కాలేదు. యిప్పుడు మళ్లీ ముత్యాల నెక్లెసు కావాలట." అంటూ అంత క్రితం తమ ఘర్షణకి కారణం వివరించారాయన.

ఆవిడ వుడుక్కున్నట్టుగా చూసింది.

"అది మీ ముక్కువకు తెచ్చారు. యిది నా ముచ్చటకి కోరుకొంటున్నాను. ఇష్టం లేకపోతే మానేసెయ్యి కూడదూ?" అంది చిరుకోపంతో విసురుగా.

"అమ్మనమ్మ ఎంత మాట. మానేస్తే వూరుకుంటారా మీ ఆడవాళ్లు. పంతం పట్టి మరీ సాధిస్తారుగా" అని చిన్నగా నవ్వి గుర్నాథంగారివేపు తిరిగారు.

"చూడండి! మేం షాపింగ్‌కి వెళుతున్నాం. రేపు పండుగ కూడా. ఆఫీసుకి శలవే కదా? రేపు సాయంత్రం రండి! తీరిగ్గా ఆఫీసు విషయాలన్నీ చర్చించుకోవచ్చు!" అన్నారు.

గుర్నాథంగారు వినయంగా చిరునవ్వుతో 'అలాగే' అన్నట్టు తల వూపారు.

కానీ, ఆఫీసు విషయాలకన్నా ముఖ్యంగా తను వచ్చిన కారణం ఆయన బయట పెట్టలేకపోయారు. గుర్నాథంగారు వెళ్లిపోవటానికి సిద్ధపడుతుండగా ఆఫీసరు ఆగమని చెప్పి, నోట్సు పైనుతీసి బల్లమీద పెడుతూ

"మీరు అలా పోస్టాఫీసువైపు వెళతారేమో కదూ? ఈ మూడు వందలు అబ్బాయి పేర్న, రెండు వందలు అమ్మాయి పేర్న మనియార్డర్ చేయండి. అడ్రసులు కూడా యిస్తాను, వుండండి!" అంటూ జేబులోంచి వో ఐదు వచ్చ నోట్లు తీసి అందించి, చిన్న కాగితంమీద రెండు అడ్రసులు వ్రాసి యిచ్చారు.

వాళ్లు తలుపులు వేసుకొని వెళ్లేవరకు


డాక్టరుగారూ! నా బొమ్మ పాపకు
కులాసాగా లేదండీ.
కాస్త పరీక్ష చేయండి.
జ్వరం లేదు. కానీ,
కడుపునొప్పితో అవస్థ పడుతోంది.
పాపకు ఎప్పుడైనా
ఉపశమనంగా లేనప్పుడు
వుడ్‌వర్డ్స గ్రైప్‌వాటర్
ఉపశమనాన్ని చేకూర్చగలదు.
మా అమ్మకూడా నాకు
దీనినే యిచ్చేది.
IMPORTANT TO MOTHERS
WOODWARDS CELEBRATED
GRIPE WATER
INFANTS' PRESERVATIVE,
FOR THE DISORDERS OF CHILDREN VIZ
SHAKE THE BOTTLE BEFORE OPENING
వుడ్‌వార్డ్స్ గ్రైప్ వాటర్
100 సంవత్సరాలకు పైగా చాతుర్యమైన
తల్లులకు విశ్వాసపాత్రమైనది.
వుడ్‌వర్డ్సు కడుపునొప్పి, ఉబ్బరం, అజీర్ణ విరేచనాలు మరియు పాపలకు
పళ్లు వచ్చేప్పుడు సంభవించే బాధలను నివారించి ఉపశమనాన్నిచేకూర్చగలదు.
CAS OPPL-1-TE 77

ఆగి, వెనకే ఆయనకూడా యింటి దారి పట్టారు.

'ఇంత దూరం వచ్చాడు. కానీ ఏం లాభం! అభిమానం విడిచి అప్పు కావాలని అడగలేక పోయాడు తను!' అని తన బలహీనతని అనేక విధాల నిందించుకున్నారు. ఆ ఆవేదనలో ఆయన గమనించలేదు. పోస్టాఫీసు దాటి అరమైలు పైగానే వచ్చేశారు.

హఠాత్తుగా గుర్తుకొచ్చి, కంగారుగా మళ్ళీ వెనక్కి వెళ్ళారు. కానీ, అప్పటికే మనియార్డర్స్ చేసే టైమ్ దాటిపోయిందని వాళ్ళు చెప్పారు. మర్నాడు పండుగ. అంటే పోస్టాఫీసు అసలు వుండదు.

గుర్నాధంగారు హఠాత్తుగా పది లంకణాలు చేసిన మనిషిలా అయిపోయారు. గుండెలమీద పెద్ద బరువు మోపినట్టు... ఆయన మనసంతా నీరసం, అలసట ముప్పిరిగొన్నట్టయాయి! వెంటనే యింటికి నడిచి వెళ్ళే ఓపికకూడా లేనట్టనిపించింది. పోస్టాఫీసుకి దగ్గరగా వున్న పార్కులోకి వెళ్ళి కూర్చున్నారు.

ఆ చెట్లగాలికి ప్రాణం కాస్త హాయిగా వున్నట్టనిపించినా, మనసులో సుళ్ళు తిరుగుతున్న ఆలోచన్లు మాత్రం ఆయనకి వూపిరి ఆడనివ్వటం లేదు.

"ఆఫీసరుగారి కొడుకు హైదరాబాద్ యూనివర్సిటీలో చదువుకుంటున్నాడు. కూతురు కాలేజీ ఫ్రండ్స్‌తో కలిసి పిక్‌నిక్‌కి వెళ్ళింది. బహుశా ఏ వూళ్ళోనో వుండి డబ్బుకోసం రాసి వుంటుంది. అడగ్గానే పిల్లలిద్దరికీ లేదనకుండా ఆయన వందలు వందలు పంపిస్తున్నాడు.

కానీ, తను పిల్లలు అడిగే కనీసపు కోర్కెలు తీర్చలేకపోతున్నాడు. ఆవిడ మెడలో ఎన్నో రకాల నగలమధ్య పచ్చని నెక్లెసు కళ్ళు చెదరకొడుతూ మెరిసిపోతోంది. అయినా ముత్యాల నెక్లెసుకోసం పట్టుపట్టి మరీ, తన కోరిక చెల్లించుకొంటోంది. మరి తను సుశీలకి ఏం చేయించగలిగాడు? కనీసం ఓ జత గాజులు అయినా దాని చేతికి అలంకరించలేకపోయాడు. ఈ లోపం ఎక్కడ వుంది? ఈ గొప్పవాళ్ళు చేసుకున్న పుణ్యం ఏమిటి? తను చేసిన పాపం ఏమిటి? భగవాన్! ఏమిటి నీ ఈ పక్షపాతం? అని గుర్నాధంగారి మనసు నిస్సహాయంగా ఆక్రోశించింది.

ఆయనకి గానుగెద్దులాంటి ఈ జీవితం, ఓ సమస్యల వలయంలా కనిపిస్తోంది. ఆ వలయంలో తను నిర్దాక్షిణ్యంగా చిక్కుకున్నట్టు పరిస్థితుల ప్రభావానికి తన వాళ్ళ బ్రతుకులు దగ్ధమైపోతున్నట్టు అనిపించసాగింది.

భవిష్యత్తు ఓ పెద్ద ప్రశ్నలా ఆయన కళ్ళలో చిక్కడి భయంకరంగా కనిపిస్తోంది. ఏదో సాధించాలి. తనుకూడా తన పిల్లల్ని సుఖపెట్టాలి. భార్యని సంతోషపెట్టాలి. ఎలా? తను చేసే గుమస్తాగిరికి అంతటి సుఖసంతోషాలు లభ్యమయ్యే పనేనా?...

మగశిశువు గర్భంలో మృత పిండం

రక్తవిరోచనాల కారణంగా కృష్ణ అనే 11 మాసాల వయసుగల మగ శిశువును విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రిలో చేర్చారు. కడుపులో వ్రణం వున్నదని మొదట అనుకున్నారు. క్షుణ్ణంగా పరీక్షించగా ఆ శిశువు కడుపులో మృత పిండం వున్నట్లు కనుగొన్నారు. శస్త్రచికిత్స చేసి శిశువు పొట్టనుండి పిండాన్ని బయటకు తీశారు. కృష్ణ క్షేమంగా వున్నాడు. ఇలాంటి శస్త్రచికిత్స విశాఖ ఆసుపత్రిలో జరగటం యిదే తొలిసారి.

లేదు. ఈ గొప్పవాళ్ళని అందలమెక్కించే ఆ అదృష్టం, తనకికూడా వుండాలి. అవును. ఎలా?... ఎలా?... గుర్నాధంగారి మనసులో సముద్ర ఘోషలాంటిది బయలుదేరి వుప్పెనలా ముంచి ఆయన్ని వుక్కిరి బిక్కిరి చేయసాగింది.

యింతలో పార్కు అవతలనుంచి...

"హర్యానా లాటరీ! ఒకే ఒక రూపాయితో మీ మీ అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చు. పుట్టేవారికి, పెరిగేవారికి వారి బంగారు భవిష్యత్‌కి పునాది వేయటానికి అదృష్టం. కలిసి రాబోతుంది మగపిల్లల చదువులకి, ఆడపిల్లల పెళ్ళిళ్ళకి, వ్యాపారాలకి, యింటి యిల్లాలి కోర్కెలు చెల్లించటానికి చక్కని సదవకాశం జారవిడుచుకోవద్దు. త్వరపడండి. కొద్ది టిక్కెట్లు మాత్రమే వున్నాయి. సాయంత్రమే డ్రా!" అంటూ ఓ వ్యక్తి స్పీకర్‌లో గట్టిగా గొంతు చించుకుని అరుస్తున్నాడు.

గుర్నాధంగారికి 'మగపిల్లల చదువులు, ఆడపిల్లల పెళ్ళిళ్ళ' తప్ప యింకేం వినిపించటంలేదు. పదే పదే చెప్పే ఆ మాటలు దూరం కాకముందే, ఆయనలో అణిచిపెట్టుకొన్న కోర్కెలు ఒక్కసారిగా, పంజరం నుంచి బయటపడిన పక్షుల్లా, రెక్కలు విదిలించుకున్నట్టయాయి, ఆయన ఒక్కుదుటున లేచి, నాలుగు అంగల్లో పార్కు బయటకి వచ్చారు.

గుర్నాధంగారి మనసు మంచి చెడు ఆలోచించే స్థితిలో లేదు.

ఈ మధ్యనే రెండో కూతూరికి వో సంబంధం వచ్చింది. అది ఆయన తాహతుకి తగ్గ సంబంధమే అయినా, వాళ్ళు అడిగే రెండు మూడు వేల కట్నానికి ఆయన తూగలేకపోతున్నారు. ఆ తర్వాత పిల్లలు ఎదిగేసరికి, ఆ కట్నాల సంఖ్య ఎంతకి పెరుగుతుందో వూహ కందని విషయం.

'తన జీవితం అంతా ధారపోసినా జన్మలో అంత డబ్బుచూడలేడు.' అనే నిర్ధారణకి వచ్చేశారు ఆయన. ఈ అవసరాలు, ఆర్థిక పరిస్థితులు, తనమీద ఆఫీసరుగార్కి వుండే అపారమైన నమ్మకాన్ని బుగ్గిపాలు చేస్తున్నాయనే సత్యాన్ని కూడా ఆయన గ్రహించే స్థితిలో లేరు.

జేబులోంచి వో పచ్చనోటు తీసి లాటరీ కుర్రాడి చేతిలో వుంచారు. మొదట అతను తెల్లబోయినా, ఆ వెంటనే, వుత్సాహంగా ఎన్ని కావాలి సార్? అన్నాడు.

"నాలుగు!" గుర్నాధంగారు స్వప్నావస్థలో వున్నట్టు అనేశారు.

ఆ తర్వాత అతను యిచ్చిన టిక్కెట్లు, మిగిలినోట్లు జేబులో కుక్కుకున్నారు. వూహ కందని భ్రమ, మరోఅదృష్టాన్ని పరీక్షించుకోమని రెచ్చగొట్టినట్టయింది. అంతే! తను ఆఫీసు నుంచి ఎప్పుడూ ప్రతిరోజూ చూసి అసహ్యించుకొనే బ్రాకెట్టు కంపెనీ వైపు, ఆయన పాదాలు సాగిపోయాయి!

ఆవేశం మనిషిలోని వివేకాన్ని చంపేస్తుంది. ఆశ ఆ వ్యక్తిలోని బలహీనతల్ని లొంగదీసుకుంటుంది.

గుర్నాధంగారు కూడా, అదే వున్మాదానికి చిక్కుకున్నారు. [ఇంకా వుంది]

స్పృహ లేకుండా 20 ఏళ్ళు!

ఉక్రెయిన్ అమ్మాయి లిస్సినియా వో యిరవై యేళ్ళక్రితం వో ప్రమాదంలో స్పృహ కోల్పోయి, అదేస్థితిలో డాక్టర్ల చూపులో యిరవై యేళ్ళూ నిశ్చింతగా స్పృహలేక వుండి ఏయిన్నిమధ్య బద్ధకంగా ఒళ్ళువిరుచుకుని, లేచి కూర్చుండట. ఆమె లేచేసరికి డాక్టర్లు కొయ్యబారిపోయారట. ఇంతకూ ఆ అమ్మాయి యిరవై యేళ్ళక్రితం ఎంత యవ్వనంగా, సుందరంగా వుందో అంతందంగాను, పొంకంగానూ వుందట. పాపం నువ్విరవై యేళ్ళు నిద్రపోయావని చెప్తే, ఆ పిల్లాశ్చర్యపోయి, నాకేవిటో రాత్రిపడుకుని పగళ్ళేచినట్టుందండట.

గుడ్డివారి పర్వతారోహణ

గుడ్డివారో నలుగురు జేరి ఎంచక్కా కబుర్లు చెప్పుకుంటూ కెన్యా దేశంలోని పద్నాలుగు వేల అడుగుల వో పర్వతాన్ని ఎక్కి విజయవంతంగా దిగివచ్చారట.

మరదలు పెళ్ళి - అత్తగారి హత్య

కారికట్టుకు చెందిన 54 ఏళ్ళ ఆశ అనేఆవిడ తన నలుగురు ఆడపిల్లలలో మొదటిద్దరికీ పెళ్ళి చేసిందట. రెండోకూతురినీ, అల్లుడు కృష్ణన్నూ యింట్లో ఉట్టేపెట్టుకుందిట. ఆ కృష్ణుడు తన భార్యచెల్లెలు శాంతమీద మోజుపడి, ఆమెనూ తనకే యిచ్చి పెళ్ళిచెయ్యమని అత్తగారిని అడిగాడట. ఆవిడ ఆశ్చర్యపోయి, తేరుకుని, వీల్లేదని వేరేసంబంధం స్థిరంచేస్తే, తెల్లారితే పెళ్ళనగా కృష్ణన్ తన అత్తగారిని కత్తితో పొడిచిచంపేశాడట.

పట్టపగలు దారుణ హత్య

మద్రాసు అడయారులోని ఇందిరానగర్‌లో నివసిస్తున్న కె. యస్. రమణి అనే వో ప్రభుత్వోద్యోగి భార్య ప్రమీలను పట్టపగలు కత్తితో పొడిచి చంపి ఆవిడవంటి మీది నగలు బీరువాలోని నగా, నట్రా ఎవరో ఎత్తుకు పారిపోయారట. పట్టపగలు ఇంత దారుణంగా హత్య చేసి, నగలు ఎత్తుకు పోయిన వారిని పట్టి తీరుతామని పోలీసు అన్నారట.

దుష్ప్రచారానికి పాల్పడి దుర్మరణం పాలైన స్త్రీ

పాలఘాటుకు చెందిన వళియపరంబు అనే గ్రామంలో బాలక్రిష్ణన్ అనే ఒకతని భార్యకు వో సొగసుగాడున్నాడని, వాడితో సినిమాలు, హోటళ్ళు అని చెక్కేస్తూ వుంటుందని వారిద్దరికీ రహస్య ప్రేమని, మొగుడు కళ్ళు కప్పి ఆడుతోందని, అదే వూరుకు చెందిన రామన్ అనే అతని భార్యఅమ్మాల్ నలుగురితో యాగీ చేస్తోందట. ఈ సందర్భంగా బాలక్రిష్ణన్ ఆమె యింటికి వెళ్ళి నా భార్యనిమీద [illegible] లేనిపోనివి కల్పించి [illegible] ఆ పోట్లాట అనుకున్నంతలో తేలక పోవటంతో బాల కృష్ణన్ ఆవేశం పట్టలేక కత్తితో అమ్మాల్‌ని కసుక్కున పొడిచి చంపేశాడట

34 మంది పిల్లల తండ్రి!

ఉగాండా జనాధిపతి యిదీఅమీనుకు యింటివల పుట్టిన కవల పిల్లలతో మొత్తమాయన సంతానం ముప్పయి నలుగురట. ఎఫరాఫ్ ఛర్చిపోర్చిల్డ్రన్.

(49 వ పేజీ చూడండి)

శ్రీమతి రేగళ్ల శ్యామలాదేవి :

అనగ వనగ రాగ మతిశయిల్లుచునుండు అన్నాడు వేమన. ఈ సూక్తికి ఉదాహరణం — శ్రీమతి రేగళ్ల శ్యామలాదేవి సత్యనారాయణరావు. బాల్యంలో తండ్రి శ్రీ జక్కెపల్లికిష్టయ్య వద్ద నేర్చుకున్న సంగీతాన్ని సాధనచేసి, స్వయంకృషితో "సాధనమున బనులు సమకూరుధరలోన" అనే వేమన సూక్తిని నిరూపించి, వేడు మృదుమధుర కంఠంతో తేనెసోనలు కురిపిస్తూ శ్రోతలను తన్మయులను చేస్తున్నారు శ్యామలాదేవి. తండ్రి శ్రీ కిష్టయ్య హిందూస్తానీగాయకులైయ్యా. కాని, కుమార్తెకు కర్నాటకశైలి అబ్బింది. చిన్నూరులోని ఆంజనేయస్వామి ఆలయంలో భజనలో సంగీత సాధన ప్రారంభమయింది శ్యామలాదేవికి అభినవ పోతన శ్రీ వానమామలై వరదాచార్యులు [ఎం.ఎల్.సి.] గజానన దిగంబర మడ్గూల్కర్ [మహారాష్ట్ర విధానసభసభ్యులు] మహారాష్ట్రంలో రచించిన గీత రామాయణం 56 గీతాలను మహారాష్ట్ర ఛందోనియమంతోను తెలుగు సంప్రదాయంతోను అనువదించగా దానికి సంవత్సరం నుంచి స్వరం కుదుర్చుతూ, పాడుతూ, తోటి ఉపాధ్యాయులు శ్రీకొమ్మెరరావమూర్తి, శ్రీసిరంగిరి జయ్యశ్రీమతి అంజనీరావమూర్తి లోపాలు చూపగా సవరించుకుంటూ గానం చేయసాగారు.

"రఘుకుల పుంజని రామాయణమును
బాలకులారా పాడండి
శ్రీరామాయణమును పాడండి
సదమల మునిజన సదనములందుగ
క్షితివర సుందర శిబిరములందు

హైదరాబాద్ నోట్ బుక్ — తిరుమల రామచంద్ర

రాజమార్గముల, రచ్చలయందు
మీ పాటవినిపి పడిపడునుండి


అని ఆమె గొంతెత్తితే పీఠులన్నీ కీర్తనం కావలసిందే. అదృష్టవశాత్తు అలనటి ఎరుగని ప్రకృతి ఆమెది.



ధన్యను శబరిని శ్రీరామ
పాదముంచితిని ఆశ్రమసీమ
శ్రీపదమంచితి చిత్రకూటగిరి
మునివరులెందరో మెచ్చట బొందిరి
క్షణమాగి వృక్షపునీడ ప్రభో
అమ్మాయికను నను క్షమించుకొనుమా

అని ఆమె పాడినప్పుడు కరుణరసం పార్తీభవించిశబరి ప్రత్యక్షమయినట్లనిపిస్తుంది. శ్యామలాదేవి చిన్నూరు స్థానిక అప్పర్ ప్రైమరీస్కూలులో హిందీ ఉపాధ్యాయిని. హిందీ భూషణఉపాధిధారిణి. 33 సంవత్సరాల వయస్సు. భర్త శ్రీ సత్యనారాయణరావు శాఖాగ్రంథాలయం లైబ్రేరియన్. వ్యవసాయం ప్రధానవృత్తి. (8—10 బ్రాహ్మణవాడి, చిన్నూరు—504 201లో నివాసం] ఈ దంపతుల అదృష్టమేమిటంటే వీరి పిల్లలకు గూడ సంగీతంలో చాల అభిరుచి, పెద్దబ్బాయి శ్రీనివాసరావు హార్మోనియం చక్కగా వాయిస్తాడు. చిన్నబ్బాయి శ్రీ భూషణశర్మ తబలావాయిస్తాడు. అమ్మాయి నాగలక్ష్మి నృత్యం చేస్తుంది. పాటశాల కార్యక్రమంలో పాల్గొంటుంది. శ్యామలాదేవి ఉద్యోగరీత్యా ట్రాన్స్‌ఫర్ అయిన చోటెల్లా సంగీతకచ్చేరీలు చేశారు. శ్యామలాదేవివంటి స్వయం వ్యక్తులను ఆంధ్రావళి, సంగీత.ంస్థలు ఆదరించడం విద్యుక్త ధర్మం.

వేస్టర్లు స్కూల్లో పిల్లలకి పాఠాలు చెప్పేస్తున్నారు. మా వాడికి మాత్రం ఇంకా ఏడోక్లాసు పుస్తకాలు దొరకలేదు. ఎప్పుడు వెళ్ళినా — 'ఇంకా రాలేదండి! ఈ నెలాఖర్లో రావొచ్చు!' అని పుస్తకాల షాపువాడు అంటున్నాడే తప్ప — 'పుస్తకాలు వచ్చాయండి!' అన్నమాట ఈ రెండు, మూణ్ణెల్ల నుంచీ విన్పించటంలేదు నాకు. పుస్తకాలు ఎప్పుడొస్తున్నాయో ?... ఎలా అయిపోతున్నాయో?



... అంతు చిక్కటం లేదు నాకు అప్పటికీ నాకుతెల్సిన ఓషాపుకి అడ్వాన్సిచ్చి వుంచేను కూడా. మా వాడు ప్రతిరోజూ, 'పుస్తకాలు ఎప్పుడు తెస్తావు నాన్నా ?' అని అడుగుతూనే వున్నాడు. ఓ పది—పది హేన్రోజుల్లో వస్తాయట! - అని నే చెబుతూనే వున్నాను. కాని ... పుస్తకాలు మాత్రం దొరకటంలేదు. కొన్ని వేల మంది విద్యార్థులున్న మా వూరికి ఎప్పుడో కొన్నివందల పుస్తకాలుమాత్రమే రావడం — మెరుపు మెరిసి మాయమైనంత వేగంగా ఐపోవడం చాలా ఆశ్చర్యంగా వుంది నాకు. పుస్తకాల్లేకుండా మావాడేం చదువుతాడు ? ... రాబోయే పబ్లిక్ పరీక్ష ఎలా పాసవుతాడు ? ? ... పుస్తకాల సమస్య ప్రతిరోజూ సాయంత్రం నాకో న్యూసెన్స్‌గా తయారయింది. అన్ని షాపులు తిరిగేసరికి ప్రతి సాయంత్రమూ వ్యర్థమైపోతోంది. పుస్తకాలు దొరికే దాకా తనకీ గొడవ తప్పదు. నిన్నటి కంటే కాస్త ముందుగా బయల్దేరానీరోజు — పుస్తకాల వేటకి.

కురుపాం మార్కెట్ నుంచి రీడింగు రూం దాకా వున్న పుస్తకాల షాపులన్నిటినీ గాలించాను. లాభం లేకపోయింది. మెయిన్ రోడ్డులోని మిగతా షాపుల్లో ప్రయత్నించి చూద్దామని బుక్ సెంటర్ వేపు నడవ సాగేను. హైకో ఫేబ్రిక్స్ జంక్షన్లో ఓ కుర్రాడు నిల్చుని వున్నాడు, ఎవరికోసమో ఇటు — అటు చూస్తున్నాడు. తన చేతిలో కొన్ని పుస్తకాలున్నయ్ అప్పుడే పుస్తకాల షాపులో కొన్నట్టున్నయ్. దగ్గర కెళ్ళి చూశాను, అవి ఏడోతరగతి అచ్చు పుస్తకాలు!! ఇన్ని రోజుల్నుంచి ప్రయత్నిస్తున్నా— నాకు దొరకని పుస్తకాలు — ఈ కుర్రాడికెలా దొరికాయా!? అని కొన్ని క్షణాలు ఆశ్చర్యపోయాను.

"బాబూ! ఏడోతరగతి పుస్తకాలేనా?" అడిగాను తెలియనట్టు.

"అవునండి!" ఆ కుర్రాడు.

"ఏ షాపులో కొన్నావు బాబూ?" ఆత్రంగా అడిగాను.

"అబ్బే! ఇవి క్రిందటేడు కొన్నవండీ! నా ఏడోక్లాసు ఐపోయింది. మా చుట్టాలబ్బాయొస్తున్నాడు. వాడికిద్దామని తీసుకెళ్తున్నాను"

"పదరా రవీ!" అంటూ మరో కుర్రాడు వచ్చి తొందర చేసేసరికి ఆ పుస్తకాల కుర్రాడు వెళ్ళిపోయాడు — వసతో కలిసి.

ఆశాభంగమైంది నాకు. పుస్తకాలు దొరికే మార్గం కన్పించనందుకు.

అబ్బ! క్రిందటేడుకొన్న పుస్తకాలైనా ఇంకా ఎంత క్రొత్తగా వున్నాయ్!? చాలా నీట్‌గా వుంచాడు పుస్తకాల్ని. మెచ్చుకోకుండా వుండలేకపోయాను.

దారిలో వున్న పుస్తకాల షాపులన్నీ తిరిగి తిరిగి జగదాంబ జంక్షన్‌దాకా వెళ్ళాను. అక్కడున్న షాపులన్నీ వెదికాను, లాభం లేకపోయింది. ఇంచుమించు ప్రతిరోజూ నేను నా మిత్రులు— బాచి, రఘురాం, రామం రాజగోపాల్ ఫోటో స్టూడియో ప్రక్కనే వున్న పాత పుస్తకాల షాపు దగ్గర కలుసుకుంటాం. అక్కడికి వెళ్ళాను.

మా వాళ్ళంతా అప్పటికే వచ్చేశారు. ఆఫీసు సంగతులతో ప్రారంభమైన సంభాషణం— సినిమాల్లోకి మారింది. ప్రక్కనే వున్న స్తంభానికి జారబడి పరిసరాల్ని పరికిస్తూ మా వాళ్ల మాటల్ని వినసాగేను.

"నాలుగు రూపాయలకైతేనే నాకు కిట్టుబాటవుతుందండీ!" పాత పుస్తకాలు అమ్మేవాడు ఎవరితోనో అంటున్నాడు.

అటువేపు తిరిగాను.

"ఈ పుస్తకం కొని ఇంకా ఆర్నెల్లు కూడా కాలేదండీ! చూశారా? ఇంకా ఎంత కొత్తగా వుందో? పదిహేన్రూపాయల పుస్తకానికి మరీ నాలుగు రూపాయలేవి

టండీ!" పుస్తకం అమ్మబోతున్నతను అంటున్నాడు.

"పుస్తకం కొత్తగానే వుంది. నేనేం కాదనటంలేదే! ఐతే ఒక్క విషయం, మీలాంటివాళ్ళు గమనించాలి. పుస్తకాల షాపు నుంచి ఇప్పుడే తెచ్చిన పుస్తకాన్నైనా నా దగ్గర సగం రేటుకే అడుగుతారండీ! నేనెలా బ్రతకను? మీలాంటి వాళ్ళ దగ్గర కొన్న పుస్తకం మీద ఓ రూపాయి డబ్బులైనా నా కుండకపోతే ఎలాగండీ? మీరైనా చెప్పండీ!"

అతను మరేం మాట్లాడలేకపోయాడు

"సరే! ఐదూరూపాయలు తీసుకోండి!" అంటూ ఐదురుపాయల కాగితం తన చేతిలో వుంచాడు—పాత పుస్తకాల షాపువాడు.

ఆ ఐదూ తీసుకుని అతను వెళ్ళిపోయాడు.

మళ్ళీ మా వాళ్ళ వేపు తిరిగి వాళ్ళ హస్యాయణంలో మునిగిపోయాను. పదినిముషాలు ముందుకి జరిగాయ్.

"ఏడో క్లాసు పుస్తకాలున్నాయండీ? ఎవరో అడుగుతున్నారు షాపువాణ్ణి.

"ఆ, వున్నాయండీ! కాని... నా దగ్గరున్నవి కొత్త పుస్తకాలండీ! పాతవి కావు. సెట్ పాతిక రూపాయలు— గైడ్లతో సహా! పుస్తకాల షాపులో ఐతే నలభై రూపాయలక్కూడా మీకు దొరకవు. అసలు పుస్తకాలు దొరకటంలేదు కూడా" షాపువాడు.

అప్రయత్నంగా అటు తిరిగాను.

ప్రతిరోజూ వాణ్ణికూడా అడుగుతూనే వున్నాను పుస్తకాల గురించి. ఈ రోజు వాణ్ణి అడగనందుకు నన్ను నేను నిందించుకున్నాను.

అతను పుస్తకాల్ని ఆత్రంగా చూస్తూ అన్నాడు: "మరీ పాతిక రూపాయలా? వో ఇరవై ఇస్తాను తీసుకోండి."

"మరో రెండ్రూపాయ లిప్పించండి" షాపువాడు.

"అదేవిటండీ? నేను మీకు ముందే మీకు చెప్పానుకదా? పాతికరూపాయ లిస్తానని. ఇప్పుడెవరికో ఇచ్చేస్తే ఎలా?" కాస్త కోపంగా షాపువాడికి కన్నుగీటుతూఅన్నాను.

వాడిదగ్గర ఇదివర్లో చాలాసార్లు పుస్తకాలు కొన్నాను. ఆ మాత్రం పరిచయం వుంది మా మధ్య.

"అయ్యయ్యో! మీ సంగతి మర్చిపోయానండీ! సారీ సార్! వీరికిదివరకే ప్రామిస్ చేశాను అయిదు రూపాయలు అడ్వాన్సు తీసుకున్నాను కూడా. మళ్ళీ ఈ వారంలో పుస్తకాలు రావొచ్చు. అప్పుడు మీకు తప్పకుండా వుంచుతాను" షాపువాడు ఆవ్యక్తితో నొచ్చుకుంటూ అన్నాడు.

అతను నా వేపు అదోలా చూస్తూ వెళ్ళిపోయాడు.

"ఇదిగో నీ వడిగిన ఇరవై రెండు రూపాయలకంటే మరో రూపాయి ఎక్కువే ఇస్తున్నాను తీసుకో" అంటూ ఇరవైమూడు రూపాయలు వాడికిచ్చాను.

"అదేవిటండీ!? పాతికిస్తారనుకున్నాను" అంటూ డబ్బు తీసుకున్నాడు వాడు.

హమ్మయ్య! పుస్తకాలు దొరికాయి గైడ్లతో సహా! సంతృప్తిగా వూపిరి పీల్చుకున్నాను. వాడు చెప్పినట్లు పుస్తకాలు చాలా కొత్తగా వున్నాయ్. ప్రతి పుస్తకం మీద ముందు పేజీలో 'రవి' అన్న పేరు గుండ్రంగా రాసి వుండటం చూసి కొన్ని క్షణాలు ఆశ్చర్యపోయాను.

"పదరా, రవీ! పోదాం" అన్న ఆ కుర్రాడు 'రవి' అన్న ఆ కుర్రాడు చేతిలోని కొత్త పుస్తకాలు గుర్తొచ్చాయ్.

"సుమారు నలభై రూపాయలు విలువ చేసే ఆ పుస్తకాలు తనకు షాపువాడు ఇరవైమూడు రూపాయలకే ఇచ్చాడంటే 'రవి' అన్న ఆ కుర్రాడి దగ్గర షాపువాడు ఏ పదిహేనుకో కొని వుంటాడు. కానీ... ఆ కుర్రాడు తనడిగినప్పుడు తనకేగనక్క ఇచ్చి వుంటే కనీసం వో ఇరవై రూపాయలైనా తనిచ్చి వుండేవాడు. అప్పుడు ఉభయతారకంగా వుండేది కూడా" అనుకుంటూ ఇంటి ముఖం పట్టాను.

తాజా కాలమ్

(8 వ పేజీ తరువాయి)

'అక్రమం' లాంటివి వున్నా అక్కడికి వెళ్ళి వాటిల్లో దూకి నాయకత్వం తీసుకుని పోరాడే నైతిక స్థాయి గల మూర్తి అంటారు అందరూ ... ఆయన ఆంధ్ర వుద్యమం అయినా జె. పి. వుద్యమం ఐనా ఏదైనాసరే రంగంలోకి దూకి ప్రజాసేవ చేయడంలో వెనుకంజ వేయని వారు అని యీ నాటి యువతరం ఎరుగును ఐతే 'ఎన్ని యుద్ధాలు గెలిచారు?' అంటే చెప్పలేంగాని సిద్ధాంతం కోసం నీతికోసం పదవులకు "త్యాగపత్రా"లు ఎన్ని రాశారు? అంటే లెక్కకి మించినన్ని అనవచ్చును. రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, పార్టీ అధినేత లాంటి పెద్ద పదవులకి పేరెన్నిక చేసేటప్పుడు తెన్నేటి వారి పేరు తప్పక వినపడుతూంటుంది కాని ...

శ్రీ తెన్నేటి అధ్యక్షతను రాష్ట్రంలో జనతాపార్టీ నిర్మాణాత్మక కార్యకలాపాలు "ముందుకు-పోతాయని" -కాంగ్రెసు కాలూ చెయ్యీ కూడదీసుకొనే" లోగానే యిది దాన్ని ఎదిరించే స్థాయికి చేరుతుందని చాలా మంది ఆశిస్తున్నారనడంలో తప్పులేదు.

[వీణా జీ]

ఫాలాక్షుని డైరీ

(47 వ పేజీ తరువాయి)

మందుకోసం వచ్చి మాయచేసిన ఘనుడు!

మద్రాసుకు చెందిన కరుణానిధినగర్‌లో వుంటున్న డాక్టర్ లక్ష్మణస్వామి అనే ఆయనింటికి ఆస్పత్రిదగ్గర మందుకోసం తరుచు వెళ్ళే మంతు నాయక్ అనే ఒకతను ఆ డాక్టరు అందులోన్ని, కూతురు శివకామితో కాస్త స్నేహం పెంచుకుని, ఆఖరికామె సోనాడు మాయచేసెత్తుకు పారిపోయాడు. తా, మానికి పదివేళ్ళ దూరంలోవున్న ఇంపాకం అనే వూరికివెళ్ళి ఆపిల్లతన మనుమరాలని గ్రామంలో ఎవరో పరుస్కొట్టేశారని కట్టుకథచెప్పి చందాలు వసూలు చేయనారంభించాడట. మర్నాడు దిన తంతి అనే తమిళ దినపత్రికలో వో ఆపిల్ల ఫోటోతో వివరాలాపేపర్లో వచ్చేసరికావూరి వారతన్ని చెట్టుకు కట్టేసి చితకబాది అతన్ని పోలీసులకు, ఆపిల్లని వారి తలిదండ్రులకు చేరవేశారట.

పట్టపగలు ఆస్పత్రిలో రు 1½ లక్షల దోపిడీ!

కలకత్తాకు ఓ దిన శమాంబరా అనే ఆసుపత్రి పనివారికి జీతానివ్వాలనే వుద్దేశంతో బ్యాంకు నుంచి లక్షన్నరరూపాయలు తెప్పించి తనవద్ద ఆసుపత్రి సూపరింటెండెంటు పెట్టుకుని, అంత పని చేసేలోగా ఎవరో రివ్వాల్వరు చూపించి ధనమంత అంతర్ధానమైపోయారట.

వారఫలం

మహేష్

7–10–1977 శుక్రవారం మొదలు 13–10–1977 గురువారం వరకు

మేషం:— స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో మీకృషి రాణిస్తుంది. ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం:— వృత్తిలో పోటీదారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. ముందుగా లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులను కల్పుకొంటారు.

మిథునం:— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. అనుకూలమైన వార్తలను వింటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కర్కాటకం:— ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాస వస్తువులు కొంటారు.

సింహం:— ఫలితంలేని శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కల్పుకొంటారు.

కన్య:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

తుల:— వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. స్త్రీలకు: ఆరోగ్యం బాగుంటుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

వృశ్చికం:— అనుకూలమైన వార్తలను వింటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల వ్యక్తులను కల్పుకొంటారు. మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు: వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. దైవకార్యాలు నెరవేరతాయి.

ధనుస్సు:— చికాకులు ఏర్పడతాయి. మీతాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. వారంమధ్యలో అనుకూలమైన మార్పులు వస్తాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు: ఆరోగ్యం బాగుండదు. సంతోషకరమైన సమాచారం అందుతుంది.

మకరం:— రావలసిన డబ్బు అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారంఆఖరులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు — వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

కుంభం:— రాజకీయ వ్యవహారాల్లో (కలుగుతుంది. వ్యాపారంలో పోటీదారిపోటీ పెరుగుతుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం ఆఖరులో వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. స్త్రీలకు: ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

మీనం:— మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వృత్తిలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాస వస్తువులు కొంటారు.

పై వారం
కాంగ్రెసు నిధుల
కైంకర్యంపై
ప్రత్యేక వ్యాసం

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

ఉచితం
బినాకా టూత్‌బ్రష్




బినాకా టాప్ టూత్‌పేస్ట్ కొనండి. మరి భారతదేశపు అత్యధికంగా అమ్మకంగల టూత్‌బ్రష్ పొందండి. బినాకా ఎదల్ట్ స్టాండర్డ్ **ఉచితం.**

సదుపాయం ఈ పట్టణాలలోనే చిల్లరగా లభిస్తుంది సరుకు ఉన్నంతవరకే!
హైదరాబాద్ సికింద్రాబాద్ నిజామాబాద్ వరంగల్/
హనుమకొండ విజయవాడ గుంటూరు నెల్లూరు
గుడివాడ తెనాలి మచిలీపట్నం ఏలూరు రాజమండ్రి
కాకినాడ విశాఖపట్టణం విజయనగరం
తాడేపల్లిగూడెం భీమవరం అమలాపురం కర్నూలు అనంతపూర్ తిరుపతి శ్రీకాకుళం.

బినాకా టాప్ మీకు తాజాదనపు అనుభవాన్ని నమ్మకమైన సంపూర్ణపు నోటి రక్షణనిస్తుంది

ARMS CBT-22 140 Tel


విమల్ క్వాలిటి
గురించి మీరు నిశ్చింతగా ఉండవచ్చు.
ఎందుకంటారా మా మిల్లులో పనిచేసే
4000 మంది సదా ఆలోచించేది,
శ్రమించేది విమల్ బట్టల క్వాలిటీ గురించే.
VIMAL®
A RELIANCE PRODUCT
సూటింగ్స్